# నిజం చెప్తాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక


సూర్యాపేట | బుధవారం 02 - 10 - 2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి : 3 | సంచిక : 214 | పేజీలు : 4 | వెల: రూ.1/-


### నిలకడగా రజనీ ఆరోగ్యం.. స్టెంట్ వేసిన వైద్యులు

హైదరాబాద్,అక్టోబర్ 01:
తీవ్ర కడుపునొప్పితో ఆసుపత్రిలో చేరిన రజనీకాంత్‌కు శస్త్రచికిత్స పూర్తయినట్లు తెలుస్తోంది. మంగళవారం ఉదయం వైద్యులు ఆయన పొత్తికడుపులో స్టెంట్ వేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది మరో మూడు రోజుల్లో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అవుతారని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి.

### హైదరాబాద్‌లో డీజేలపై నిషేధం: సీపీ

హైదరాబాద్,అక్టోబర్ 01:
ఊరేగింపులు, వేడుకల సందర్భంగా విపరీత శబ్ద కాలుష్యానికి దారితీస్తున్న డీజేలపై నగర పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. డీజే సౌండ్ కారణంగా ఇబ్బందులు పడుతున్నామని డయల్ 100కు ఫిర్యాదులు పెరగడంతో పోలీసు శాఖ ఈ నిర్ణయం తీసుకుంది.



## ఆదిలాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### ఐదుగురు మృతి

ఆదిలాబాద్ : ఆదిలాబాద్‌లో సోమవారం అర్థరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నిన్న అర్థరాత్రి గుడిహత్నూర్ మండలం మేకలగండి సమీపంలో మాక్స్ పికప్ వాహనం సైడ్ పిల్లర్లను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు పిల్లలతో సహా ఐదుగురు మృతి చెందారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి.




## హర్యానాలో అక్టోబర్ 5న పోలింగ్

### ముగిసిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారం

హర్యానా, : హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. అక్టోబర్ 5న జరిగే పోలింగ్‌లో మొత్తం 90 స్థానాలలో ఓటర్లు తమ నిర్ణయాన్ని ప్రకటించనున్నారు. ఈసారి 90 సీట్లకు గానూ మొత్తం 1028 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అక్టోబరు 8వ తేదీన ఎన్నికల ఫలితాలు రానున్నాయి. ఈ ఎన్నికలలో బిజెపి, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, జెజెపి, ఇండియన్ నేషనల్ లోక్‌దళ్, బిఎస్‌పి కూటమి పోటీలో ఉండగా, ప్రధాన పోటీ మాత్రం కాంగ్రెస్, బీజేపీల మధ్యే సాగనుంది. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో నువ్వానేనా అన్నట్లుగా నిలిచిన ఎన్డీయే, ఇండియా కూటముల తరపున బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు సరిగ్గా నాలుగున్నర నెలల తర్వాత మరోసారి నేరుగా హర్యానాలో తలపడనున్నాయి. హర్యానాతో బాటే జమ్మూ-కశ్మీర్ ఎన్నికలుండటం, ఈ ఫలితాల తర్వాత వెంటనే మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలుండటంతో హర్యానా ఎన్నికలలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సర్వశక్తులూ ఒడ్డుతున్నాయి. ఈసారి ఇక్కడ పోటీ చేస్తున్న మొత్తం 1028 మందిలో 538 మంది (52%) కోటీశ్వరులేనని ఏడీఆర్ ప్రకటించింది. నార్నౌండ్ సెగ్మెంట్ బీజేపీ అభ్యర్థి కెప్టెన్ అభిమన్యు రూ. 491 కోట్లతో అత్యంత సంపన్న అభ్యర్థిగా ఉండగా, రెండు, మూడు స్థానాల్లో సోహ్నా కాంగ్రెస్ అభ్యర్థి రోహ్తాస్ సింగ్ (రూ. 484 కోట్లు), హిసార్ నుంచి బరిలో నిలిచిన సావిత్రి జిందాల్(రూ. 270 కోట్లు) నిలిచారు.



## సుప్రీం కోర్టు తీర్పుతో... వైసీపీలో మోదం

న్యూఢిల్లీ, : తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ అంశం సుప్రీంకోర్టుకు చేరింది. సిట్ విచారణకు చంద్రబాబు ఆదేశించారు. సిట్ నియమించారు. అయితే సిట్ విచారణ వద్దని కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు చేయించాలని సుబ్బారెడ్డి, సుబ్రహ్మణ్య స్వామితో పాటు మరో ఇద్దరు పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్లపై విచారణలో సుప్రీంకోర్టు ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు వైసీపీకి నైతిక బలాన్ని ఇచ్చాయి.ఇప్పటి వరకూ తమ వాదన ఎలా చెప్పుకోవాలో వారికి అర్థం కాలేదు. కానీ ఇప్పుడు సుప్రీంకోర్టే ఆధారాలేవని ప్రశ్నించిందని.. చంద్రబాబు వ్యాఖ్యలతో సిట్ దర్యాప్తు ప్రభావితం అయ్యే అవకాశం ఉంటుందన్నట్లుగా వ్యాఖ్యానించడంతో వైసీపీ కాస్త రిలీఫ్ ఫీలయ్యాయి. కేంద్ర దర్యాప్తు సంస్థకు ఇస్తే మంచిదని సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలను బట్టి చూస్తే..దర్యాప్తు సీబీఐ లేదా మరో కేంద్ర దర్యాప్తు సంస్థ చేతికి వెళ్లడం ఖాయంగా కనిపిస్తోంది. లడ్డూ నెయ్యి కల్తీ అంశంపై ఇప్పటికే సిట్ దర్యాప్తు చేస్తోంది. ఈ సిట్ దర్యాప్తుపై సుప్రీంకోర్టు ఎలాంటి స్టే ఇవ్వలేదు. గురువారం తదుపరి విచారణలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.



## మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ ను తెచ్చిందే బీఆర్ఎస్

మూసీలో అక్రమ కట్టడాలను గుర్తించాలని కేసీఆర్ ఆదేశించలేదా?
మూసీ ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి
మంత్రి శ్రీధర్‌బాబు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, : మూసీ ప్రక్షాళన విషయమై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలకు మంత్రి శ్రీధర్ బాబు గట్టి కౌంటర్ ఇచ్చారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతల తీరును తప్పుబట్టారు. 'మూసీ ప్రక్షాళనపై విపక్షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాయి. మూసీలో అక్రమ కట్టడాలను గుర్తించాలని గతంలో కేసీఆర్ ఆదేశించలేదా?. మూసీని కాలుష్య రహితంగా చేయాలని కేసీఆర్ చెప్పలేదా? గతంలో బీఆర్ఎస్ నేతలు చేసిన పనులను మరిచిపోయినట్లున్నారు.



## బిజెపి దీక్షతో కాంగ్రెస్‌లో భయం

### ఇందిరాపార్క్ వద్ద దీక్షలో ఎంపి అర్వింద్

హైదరాబాద్, : బీజేపీ చేపట్టిన రైతుదీక్షతో కాంగ్రెస్ ప్రభుత్వానికి భయం పట్టుకుందని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఇందిరాపార్క్ వద్ద బీజేపీ రైతు దీక్ష కొనసాగుతోంది. బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్ 24 గంటల నిరంతర దీక్షలో ఉన్నారు. వీరి దీక్షకు బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు మద్దతు తెలిపారు. మంగళవారం ఉదయం ఇందిరాపార్క్ వద్దకు చేరుకున్న బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ దీక్షకు మద్దతుతెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవితపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీక్షపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందించారని... ఆయనకు వయసు మీద పడిందంటూ వ్యాఖ్యలు చేశారు.

## మీ తాటాకు చప్పుళ్లకు భయపడేవాడిని కాదు.. తాట తీయ్యడానికి వచ్చా..

### రేవంత్ రెడ్డికి కేటీఆర్ కౌంటర్



హైదరాబాద్, :తన కాన్వాయ్‌పై కాంగ్రెస్ శ్రేణులు చేసిన దాడిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా స్పందించారు. మీ తాటాకు చప్పుళ్లకు భయపడే వాడిని కాదని.. మీ తాట తియ్యడా నికే వచ్చానంటూ సీఎం రేవంత్ రెడ్డికి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. నా ప్రజలకు అండగా నిలబడడాన్ని నువ్వు ఆపలేవని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు. పేద ప్రజల తరఫున తాను ఉన్నన్ని రోజులు ఏ బుల్డోజర్లు తమ గొంతును ఆపలేవని చెప్పారు. నీ గూండా రాజ్యాన్ని సవాలు చేసే తన స్ఫూర్తిని ఏ గూండాలు అడ్డుకోలేరని స్పష్టం చేశారు. నా వాహనంపై గూండాలు చేసిన దాడి నా సంకల్పాన్ని మరింత పెంచుతాయి.. వెనక్కి తగ్గేదే లేదని తెలిపారు.

## హైడ్రా...రూట్ మార్పు

హైదరాబాద్, : హైడ్రా.. ఈ మధ్య కాలంలో ఇంతలా వినిపించిన పేరు మరొకటి లేదు. తెలుగు రాష్ట్రాల్లో ప్రతి చోట వినిపిస్తున్న పేరు ఇది. చెరువులు, కుంటలు ఆక్రమించి కట్టుకున్న నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రాపై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీలోనే చాలా మంది ఎమ్మెల్యేలు దీన్ని వ్యతిరేకిస్తున్నారు. ప్రతిపక్షం సరే సరే. ఏకంగా హైడ్రా బాధితుల పేరిట ఓ ఉద్యమాన్నే సిద్ధం చేసింది బీఆర్ఎస్. ఆ బాటలోనే పయణిస్తోంది బీజేపీ కూడా. ఇప్పటి వరకు హైడ్రా తీసుకుంటున్న చర్యలు సమర్థిస్తూ వస్తున్నప్పటికీ ఈ మధ్య కాలంలో మాత్రం తీవ్ర దుమారం రేపుతున్నాయి.







## భద్రతపై ఇచ్చిన హామీలపై కానరాని చర్యలు

సిఎం మమతా బెనర్జీ చర్యలపై వైద్యుల అనుమానం
మరోమారు ఆందోళనకు దిగిన జూనియర్ డాక్టర్లు

కోల్‌కతా, :కోల్‌కతలాలో జూనియర్ వైద్యులు మరోమారు ఆందోళనకు దిగారు. జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు సంబంధించి బాధితురాలికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల నిరసనలు తెలిపిన వైద్య విద్యార్థులు ఇటీవల ఆందోళనలు విరమించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జూనియర్ వైద్యులు మంగళవారం తిరిగి ఆందోళనలు చేపట్టారు. తమ భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల వైఖరి కనిపించడం లేదని వారు ఆరోపించారు.




## మూసీ ఇళ్ల కూల్చివేత మొదలు



ఖాళీ చేసిన వారి ఇళ్ల కూల్చివేత ప్రారంభం
పోలీస్ బందోబస్తు మధ్య కొనసాగుతున్న పనులు
ఖాళీ చేసిన వారిని డబుల్ ఇళ్లకు తరలింపు

హైదరాబాద్, : మూసీ పరివాహక ప్రాంతాల్లో కూల్చివేతలు మొదలయ్యాయి. చాదర్‌ఘాట్ శంకర్ నగర్ బస్తీలో కూల్చివేతలను మంగళవారం ఉదయం అధికారులు ప్రారంభించారు. ఇళ్ళు ఖాళీ చేసిన వాటిని అధికారులు కూల్చివేస్తున్నారు. ఎలాంటి అవాంతరాలు జరుగకుండా భారీగా పోలీసులను మోహరించారు. దాదాపు 140 ఇళ్లు ఖాళీ అయ్యాయి. ఇళ్లు ఖాళీ చేసిన వారికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించినట్లు సమాచారం. ఈ క్రమంలో మలక్‌పేట పరిధిలోని శంకర్‌నగర్‌లో మూసీ రివర్‌బెడ్‌లోని ఇళ్ల కూల్చివేతలను అధికారులు చేపట్టారు. ఇక్కడ స్వచ్ఛందంగా ఖాళీ చేసిన నిర్వాసితుల ఇళ్లను కూల్చివేస్తున్నారు. వీధులు ఇరుకుగా ఉండటంతో కూలీల సహాయంతో కూల్చివేతలు కొనసాగిస్తున్నారు. నిర్వాసితులను రెండు పడక గదుల ఇళ్లకు తరలిస్తున్నారు. నిర్వాసితుల సామగ్రి తరలింపునకు వాహనాలను ఏర్పాటు చేశారు. మరోవైపు అంబర్‌పేట్ నియోజకవర్గం గోల్నాక డివిజన్ తులసి రామ్ నగర్‌లో మూసీ పరీవాహక ప్రాంత వాసులను భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించనున్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన ప్రజల మనిషి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల లింగస్వామి



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 1 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన సదురుపల్లి అంజయ్య,అనారోగ్యంతో మృతి చెందాడు.వారి మృతదేహానికి పూలమాల నివాళులర్పించి వారి కుటుంబానికి హార్దిక సాయంగా 5000 రూపాయలు అందజేసిన ప్రజల మనిషి,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి. ఈ ఆర్థిక సహాయం డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మ%శీ%ధుగుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కోన్రెడ్డి నరసింహ,కాంగ్రెస్ పార్టీ నాయకులు అందే యాదయ్య, చేతుల మీదుగా అందజేయడం జరిగింది.మాజీ మండల పార్టీ అధ్యక్షులు నయీమ్ షరీఫ్,రాత్తుపల్లి యాదయ్య,ప్రజా జ్యోతి రిపోర్టర్ చిలివేరు వీరేశం,యూత్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ రమేష్ బాబు,క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్,యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు అందె నరేష్ యాదవ్,రేవనపల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలపాలిట వరం



కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్1,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రనికి చెందిన గోసుకొండ యాదగిరి,ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫార్సు చేయగా వారికి 28,500 రూపాయల చెక్కును కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుక్కల నరసింహ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు నయం షరీఫ్,ఉప్పల రాజయ్య,అందే యాదయ్య,రాచకొండ రమేష్ బాబు,అంతటి ఇస్త్రారీ,ఉప్పల నాగరాజు,గునిగంటి రాజు, అంద నరేష్,యాదవ్,సింగం కృష్ణ,రేవన పెల్లి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



స్ఫూర్తి కళాశాలల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్1,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన సదరపల్లి అంజయ్య,అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకొని స్ఫూర్తి కళాశాలల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్,5,000 ఐదు వేల, రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎడ్ల సత్తయ్య,సోమనబోయిన చంద్రశేఖర్,రాసాల వెంకటేశం, బొడ్డుపల్లి గాలయ్య,రాపర్తి కరుణాకర్ గౌడ్,బొమ్మగోని రమేష్ గౌడ్,నీళ్ల శ్రీశైలం గౌడ్,స్థానిక గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వర్క్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడాలని మైనార్టీల విజ్ఞప్తి -మొహమ్మద్ గౌస్



మిర్యాలగూడ అక్టోబర్ 01(నిజం న్యూస్)

మిర్యాలగూడ వర్క్ఫ్ బోర్డ్ ఆస్తులు కొందరి చేతుల్లో చిక్కుకుని, వారు ఆయా రాజకీయ పార్టీలలోకి మారుతూ, ఆ ఆస్తులను స్వంత ఆస్తుల్లా అనుభవిస్తున్నారని నియోజకవర్గ మైనార్టీ ప్రజలు వాదిస్తున్నారు. ఎప్పుడైతే అధికారంలో ఉన్న పార్టీ ఉంటుందో, ఆ పార్టీకి వెళ్లి వర్క్ఫ్ బోర్డు ఆస్తులను స్వేచ్ఛగా వాడుకుంటూ, ఏ మైనార్టీ వర్గానికి సహాయం అందించకుండా రాజుల్లా వ్యవహరిస్తున్నారని వాపోతున్నారు.టిఆర్ఎస్, టిడిపి, బిఆర్ఎస్ ప్రభుత్వం అయినా సంబంధం లేకుండా అధికారంలో ఉన్న ప్రతి పార్టీలోకి మారుతూ, ఆస్తులను తమ సొంతం చేసుకున్నారని మైనార్టీల ఆవేదన. ఈ పరిస్థితి వల్ల బీద మైనార్టీలకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని వారు అభిప్రాయపడుతున్నారు.మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు ముఖ్యంగా వర్క్ బోర్డు ఆస్తులపై అప్రమత్తం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ ఎంపీ సాబ్ రఘురామ రెడ్డి మరియు మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తు లక్ష్మారెడ్డిలకు విజ్ఞప్తి చేశారు.మహమ్మద్ గౌస్, మిర్యాలగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ వర్క్ బోర్డు చైర్మన్ అద్మతుల్లా గారిని సంప్రదించి, ఇక్కడి కమిటీలను మార్చి కొత్త కమిటీలను నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## గిరిజన తండాలలో వెలుగులు నింపిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ అక్టోబర్ 1 (నిజం న్యూస్)

దామరచర్ల మండలం కేజేఆర్ కాలనీ గ్రామ పంచాయతీ పరిధిలో లో వోల్టేజ్ తక్కువగా ఉండడం, పాత తీగల తో తరచు ట్రిప్ అవడం అదే విదంగా షార్ట్ సర్క్యూట్ తో కొన్ని నెలల క్రితం గడ్డి వాము మంటలతో దగ్ధం అవడం ఇలాంటి అవ%శీ%చనియ సంఘటనలను గమనించి ఎమ్మెల్యే నూతన ట్రాన్స్ పారం ఇప్పించి మరియు తండా మొత్తం కొత్త తీగలను లాగించి కరెంట్ కొరత లేకుండా ఈ రోజు సిద్దు యువసేన ఆధ్వర్యంలో ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జి పి కార్యదర్శి హరిత రెడ్డి మరియు విద్యుత్ అధికారులు లైన్ మెన్ మహేందర్ మరియు మేష్య నాయక్ పాల్గొన్నారు. అదే విదంగా ఫీల్డ్ అసిస్టెంట్ ధనవత్ మోహన్ నాయక్ మరియు డీలర్ ధనవత్ చిట్టీ నాయక్ పాల్గొన్నారు. తదనంతరం వారితో పాటు గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొని ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## స్కూలు బస్సు ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు ఎమ్మెల్యే బిఎల్ఆర్ భరోసా..



మిర్యాలగూడ అక్టోబర్ 1 (నిజం న్యూస్)

ఈరోజు ఉదయం మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో బ్రేక్ ఫెయిల్ అవ్వడంతో అదుపు తప్పిన సిటీ సెంట్రల్ స్కూల్ బస్ లో గాయపడిన విద్యార్థులను మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.వెంటనే ఆసుపత్రికి చేరుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్ గాయపడిన విద్యార్థులకు అత్యవసర వైద్యం అందించాలని హాస్పిటల్ సూపరింటెండెంట్ మరియు వైద్య సిబ్బందికి సూచించారు.గాయపడిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులతో మాట్లాడి, "నేను మీకు తోడుగా ఉన్నాను" అని వారికి ధైర్యం చెప్పారు.అనంతరం స్కూల్ యాజమాన్యానికి ఫోన్ చేసి, విద్యార్థులు గాయపడిన ఇన్ని గంటలు అవుతున్నా మీరు ఇంకా రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పిల్లల స్కూల్ బస్ ఫిట్నెస్ సరిగా లేకుండా ఎలా నడిపించారని వారిపై తీవ్రంగా మండిపడ్డారు.విద్యార్థులకు దగ్గరుండి ఎక్స్-రే తీసి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే డాక్టర్లను సమీపంలోనే ఉండి, పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశించారు. అత్యవసరంగా అవసరమైతే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించాలనే సూచనలు ఇచ్చారు. వారితోపాటు కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సముద్రం శీను..



నియామక పత్రం అందజేసిన అధ్యక్షులు నర్రి స్వామి.

రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 1 (నిజంచెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన రాసమల్ల సముద్రం శ్రీను,తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు,ఈ యొక్క కార్యక్రమానికి తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వ్యవస్థాపకులు నర్రి స్వామి కురుమ విచ్చేసి నియామక పత్రాన్ని అందజేశారు,ఈ సందర్భంగా ఎన్నికైన సముద్రం శీను మాట్లాడుతూ ఈ తెలంగాణ సామాజిక చైతన్య వేదిక ఉపాధ్యక్షులుగా నాకు బాధ్యతలు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు బీసీ,ఎస్టీ,ఎస్సీ,వర్గీకరణ కు ఎప్పుడు కృషి చేస్తూ ఉండేవారిని ప్రతినిధ్యం ప్రజల పక్షాన ఉంటానన్నారు,గతంలో ఆర్ కృష్ణయ్య,తో పాటు బిసి, సంఘంలో పనిచేసిన నాయకుడుగా గుర్తింపు ఉంది. రెండు రాష్ట్రలకు యువజన ఉపాధ్యక్షులుగా పని చేశానని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఇటికల కార్తీక్,ఇటికల అనిల్,కొప్పు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత్ నాయక్ కి సన్మానం



మిర్యాలగూడ అక్టోబర్ 1 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న కొర్ర కృష్ణకాంత్ నాయక్‌ను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరించినట్లు బీసీ సంఘం నాయకులు చేగొండి మురళి యాదవ్ మరియు కెపి రాజు గారు తెలిపారు.సమావేశం ప్రకారం, కొర్ర కృష్ణకాంత్ నాయక్ ఇటీవల ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డు అందుకున్నారు. వారి పాఠశాలకు వెళ్లి బీసీ సంఘం నాయకులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గురించి మురళి యాదవ్ పేర్కొనగా, "విద్యార్థులకు మెరుగైన విద్యను పేద పిల్లలకు అందిస్తున్నందుకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడం ఎంతో సంతోషదాయకం" అని అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధర్మానాయక్, ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్, తావుర్య, సంతోష్, అనితజ్యోతి, ధనలక్ష్మి, అశ్విని, స్పందన, కరుణాకర్, వెంకట్రాం రెడ్డి, బేబీ రాణి, కాంతయ్య, పద్మావతి, అప్పమాంబ వినోద, రేణుక, సుప్రజ, సీమా, నస్రిన్, ధనమ్మ, విజయలక్ష్మి, పేరయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ వేడుక విద్యారంగంలో ఉన్నతమైన ప్రస్థానానికి పునాది ఏర్పరచడమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తుకు అందుబాటులో ఉన్న అవకాశాలను మరింత మెరుగుపరుస్తుందని ప్రతి ఒక్కరు అభిప్రాయపడ్డారు.

## మిర్యాలగూడలో అహింస మార్గదర్శకుడికి నివాళులు




మిర్యాలగూడ అక్టోబర్ 1 (నిజం న్యూస్)

మిర్యాలగూడ: ఈ రోజు మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డులో గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, "గాంధీగారు అహింస సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన గొప్ప వ్యక్తి. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని భారత దేశ ప్రజలకు స్వాతంత్రాన్ని సాధించటానికి ముఖ్యమైన పాత్ర వహించారు" అని తెలిపారు. ఆయన నినాదంగా పెట్టిన సత్యాగ్రహం ద్వారా ప్రజలు తమ హక్కులు సాధించారని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్ దాస రాజు జయరాజు, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, బీసీ సంఘం నాయకులు కేపి రాజు యాదవ్, ఉపాధ్యాయులు భీమ్లా నాయక్, నూరి అలివేలు సునీత, కళ్యాణి జబీన్ నందిని, శోభ సైదమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం గాంధీ జయంతిని ప్రజల్లో గుర్తు చేసేందుకు మరియు ఆయన చూపిన మార్గాన్ని ప్రోత్సహించేందుకు ఒక ప్రాథమికదశగా నిలిచింది.

## నేటి నుండి రేషన్ కార్డు దరఖాస్తు ప్రారంభమయ్యేనా?



ఆలేరు అక్టోబర్ 1 (నిజం చెపుతాం)

రేషన్ కార్డు ప్రక్రియ పై ప్రజలు ఏండ్ల తరబడి ఎదురుచూస్తున్నారని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రదాన కార్యదర్శి పటేల్ వంశీరెడ్డి అన్నారు.ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేందుకు రేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలనీ మధ్యతరగతి చెందిన కుటుంబాలు ఏండ్ల తరబడి కొందరు దరఖాస్తు చేస్తుకున్నప్పటికినీ అవి పొందలేకపోయారు.రేషన్ కార్డు లో ఎలాంటి మార్పులు ఉన్న దరఖాస్తు కు మాత్రమే పరిమితమైందనీ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొన్ని నెలల నుండి కాలయాపన జరుగుతుంది.నూతన రేషన్ కార్డు దరఖాస్తు ను అక్టోబర్ 2 నుండి ప్రారంభమవుతాయని ప్రకటన కే పరిమితమైతదా అనే ఆలోచన లో ప్రజలు చర్చిస్తున్నారు.దరఖాస్తు ప్రక్రియ సకాలంలో ప్రారంభించి వెంటనే కార్డుల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పథకాలతో పాటు అన్ని దరఖాస్తు లకు రేషన్ కార్డు జత చేయాల్సి ఉంటుంది.ఎట్టి పరిస్థితుల్లో ప్రజల ఇబ్బందులు తొలగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.అక్టోబర్ నెల దసరా పండుగ కు కొత్త పథకాలు ప్రారంభానికి ఏర్పాటు జరుగుతాయని కొన్ని చోట్ల జరిగిన సమావేశాలలో తెలిపారు.బతుకమ్మ సంబరాలకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న కోమటిరెడ్డి లక్ష్మీ-రాజగోపాల్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు





చౌటుప్పల్,అక్టోబర్1(నిజం చెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మంగళవారం ట్రినిటి విద్యా సంస్థ వారు ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలలో ముఖ్యఅతిథిగా కోమటిరెడ్డి లక్ష్మి-రాజగోపాల్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు-సంధ్య దంపతులు పాల్గొన్నారు. గౌరీదేవి అనుగ్రహంతో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి తెలిపారు. ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాల్లో ఆమె చిన్నారులతో బతుకమ్మను ఆడి సందడి చేశారు. ట్రినిటీ స్కూల్ ఆధ్వర్యంలో ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలుపుతూ తెలంగాణలో పువ్వులను పూజించే సంస్కృతి గణనీయమైందని ఆమె కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్,ఉబ్బు వెంకటయ్య,బాలు మహేందర్, కౌన్సిలర్లు కొరగొని లింగస్వామి, బండమీది మల్లేష్, అంతటి విజయలక్ష్మి బాలరాజు,కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి,బొడిగె అరుణ బాలకృష్ణ,సంధగల్ల విజయ సతీష్, ఉబ్బు వరమ్మ,కామిశెట్టి శైలజ భాస్కర్, మరియు సంధ్య రెడ్డి, మోగుదాల రమేష్, స్కూల్ కరస్పాండెంట్ కేవిబి కృష్ణారావు,ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, ట్రినిటీ విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలి.. ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆహ్వానం



మిర్యాలగూడ అక్టోబర్ 1 (నిజం న్యూస్)

రేపు అనగా 02-10-24 బుధవారం ఉదయం 7:30 నిమిషాలకు మన జాతి పిత మహాత్మా గాంధీ గారి 155వ జయంతి వేడుకల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం నందు జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుంది..అనంతరం నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.. కావున మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా వారి వారి మండలాలలో మరియు వారి గ్రామాలలో గల ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల వారు రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయగలరు.. అలాగే మిర్యాలగూడ పట్టణంలోని , ఏరియా ఆసుపత్రి, ఆర్టీసీ బస్టాండ్, కూరగాయల మార్కెట్ మరియు డాక్టర్స్ కాలనీలలో నిర్వహించబోయే స్వచ్ఛ మిర్యాలగూడ కార్యక్రమంలో ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల వారు రాజకీయ నాయకులు, ప్రజలు అందరూ కలిసి పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా ప్రతిఒక్కరిని ఆహ్వానిస్తున్నాము.. ఇట్లు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్మిర్యాలగూడ శాసనసభ్యులు

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి



-జనయేత్రి వ్యవస్థాపక అధ్యక్షులు డా.మునీర్ అహ్మద్ షరీఫ్

మిర్యాలగూడ అక్టోబర్ 1(నిజం న్యూస్ ).

సేవా దృక్పథంతో ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు. ప్రతి నెల మొదటి తారీకు మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గవర్నమెంట్ జూనియర్ కళాశాల గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ మరియు జనయేత్రి ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని తమ ఫౌండేషన్ ద్వారా వైద్య శిబిరాలు నిర్వహించడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ,దంత వైద్యులు నాగు నాయక్, కంటి వైద్యులు వికాస్ కుమార్ రోగులను పరిశీలించి తగిన సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది.ల్యాబ్ టెక్నీషియన్లు రమణారెడ్డి,,యాదగిరి, కృష్ణ, ఉచితం గా బీపీ, షుగర్ మరియు థైరాయిడ్ పరీక్షలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోషియేషన్ ప్రతినిధులు1) గూడపూరి లక్ష్మణ్ అధ్యక్షులు 2)రావూరి రవి నాయక్ 17వ వార్డు కౌన్సిలర్, అసోసియేట్ అధ్యక్షులు 3) దోమకొండ సుధాకర్ ఉపాధ్యక్షులు%శ్రీశ్రీ%4)వద్దే రాజు సంయుక్త కార్యదర్శి %శ్రీ%5) నూకల వేణుగోపాల్ రెడ్డి సంయుక్త కార్యదర్శి %శ్రీశ్రీ% డైరెక్టర్లు పాల్ రెడ్డి కృష్ణారెడ్డి, పొదిలి శ్రీనివాస్,కామిశెట్టి సత్యనారాయణ, బీరపువ్వ నాగేశ్వరరావు, కోడి రెక్క మల్లయ్య,జంజిరాల. ఇద్దయ్య, పరంగి సైదులు,గడగోజు అశోక చారి తదితరులు పాల్గొన్నారు. మరియు జనయేత్రీ ఫౌండేషన్ సభ్యులు షాహిర్ ,చరణ్ ,రఫీ, రాఘవ, ఫహీం, పాండు, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు

## బీసీ మహిళా మంత్రి కొండా సురేఖను అగౌరవ పర్చిన బిఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం వారిని తక్షణమే అరెస్ట్ చేయాలి.........లింగంగౌడ్ డిమాండ్



మిర్యాలగూడ అక్టోబర్ 1 (నిజం న్యూస్)

బీసీ మహిళా మంత్రి అయిన కొండా సురేఖను బిఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం అసభ్యకరంగా సమాజం తలదించుకునేలా ట్రోల్ చేయడం పట్ల యావత్ బీసీ సమాజమంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రిగా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడానికి కొండే సురేఖ గారు వెళ్లినప్పుడు మెదక్ ఎంపీ రఘునాథన్ బహుకరించిన నూలుమాలను వక్రీకరిస్తూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తూ పైశాచికానందం పొందిన వారిని తక్షణమే అరెస్ట్ చేయాలని కోరారు. మంత్రి కొండ సురేఖకు జరిగిన అవమానం యావత్ బీసీ సమాజానికి జరిగిన అవమానంగా భావిస్తున్నామని అన్నారు.

## సెంటిమేరి పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



లిముందస్తుగా విద్యార్థిని, విద్యార్థులు బతుకమ్మ సంబరాలలో....

ఆనందం వ్యక్తం చేసిన కుర్మెడుపాఠశాల ప్రిన్సిపల్ జహంగీర్,సిబ్బంది.

చింతపల్లి అక్టోబర్ 1నిజం చెపుతాం.

చింతపల్లి మండలం కురుమేడు గ్రామంలోని సెయింట్ మేరీ పాఠశాలలో విజయదశమి సందర్భంగా స్కూళ్లకు సెలవులు ప్రకటిస్తున్న నేపథ్యంలో ముందస్తుగా పాఠశాల యాజమాన్యం బతుకమ్మ సంబరాలు విద్యార్థులచే వివిధ కళారూపాలతో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ జహంగీర్ మాట్లాడుతూ విజయదశమి సందర్భంగా ముందస్తుగా విద్యార్థిని విద్యార్థులచే బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని తెలుపగా మంగళవారం నిర్వహించారు. పాఠశాల నిర్వహణకు సాయ శక్తులా కృషి చేస్తూ చింతపల్లి మండల పరిసర ప్రాంతాల విద్యార్థుల అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని ఆయన తెలిపారు. విద్యార్థుల ప్రతిభ అమోఘంగా ఉందని విజయదశమి సందర్భంగా ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమానికి విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆశీర్వదించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుమేటి కవిత,మాధురి,నాగిళ్ల జ్యోతి, దేని,నిమ్మి,ఏకుల జ్యోతి,ఏకుల అపర్ణ తదితరులు పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రిన్సిపాల్ జహంగీర్ ధన్యవాదాలు తెలియజేశారు.


## రిపోర్టర్ నరసింహ చారి నీ పరామర్శించిన భైరి విశ్వనాథం గౌడ్



ఆలేరు అక్టోబర్ 1 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు టిఆర్ 9టీవీ ప్రతినిధి కాందోజ్ నరసింహ చారి కి ఇటీవల కంటి ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా విషయం తెలుసుకొన్న టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఎలక్ట్రాన్ మిడియా జిల్లా సహాయ కార్యదర్శి భైరి విశ్వనాథం గౌడ్ మంగళవారం నాడు వారిని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి టి ఆర్ 9 టీవీ ప్రతినిధి ముదుగుల శంకర్,వెలుతురు ప్రతినిధి హన్మంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా మంగ జగన్




వలిగొండ అక్టోబర్ 1 (నిజం చెపుతాం)

భారతీయ కిసాన్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో జిల్లా మహా సభ మంగళవారం భువనగిరి ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ వేశారు. ఈ కమిటీలో వలిగొండ మండలవాసి సుంకిశాల గ్రామానికి చెందిన రైతు మంగ జగన్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల యొక్క సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు పోరాడుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు లక్షల రైతు రుణమాఫీని ఏ విధమైన నిబంధన లేకుండా అప్పటికప్పుడు అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి 15000 రూపాయలు ఇవ్వాలని, రైతు కూలీలకు ఆడవారికి 12 వేల రూపాయలు ఇవ్వాలని, రైతు పండించిన అన్ని పంటలకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నాపై నమ్మకంతో జిల్లా కమిటీలో స్థానం కల్పించిన ప్రతి ఒక్క నాయకునికి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలలో పేరుకపోయిన సమస్యలు



సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు

ఆలేరు అక్టోబర్ 1 (నిజం చెపుతాం)

గ్రామపంచాయతీలలో కొనసాగుతున్న ప్రత్యేక అధికారుల పాలనలలో సమస్యలు పెద్ద ఎత్తున పేరుకపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వము స్పందించి తగిన నిధులు కేటాయించి గ్రామాల్లో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని శర్బనాపురం గ్రామ శాఖా మహాసభ కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ప్రధానంగా పారిశుద్ద్యం పడకవేసింది,మురుగు కాలువ లలో చెత్త,చెదారం పేరుకుపోయి దోమలు,ఈగలకు ఆవాసాలుగా మురికి కాలువలు నిండిపోయాయని,ప్రజల ఆరోగ్యం గాలికి వదిలిన ప్రత్యేక అధికారులు తక్షణమే స్పందించి గ్రామాలలో పారిశుద్ధ్యం,మురికి కాలువల నిర్మాణం అలాగే గ్రామాలలో అంతర్గత రహదారుల్లో గుంతలు పూడ్చి నీరు నిలువ కుండా చేయాలని డిమాండ్ చేశారు.గత ఫిబ్రవరి నుండి సర్పంచ్ పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన వచ్చిన తర్వాత గ్రామాలలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎవరిని అడగాలనో అర్థం కాని పరిస్థితులలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.గ్రామాలలో రోజురోజుకు పేరుకుపోయిన మురికి కాలువలు, వీధిలైట్లు, మంచినీళ్ల సమస్యలు పెరుగుతున్నాయని వాటిని తక్షణం పరిష్కరించాలన్నారు.శర్బానాపురం గ్రామంలో 3వ వార్డులో మురికి కాలువ నిర్మాణం చేయాలని,అలాగే శర్బనపురం,కొల్లూరు రోడ్డు బాగు చేయాలని,గ్రామంలో ఇండ్ల పై నుండి వెళుతున్న 33/11 కేవీ విద్యుత్ వైర్లను మార్చాలని,గ్రామాలలో రోజురోజుకు కోతుల,కుక్కల బెడద పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటి నివారణకు ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య,గ్రామ శాఖ కార్యదర్శి ,కారే రాజు,బుగ్గ ఎర్రయ్య,సైదాపురం నర్సయ్య,సూధగాని మల్లేష్,అంగడి నగేష్,బుగ్గ నర్సయ్య, సూదగాని నరేందర్, కారె శ్రీకాంత్, గడ్డ మీది ప్రశాంత్, అంగడి కార్తీక్ కెక్కర్ల పెంటమ్మ ,బీసు లక్ష్మి, కళమ్మ, సత్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.మహాసభ లో నూతన కార్యదర్శి గా కారే రాజు ను ఎన్నుకొనైనది మహాసభలో నూతనంగా పార్టీ విధానాలకు ఆకర్షితులై అంగడి శ్రీనివాస్,సైదా పురం బాబు లు పార్టీ లో జాయిన్ కావడం జరిగింది.

## నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుక



ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి

చౌటుప్పల్,అక్టోబర్1(నిజం చెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని నలంద డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన బతుకమ్మ సంబరాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ బాల లక్ష్మీ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగకు విలక్షణమైన, ప్రత్యేక సంస్కృతి తెలంగాణకే సొంతం అన్నారు.ప్రపంచంలో పూలను,పకృతిని పూజించే సంస్కృతి తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే సొంతమని ఆమె అన్నారు.నేటితరం వాళ్ళం ఆ సంస్కృతిని కొనసాగిస్తూ వచ్చే తరాల వారికి అందించాలని అన్నారు.ఆ బాధ్యత విద్యార్థులపై ఎక్కువగా ఉందని,నేడు వాట్సఅప్,ఫేస్ బుక్ తరంలో కూడా బతుకమ్మ పండుగ సంస్కృతిని కాపాడడం కోసం నలంద కళాశాల యాజమాన్యాన్ని మరియు విద్యార్థిని విద్యార్థులను ఇంతటి చక్కని కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని అభినందించారు.ఆమె విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వల్లమల్ల రాజశేఖర్,కళాశాల ప్రిన్సిపల్ పోలు విష్ణుకుమార్,డైరెక్టర్స్ వలిగొండ శ్రీనివాస్,మల్లేశం చిలువేరు దుర్గయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కట్టెల లింగస్వామి మరియు అధ్యాపకులు శీనప్ప లింగయ్య,రాములు, నాగలక్ష్మి,మహేష్ చంద్రశేఖర్,శివ ప్రసాద్,శంకర్,శ్రీదేవి,మాధవి,ప్రియాంక,యాదగిరి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చీరలు పంపిణీ చేసిన డాక్టర్ జ్యోతి




వలిగొండ అక్టోబర్ 1 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి తండ్రి అయిన దాసరి నందం జ్ఞాపకార్థంగా మండలంలోని 4 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సూపర్ వైజర్స్ కి, ఏఎన్ఎంలకి, నర్సులకు, ఆశా కార్యకర్తలకు, ఆయామ్మలకు మంగళవారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ వలిగొండ, వర్కట్ పల్లి, వేములకొండ, వెల్వర్తి గ్రామాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ హోదాలో పని చేస్తున్న వైద్య సిబ్బందికి మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది మహిళలకు మా నాన్న స్వర్గీయ దాసరి నందం జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం నా వంతుగా ఈ బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నానని అన్నారు. అందరికి బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావడం ఖాయం: భీమనపల్లి సైదులు




మునుగోడు అక్టోబర్ 01 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు అదేవిధంగా మునుగోడు నియోజకవర్గంతో పాటు మునుగోడు మండలంలో సి.సి. రోడ్లు ,54 కోట్లతో బిటి రోడ్ల మంజూరు ,మునుగోడు మండల కేంద్రంలోని రోడ్డు విస్తరణ పనులు ముఖ్యంగా రైతులకు మరియు గ్రామాలలో విద్యుత్ సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ అభివృద్ధి పథంలో తీసుకెళుతున్న ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి ,మండల ఉపాధ్యక్షులు దోటి నారాయణ, దండు లింగస్వామి, గుంటుక కృష్ణయ్య, తీగల స్వామి పాల్గొన్నారు...

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి...



కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎస్టి సెల్ మండల అధ్యక్షులు కరంటోత్ రమేష్ నాయక్

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్1,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్టి సెల్ మండల అధ్యక్షులు కరంటోత్ రమేష్ నాయక్.దసరా లోపే తీపి కబురు చెప్పనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,భువనగిరి ఎంపీ స్థానాన్ని గెలిపిస్తే పదవి గ్యారెంటీ అని గుర్తు చేసిన పార్టీ పెద్దలుసామాజిక ఈక్వేషన్స్ అడ్డొచ్చినా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలనే భావనతో పార్టీ అధిష్టానం.భువనగిరి పార్లమెంట్ పరిధిని బేస్ చేసుకుని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చేందుకు సుముఖంగా ఉన్న అధిష్ఠానం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




చౌటుప్పల్,అక్టోబర్1 (నిజం చెబుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాల వారు నిర్వహిస్తున్న

బతుకమ్మ పండుగ సంబరాలకు వచ్చిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ సతీమణి,శ్రీ కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మికి మంగళవారం చౌటుప్పల్ లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి,మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉబ్బు వెంకటయ్య,కౌన్సిలర్ కొయ్యడ సైదులు గౌడ్,కేతరాజు అచయ్య,మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్,బొబ్బిల్ల మురళి,పెద్దగోని రమేష్ గౌడ్,రావుల స్వామి, బండమీది వెంకటేశ్, లందగిరి యాదయ్య, గుమ్మడి రాజ శేఖర్ రెడ్డి, కడుపు ఉపేందర్,తాటి రవి,మాధగోని శ్రీను, వీరమళ్ళ సతయ్య గౌడ్,తొర్పునూరి లింగస్వామి,బలేం అండాలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత మనందరి బాధ్యత అని ప్రతిజ్ఞ చేపించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్,అక్టోబర్ 1(నిజం చెబుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు విద్యార్థులతో కలిసి శ్రమదానములో పాల్గొని,మానవహారం నిర్వహించివిద్యార్థినీ విద్యార్థులతో "పరిశుభ్రత మనందరి బాధ్యత" అని స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషితో త్వరలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూరా ప్రహరీ గోడ నిర్మించి నూతన భవనాన్ని ఏర్పాటు చేసి అన్ని అంగులతో తీర్చిదిద్దడం జరిగినదన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి,మున్సిపల్ అధికారులు,లెక్చరర్స్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ డిజి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



మిర్యాలగూడ అక్టోబర్ 1 1(నిజం న్యూస్) పట్టణంలోని ఎస్ ఆర్ డిజి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జి. జానీ అధ్యక్షతన మంగళవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ పట్టణ శాసనసభ్యులు బిఎల్ఆర్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సాంప్రదాయలు మరియు పండుగ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది. అదేవిధంగా పిల్లల భవిష్యత్తును ఉద్దేశించి వారి అభివృద్ధి మార్గాలను ఎంతో చక్కగా వివరించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ ఆట పాటల్లో పాల్గొన్నారు. రావణాసురుడి యొక్క దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. బిఎల్ఆర్ గారితో పాటు ఎస్ ఆర్ సంస్థ యొక్క చీఫ్ జోనల్ ఇంచార్జ్ మనోజ్ శ్రీధర్ డీజీఎం జిఎల్ఆర్ , డిస్టిక్ జోనల్ ఇంచార్జ్ సురేష్, క్రాంతి మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులతో పాటు వారి యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వివాహిత మిస్సింగ్

చౌటుప్పల్,అక్టోబర్1 (నిజం చెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పరిధిలోని అంకిరెడ్డిగూడెం గ్రామంలో వివాహిత మిస్సింగ్ అయిన సంఘటన చోటు చేసుకుంది. చౌటుప్పల్ సిఐ జి.మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన కాసాని వేరబాబు(30) దేవిస్ కంపెనీలో ప్రైవేటు ఉద్యోగి కాగా అతనికి ఖమ్మం జిల్లా,కొణిజర్ల మండలం,పాతకాసారం గ్రామానికి చెందిన పరుషబోయిన చిందిని(18) తో 31-08-2024న జరిగింది. అతను దివిస్ కంపెనీలో ఉద్యోగి గా పనిచేస్తున్నాడు. అంకిరెడ్డిగూడెం గ్రామంలో ఇల్లు అద్దెకు తీసుకొని కాపురం ఉంటున్నాడు. నవంబర్28న రాత్రి 10:00 గంటలకు నైట్ షిఫ్ట్ డ్యూటీ కి వెళ్ళాడు. తన భార్యను అమ్మమ్మకు కనిపెట్టమని చెప్పి డ్యూటీ కి వెళ్లగా మరిసటి రోజు ఉదయం సుమారు 7:30 సమయంలో ఇంట్లోకి వచ్చి చూడగా తన భార్య లేకపోవడంతో చుట్టాపక్కల వారిని కూడా సంప్రదించాడు. ఆమె ఫోన్ కు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ ఉందని,ఎలాగైనా తన భార్యను కనిపెట్టి, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని అన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వెల్లడించారు.

## దిర్శించర్ల గ్రామంలో నీటి సమస్య తలెత్తితే పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ కార్యదర్శి

**గ్రామస్తులు ఎన్నిసార్లు అడిగినా బోర్ రిపేర్ చేపియని పంచాయతీ కార్యదర్శి .పంచాయతీలో నిధుల్లో లేవని బోర్ రిపేర్ చేపియ్యలేదని .**

**పంచాయితీ కార్యదర్శిరమాదేవి తెలిపారు.**





నేరేడుచర్ల అక్టోబర్ 1 (నిజం చెపుతాం న్యూస్):

దిర్శించర్లలో జాన్ పహాడ్ రోడ్డు ప్రధాన రహదారి వెంట మహిళలు ఖాళీ బిందెలతో నిరసన. ˘త 15 రోజుల నుండి దిర్శించర్ల గ్రామంలోని ఎన్టీఆర్ నగర్ దుబ్బల మీద నీటి సదుపాయం లేక పలుమార్లు పంచాయతీ కార్యదర్శి రమాదేవికి పలుమార్లు తెలియజేసిన పట్టించుకోకపోవడంతో మహిళలు ఉద్వేగంతో దిర్శించర్ల మెయిన్ సెంటర్ జాన్ పహాడ్ రోడ్డు ప్రధాన కూడలి నందు ట్రాఫిక్ ను స్తంభిప చేసి తక్షణమే పంచాయతీ కార్యదర్శి వచ్చి నీటి సమస్యను పరిష్కారం చేసేందుకు హామీ ఇవ్వాలని కోరుతున్నారు దిర్శించర్ల గ్రామపంచాయతీ సిబ్బందితో ఎన్టీఆర్ నగర్ లో. మంచినీటి సమస్య ఉన్నదని కాలనీవాసులు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి కాలనీవాసులు ఎన్నిసార్లు ఆఫీస్ దగ్గరికి వెళ్లిన పంచాయతీ కార్యదర్శి లేకపోవడంతో ఇక మాకు నీరు రాదనే భయంతో రోడ్డుపైకి ఎక్కి మహిళలు బిందెలతో నిరసన తెలిపారు పంచాయతీ కార్యదర్శి బోర్ రిపేర్ చేపియమని పలుమార్లు కోరిన కాలనీవాసులు పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి రమాదేవి. స్పెషలాఫీసర్ పాలల్లో కూడా గ్రామపంచాయతీ లో నీటి ఇబ్బంది ఉన్న సమస్త తీర్చలేని స్పెషలాఫీసర్ పంచాయతీ కార్యదర్శి. గ్రామంలో సమస్యలే చూడటం లేదు.పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా కొన్ని రోజుల నుండి ఎన్టీఆర్ నగర్ దుబ్బల కాలనీ వాసుల వద్ద బోరు చెడిపోవడంతో పలుమార్లు రిపేర్ చేయించిన ప్రయోజనం లేకపోవడంతో కాలనీవాసులకు నీటి సమస్య ఏర్పడిందని గ్రామపంచాయతీలోని బోర్లు చెడిపోవటంతో నిధులు లేక మోటర్ రిపేర్ చేపించడం లేదని పంచాయతీ కార్యదర్శి రమాదేవి తెలిపారు పై అధికారులతో మాట్లాడి నీటిసమస్య తీరుస్తానని ఆమె తెలిపారు. దీంతో మహిళలు తమ నిరసనను విరవింప చేశారు.

## నలమాధ పురుషోత్తం రెడ్డి అకాల మరణం చెందటంతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసి పరామర్శించిన మండల ఎస్టీ సెల్అధ్యక్షుడు.. రమావత్ పాండు నాయక్.



నేరేడుచర్ల ,అక్టోబర్ 1/2024 (నిజం చెపుతాంతాంన్యూస్):

తెలంగాణ రాష్ట్ర భారీనీటి పారుదలశాఖ %ు% సివిల్ సప్లయ్ శాఖామాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి నలమాద పురుషోత్తం రెడ్డి అనారోగ్యంతో అకాల మరణం చెందగా. హైదరాబాద్ – కొండాపూర్ లోని వారి నివాసం నందు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి , (నలమాధ పురుషోత్తం రెడ్డి ఆత్మ శాంతించాలనీ,) మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికుటుంబ సభ్యులకు సానుభూతినితెలిపిన .నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షుడు రమావత్ పాండు నాయక్ రామాపురంమాజీ సర్పంచ్ చింతమళ్ళ సైదులు ,మామిడి వెంకన్న నేరేడుచర్ల మండల టిడిపి నాయకుడు ఇంజమూరి వెంకటయ్య. తదితరులు ఉన్నారు.

## నాయి బ్రాహ్మణుల పొట్ట కొట్టొద్దు..



కార్పొరేటర్ సెలూన్ ను ఏర్పాటు చేయొద్దని సంఘమ్ ఆధ్వర్యంలో సమావేశం.

నేరేడుచర్ల అక్టోబర్ 1 (నిజం చెపుతాంన్యూస్ ):

నేరేడుచర్ల మండల కేంద్రంలోని మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో కార్పొరేటర్ హెయిర్ సెలూన్ ను వ్యతిరేకిస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షుడు మొగరాల వాసు మాట్లాడుతూ

నేరేడుచర్లలో గత 30 సంవత్సరాలుగా నివసిస్తూ వృత్తిపరంగా హెయిర్ సెలూన్ ను నాయి బ్రాహ్మణ కుటుంబీకులు నిర్వహిస్తున్నారని వారి యొక్క వృత్తికి ఆటంకం కలిగిస్తూ గత కొంతకాలంగా ఇతర కులాలకు చెందిన వారు కార్పొరేటర్, హెయిర్ సెలూన్ ను ఏర్పాటు చేయడం దురదృష్టకరమని ఆయన అన్నారు. నేరేడుచర్ల నాయి బ్రాహ్మణ సేవా అధ్యక్షులు మొగరాల వాసు గౌరవ ,అధ్యక్షులు మొగరాలసత్యనారాయణ ,ప్రధాన కార్యదర్శి కాపర్తి శీను, ఉపాధ్యక్షులు రాచమల్ల కృష్ణ, కార్యదర్శి మేడిపల్లి నాగయ్య., కోశ అధికారి. పిల్లుట్ల లక్ష్మణ్, వీరస్వామి,ఉదయ్, రాంప్రసాద్ తిరుమలగిరి నాగేశ్వరరావు, తిరుమలగిరి నాగయ్య, మోగరాల సుందర్, పయ్యావుల వెంకన్న, పేరూరి నాగయ్య.,నాగరాజ్, సతీష్ ,తిరుమలగిరి ఉపేందర్ , కార్తీక్,నాగరాజు, వీరబాబు, ధన మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి...



సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ డిమాండ్.

నేరేడుచర్ల అక్టోబర్ 1 (నిజం చెపుతాం న్యూస్):

అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నేరేడుచర్ల మండలంలోని మేడారం గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ గ్రామ మహాసభలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ముఖ్యంగా పేద ప్రజలు రేషన్ కార్డులు లేక సొంత గృహాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, గత పది సంవత్సరాల నుండి తెలంగాణలో రేషన్ కార్డులు జారీ చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డుల జారీ చేపట్టాలన్నారు. రైతు భరోసా ఎకరాకు 7500 చొప్పున వెంటనే విడుదల చేసి రైతాంగాన్ని అప్పుల పాలు కాకుండా ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సిరికొండ శ్రీను సీనియర్ నాయకులు అరబండి శ్రీరామయ్య, అరబండి భూషయ, కట్టా మధు, మామిడినాగ సైదులు, జానకి రాములు, లొడంగి వీరబాబు, సెనగాని సైదులు, మండలి భిక్షం, ఖమ్మంపాటి పాపులు, అరి బండి జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ కార్యాలయం ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

హుజూర్ నగర్ అక్టోబర్ 1 (నిజం చెపుతాం)




పురపాలక సంఘ కార్యాలయం హుజూర్ నగర్ స్వచ్ఛత హీ సేవ కార్యక్రమములో భాగముగా రామస్వామి గుట్ట వద్ద స్వచ్ఛత కార్యక్రమము నిర్వహించి పరిసరాలు మొత్తం శుభ్రపరచటం జరిగినది ఇట్టి కార్యక్రమములో పురపాలక సంఘ కమీషనర్ శ్రీ షేక్ యాకూబ్ పాషా, అకౌంట్స్ ఆఫీసర్, సీనియర్ అసిస్టెంట్లు ఐ సి శానిటరి ఇన్స్ పెక్టర్ వార్డు అధికారులు మరియు పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు

## పేద ప్రజల సమస్యల పరిష్కారానికై పోరాడేది కమ్యూనిస్టులే...



సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్.

పాలక వీడు అక్టోబర్ 1 (నిజం చెపుతాం న్యూస్):

సమస్యల పరిష్కారం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర కమ్యూనిస్టులదిఈ దేశానికి కమ్యూనిస్టు విధానాలే ప్రత్యామ్నాయంకందగట్ల అనంత ప్రకాష్ సిపిఎం మండల కార్యదర్శి .తెలిపారు. ఈరోజు పాలకవీడు మండల కేంద్రంలో పాలకవీడు సిపిఎం శాఖా మహాసభ మాజీ సర్పంచ్ మీసాల కాశయ్య అధ్యక్షతన జరిగింది సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నికరంగా నిలబడి పోరాడేది ఎర్రజెండా సిపిఎం పార్టీ కమ్యూనిస్టులేనని ఆయన అన్నారు

ప్రజా సమస్యల పరిష్కరించే క్రమంలో జరిగిన పోరాటాలలో ప్రాణాలర్పించిన చరిత్ర కమ్యూనిస్టుల ది అని ఆయన తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఈ దేశాన్ని హిందూ రాజ్యాంగా మార్చడానికి తన రహస్య ఎజెండా అమలుకు ప్రయత్నిస్తున్నదని బిజెపి యొక్క ప్రయత్నాలకు ప్రగతిశీల వామపక్ష లౌకిక శక్తులను ఐక్యపరిచి అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారుపాలకవీడు మండల కేంద్రంలో వివిధ శాఖలకు ప్రభుత్వ భవనాలు లేక అద్దె భవనాలు నడుపుతున్నారని ఈమధ్య కాలంలోనే ప్రభుత్వ భవనాలకు గత మూడు నెలల క్రితం మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారని వెంటనే వాటి నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని ఆయన కోరారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యప కేంద్రాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మార్చి డాక్టర్లను నర్సులను తగిన సిబ్బందిని కేటాయించి వైద్య సేవలు అందించే విధంగా మంత్రి కృషి చేయాలని ఆయన కోరారుఅనంతరం సిపిఎం పాలకవీడు గ్రామ శాఖ కార్యదర్శిగా మాతంగి ఏసురత్నం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిఈ మహాసభలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్ మాజీ సర్పంచ్ మీసాల కాశయ్య మాతంగి ఏసురత్నం దాసరి సైదులు పొదిల అంజి పొదిల సైదులు పాస్టర్ సైదులు మీసాల మట్టయ్య కుక్కడం వెంకటేశ్వర్లు మీసాల సోములు తదితరులు పాల్గొన్నారు

## డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

హుజూర్ నగర్ అక్టోబర్ 1(నిజం చెపుతాం)



సమాజ సేవలోఆర్థిక సహాయం అందజేయడంలో తనకు తానే సాటి డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు డి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దశదినకర్మకు రైస్ బ్యాగ్ అందజేత హుజూర్ నగర్ పట్టణంలో అనారోగ్యంతో 14వ వార్డులో మోదాల శమ్మమ్మ, చనిపోవడం జరిగింది. విషయం, మనవడు మోదాల నవీన్, కుటుంబానికి మేమున్నామని ధైర్యం చెప్పి డి ఎస్ ఆర్ టెస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు తన వంతు సహాయంగా రైస్ బ్యాగ్ ఆకుటుంబానికి అందజేయడం జరిగింది. హుజూర్ నగర్ నియోజకవర్గంలో ట్రస్ట్ తరపున ఆర్థిక సహాయలు అందిస్తూ,అత్యవసర సమయంలో ఎవరికి రక్తం అవసరమైన డి ఎస్ ఆర్ ట్రస్ట్ తరఫున అందిస్తూ రోడ్డుప్రమాద బాధితులకు అండగా నిలుస్తూ మంచితనానికి మారుపేరుగా నిలుస్తూ ప్రజల మన్నలను అదరభిమానాలును దగ్గుపాటి బాబురావు పొందుతున్నాడు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ డిఎస్ఆర్ ట్రస్ట్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూన్న తనకు అంబేద్కర్,మదర్ తెరిస్సాలు ఆదర్శమని భవిష్యత్తులో కూడా ట్రస్ట్ తరఫున సేవ కార్యక్రమాలు తప్పకుండా నిర్వహిస్తామని అన్నారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడ్డమే తన వ్యక్తిత్వం అని, పుట్టినప్పుడు ఏమి తీసుకురాము,పోయేటప్పుడు మంచి పేరు తప్ప ఏమి తీసుకుపోము అని బాబురావు అన్నారు. ఈ కార్యక్రమాల్లో,నెమ్మోజు చంటి, గొర్రె వీరబాబు, తుపాకుల శ్రీను, అలవాల నరేష్, గోవిందు కొండలు, రాళ్ళబండి మంగమ్మ, పెద్దారపు సాయమ్మ, మోదాల నవీన్ పాల్గొన్నారు

## బూరుగడ్డలో శ్రీఆంజనేయ స్వామికి పంచామృత అభిషేక కార్యక్రమం



హుజూర్ నగర్ అక్టోబర్ 1 (నిజం చెపుతాం)

బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామివారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా జరిగినదిఈ కార్యక్రమానికి సహకరించినవా రూచౌగాని రవి దంపతులు, మంచాల శ్రీధర్ దంపతులు కొదాటి వేంకటరామణరావు దంపతులుకోగంటి రంగరమానుజన్ దంపతులు రేఖ రమ్యశ్రీ, బుమాహన్వీక రెడ్డిమరియుఈ కార్యక్రమంలో పాల్గొన్నవారుఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, శివరామ శర్మ, యరగానీ గురవయ్య సురభి సైదులునరేందర్ కృష్ణ, జస్వంత్, అనసూర్యమ్మ, లక్ష్మి, ప్రవళిక, నవ్య శ్రీ, తదితరులు మరియు లిఆలయ సిబ్బంది గుమ్మేత గోవింద్ రెడ్డి యరగాని కిరణ్ గౌడ్, యరగాని రమేష్, వై ఉపేందర్అధిక సంఖ్యలో భక్తులు భక్తురాండ్లు పాల్గొన్నారు

## ప్రతిభ బ్లూమ్స్ ఇన్నోవేటివ్ హైస్కూల్లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



కోదాడ, అక్టోబర్ 01(నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని నయా నగర్ లో గల ప్రతిభ బ్లూమ్స్ ఎన్నోవేటివ్ హైస్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలను స్కూల్ డైరెక్టర్ ఎండి షేర్ అలీ ఆధ్వర్యంలో ఘనంగా స్కూల్ ప్రాంగణంలో రంగురంగుల బతుకమ్మలను ఏర్పాటు చేయించి స్కూల్ ఉపాధ్యాయురాలు విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు బతుకమ్మ బతుకమ్మ ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వప్న, జ్యోతి, మహేశ్వరి, లక్ష్మి, వినీల, ఉమారాణి, చైతన్య, విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## హుజూర్ నగర్ఎక్సైజ్ స్టేషన్ అధ్వర్యంలో వాహనాలు సీజ్



హుజూర్ నగర్ అక్టోబర్ 1 (నిజం చెపుతాం)

మారుతి ఓమ్నివ్యాన్

ద్విచక్ర వాహన%శీ%09 లీటర్ల సారా మరియు 440 కిలోల బెల్లం స్వాధీనం చేశారుమెళ్లచేర్వు మండలం కొత్త తండా కి చెందిన ఓర్సు వీరస్వామి మరియు ఓర్సు మంగమ్మ అను ఇద్దరు వ్యక్తులు తమ ద్విచక్ర వాహనం హొూండా ప్లాటిన పై సుమారు 04 లీటర్ల సారా తరలిస్తూ ఉండగా గా సారా తో పాటు వాహనం ను మెళ్లచెర్వు వద్ద సీజ్ చేయడమైనది. నిందితుల పై కేసు నమోదు చెయడమైనదిచింతలపాలెం మండలం ఎఱ్ఱకుంట తండా కి చెందిన వాంకుదోతు రవి మరియు వాంకుడోతు నరేష్ అనే ఇద్దరు వ్యక్తులు తమ మారుతి ఓమ్ని వాహనం పై 440 కిలోల బెల్లం మరియు %శీ%5 లీటర్ల సారాను తరలిస్తూ ఉండగా బెల్లం మరియు సారా తో పాటు వాహనం ను దొండ పాడు వద్ద సీజ్ చేయడ మైనది. నిందితుల పై కేసు నమోదు చెయడమైన ది.ఈ దాడుల్లో ఎస్సైదివ్య సిబ్బంది రుక్మ రెడ్డి ధనుంజయ్ జయరాజ్ పాల్గొన్నారు.

## వెంపటిలో ముందస్తు...బతుకమ్మ సంబరాలు



తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 1 నిజం చెపుతాం

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటిలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థినిలు, ఉపాధ్యాయినులు స్వయంగా పూలతోబతుకమ్మలు పేర్చి చప్పట్లతో,కోలాటంతో పాటలు పాడుతూ నృత్యం చేస్తూనిర్వహించడం జరిగింది తొమ్మిది రోజులు జరుపుకునే బతుకమ్మ పండుగ గొప్పతనాన్ని సంస్కృతిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ గారు మాట్లాడుతూబతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించే విశేష పండుగనీ, ప్రకృతినిపూలను ఆరాధించే గొప్ప పండుగ అని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ముందస్తు దసరా బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య పాలకురి జ్యోతి ,మల్లెపాక రవీందర్,గుండ్ల ఆంజనేయులు, శీలోజురమాదేవి, అబ్బ గానిమంజులలు పాల్గొన్నారు

## అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ నందు బతుకమ్మ వేడుకలు



కోదాడ, అక్టోబర్ 01 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణంలోని నయా నగర్ నందు గల అక్షయ ఐఐటి ఫౌండేషన్ స్కూల్ నందు ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ సంబరాలు వేడుకలను ప్రిన్సిపల్ బి ఎల్ నరసింహారావు ఆధ్వర్యంలో విద్యార్థులు ఆటపాటలతో కోలాటాలతో నృత్యం చేస్తూ ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ. పిల్లలకు చదువుతోపాటు ఆటలు పాటలు పండుగలు వేడుకలు మరియు సంస్కృతి సంప్రదాయాలను వాటిని విలువలను తెలియజేయుటకు స్కూల్ నందు విద్యార్థులచే వేడుకలను నిర్వహిస్తూ ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శిరీష, ఫాతిమా, కళ్యాణి, మౌనిక, ఆస్మా, మమత, కవిత, విజయలక్ష్మి, స్రవంతి, లావణ్య, ఝాన్సీ, రమాదేవి, మన్మధరావు, సత్యనారాయణ, విద్యాసాగర్, వెంకటేశ్వర్లు విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో తండాల్లో పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

పెన్ పహాడ్ అక్టోబర్ 1 నిజం చెపుతాం

పెన్ పహాడ్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తండాలలో పాఠశాలల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు విద్యార్థిని విద్యార్థులు బతుకమ్మలతో గ్రామాలలో తండాలలో భారీగా ర్యాలీలు నిర్వహించి విద్యార్థులు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు కార్యక్రమంలో భాగంగా ఊడెపుకుంట తండాలో ప్రాథమిక పాఠశాలలో పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ప్రధానోపాధ్యాయులు అల్లాడి సత్యనారాయణ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ విశేషత గురించి పిల్లలకు పెద్దలకు వివరించినారు ఉపాధ్యాయులు పోనుగోతు యాదగిరి, పంచాయితీ కార్యదర్శి బచ్చలకూరి సతీష్, కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

-సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

పెన్ పహాడ్ అక్టోబర్ 1 నిజం చెబుతాం:

ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని చీదేళ్ళ గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆ పార్టీ శాఖ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన నిరంతరం పోరాడే ఏకైక పార్టీ ఎర్రజెండా పార్టీ మాత్రమేనని అయన అన్నారు. ప్రపంచం మొత్తం ఎర్రజెండా వైపు చూస్తుందని అందులో భాగంగానే శ్రీలంకలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల మధ్య కుల, మత బేధాలు సృష్టించి అధికారం నిలబెట్టుకోవడం కోసం ఒకే భాష, ఒకే మతం, ఒకే ఎన్నిక ఒకే పన్ను, ఒకే జాతి అనే నినాదాన్ని తీసుకొచ్చి రాచరిక ప్రభుత్వాన్ని తీసుకొచ్చేందుకు కుట్ర చేస్తుందన్నారు. జమిలి ఎన్నికల తీసుకువచ్చి ఫెడరల్ వ్యవస్థకు భంగం కలిగిస్తుందన్నారు. మండలంలోని చీదేళ్ళ నుండి మాదారం వరకు రోడ్డు మరమత్తులు చేయాలని అదేవిధంగా చీదేళ్ళ నుండి తంగేళ్లగూడెం వరకు బీటీ రోడ్డు వేయాలని, అర్హులైన వారందరికీ డబుల్ బెడ్రూంలలో ఎవరైతే ఉంటున్నారో వారికి పట్టాలిచ్చి వెంటనే పంచి పెట్టాలని మహాసభలో శాఖ తీర్మానం చేసినదని అన్నారు.

## నల్లమిల్లి చేతులు మీదగా పెన్షన్ పంపిణి అవ్వా తాతల మోములో చిరునవ్వులు



నిజం న్యూస్ ( అనపర్తి నియోజకవర్గం ) అక్టోబర్ 1

జి.దొ%శీ%తమూరులో పెన్షన్ దారులకు పెషన్లు అందచేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.మాట ఇచ్చిన ప్రకారంగా 1వ తారీఖునే పూర్తి స్థాయిలో పెషన్లు పంపిణీ.

"ఎన్టీఆర్ భరోసా" సామాజిక పెషన్లును పెన్షన్ దారులకు ఇంటింటికి వెళ్ళి పెన్షన్ అందచేసిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లితూర్పుగోదావరి జిల్లా రంగంపేట మండలం జి. దొ%శీ%తమూరులో "ఎన్టీఆర్ భరోసా" సామాజిక పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు పెన్షన్ రూ. 4,000/-, దివ్యా%శీ%గులకు రూ. 6,000/- మరియు ఇతర పెన్షన్లను ఇంటింటికి వెళ్ళి పెన్షన్ దారులకు పెన్షన్ అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో రంగంపేట మండలం, జి. దొ%శీ%తమూరు గ్రామ %చీణూా% నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని కలిసిన సిబ్బంది



నిజం న్యూస్ ( అనపర్తి నియోజకవర్గం ) సెప్టెంబర్ 1

అనపర్తి మండలం రామవరంలో అనపర్తి శాసనసభ్యులు శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గారిని %ూూజచీఖీ% (ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్) సిబ్బంది కలసి తాము అమలు చేస్తున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులు గురించి తెలియచేసి,బిక్కవోలు మండలంలో స్టాల్ ఏర్పాటు గురించి తెలియచేయడ%శీ% జరిగింది. ఈ కార్యక్రమానికి యూనిట్ ఇంచార్జెస్ గణ్షేబాబు, మాధురి,ఈశ్వరకుమార్, పుల్లయ్యకాపు, కమ్యూనిటీ పర్సన్స్ ఐన భవాని, భార్గవి, జ్యోతి, మల్లిక,సీతారామలక్ష్మి, తులసి, శ్రీలక్మి, మాధవి పాల్గొన్నారు

## పునరుద్దరణ దిశగా కోనసీమ రైల్వే లైన్

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 1:కోనసీమ రైల్వే లైన్ పునరుద్దరణ దిశగా కొద్దిపాటి మార్పులు మినహా ఇప్పటికే సర్వే చేసి ముందుగా అనుకున్న అలైన్మెంట్ ప్రకారమే 57 కి. మీ మేర రైల్వేలైన్ నిర్మాణ పనులు జరుగుతాయని గౌరవ జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ రైల్వేలైన్ మాగం, బట్నవల్లి, కామనగరువు, ఇమ్మివరప్పాడు, పేరూరు, రోళ్లపాలెం, చిందడగరువు, బోడాసుకుర్రు, పెదపట్నాం, గెద్దాడ, శివకోడు, చింతలపల్లి, బి.సావరం, కడలి, మట్టపర్రు మరియు గుడిమెళ్లంక గ్రామాలు మీదుగా వెళ్ళబోతున్నట్లు తెలుస్తుంది.కలెక్టర్ నిర్ణయం పై కోనసీమ వ్యాప్తంగా హర్షతిరేఖాలు స్థానిక గ్రామస్తులు వ్యక్తం చేశారు.


## ముఖ్యమంత్రి ఫేసీలో అక్రమాలు, అవినీతి ఆరోపణలు



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 1:ముఖ్యమంత్రి పేషి అధికారులు అలా ... మంత్రుల పేషీ ల అధికారులు మరోలా!!!!.. కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పైగా మాత్రమే గడిచింది.. ఇంతలోనే విమర్శలు, ఆరోపణలు, అవినీతి, అక్రమాలు.. అధికార అండతో సీఎం పేషీ లోని క్రిందిస్థాయి అధికారులు ఒక విధంగా రెచ్చిపోతుంటే, మంతత్రుల పేషీ అధికారులు మరో విధంగా రెచ్చిపోతున్నారు. సీఎం పేషీ అధికారుల పనితీరు పై, వ్యవహారశైలు పై టిడిపి ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయుకులు తప్పు పడుతుండగా, మంత్రుల పేషీ లలో, జరుగుతున్న అవినీతి, అక్రమాలు, భాహాటపు లంచాల డిమాండులతో భ్రష్ఠుపట్టిపోయాయి.. సీఎం పేషీ పై అవినీతి ఆరోపణలు లేకున్నా, నిర్లక్ష్యం, అహంకారం, మూర?త్వంతో వంటి విమర్శలు వస్తున్నాయి.. మెజారిటీ మంత్రులన పేషీ లలో వైసిపి అభిమానులైన అధికారుల అవినీతి విలయతాండవం చేస్తుంది. సీఎం పేషీ అధికారుల పై విమర్శలు, ఆరోపణలు చేస్తున్న, టిడిపి సీనియర్ నాయుకులు, మంత్రుల పేషీ అధికారుల అవినీతి, అక్రమాల పై, ఇంతవరకు ఎలాంటి విమర్శలు, ఆరోపణలు చేయలేదు.. సీఎం పేషిలో ఒకరిద్దరు అధికారులును మాత్రమే, టిడిపి సీనియర్ నాయుకులు తప్పుపడుతున్నారు... మంత్రుల పేషీ లలో వివిధ హొూదాలలో పనిచేస్తున్న అధికారుల అవినీతి పై అటు పత్రికలలో కధనాలు వస్తున్నాయి.. సోషల్ మీడియా లో ఆధారాలతో కూడా కధనాలు వస్తూనే వున్నాయి.. జనసేన మంత్రుల పేషీ లపై కూడా అవినీతి ఆరోపణలు విన్పించటం విడ్డురం. నూటికి నూరు శాతం నిజం. సీఎం పేషీ లో ఒకరిద్దరు అధికారుల పనితీరును మాత్రమే టిడిపి నాయుకులు తప్పు పడుతుండగా, మెజారిటీ టిడిపి మంత్రుల పేషీ లలో వివిధ హొూదాలలో పనిచేస్తున్న మెజారిటీ అధికారులు అవినీతి మూడు పువ్వులు... ఆరు కాయలు లా ఉందన్న విమర్శలు వస్తూనే వున్నాయి.. మంత్రులకు తెలియకుండా అవినీతి జరుగుతుందా.. అన్న విషయం ప్రశ్నర్ధకం...?? అవినీతి కి పాల్పడటంలో అపార అనుభవం వున్న అధికారులును, ఏరికోరి నియమించుకున్నారు..కానీ ప్రజా శ్రేయస్సు వారికి పట్టదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## పెదపూడి ప్రభుత్వ ఆస్పత్రిలో డ్యూటీ నర్స్ నిర్లక్ష్యము

### సమయానికి అందుబాటులో లేని డ్యూటీ డాక్టర్ లు




నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 1:కాకినాడ జిల్లా, పెదపూడి మండలంలో నేరెళ్ల పార్వతి అనే గృహిణి అశ్వస్తతకు గురై ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకోగా, డ్యూటీ డాక్టర్ లు అందుబాటులో లేకపోవడంతో, సంబధిత నర్సు నిర్లక్ష్యం వహించిదని నేరెళ్ల పార్వతి తెలిపింది. బయట నుండి ఉమ్మడి కూటమి నాయకుని కను సన్నల్లో ట్రాన్సఫర్ అయి వచ్చిన ఒక నర్స్ వైద్య విలువలు పాటించక మనిషికి ప్రాథమిక చికిత్స అందిచ్చకుండా గంట పాటు రోగిని నిలబెట్టిన దుస్థితి పెదపూడి ప్రభుత్వ ఆస్పత్రిలో నెలకొందని ఆమె పేర్కొంది. చైర్మన్గా ఉమ్మడి కూటమి నేతలను నియమించి నప్పటికి 'నాకేం పోయింది నవ్వి పోయేరు చందాన' ప్రవర్తించడంతో స్థానిక చుట్టూ ప్రక్క గ్రామస్థులు ముక్కున వేలేసుకొంటున్నారు. సదరు విషయంలో డిఎంహెచ్ఓ శ్రద్ద వహించి తప్పు చేసిన వారిపై చర్యలు, గైకొనాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ఆర్టీఐ యాక్ట్ ప్రకారం ఆర్టీఐ అధికారులు దరఖాస్తుకు సమాధానం దరఖాస్తు ద్వారా అందిచాలి




నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 1:ఆర్టీఐ రూల్ ప్రకారంగా ప్రజలు అడిగిన సమాచారం అందివ్వవలసిన భాద్యత ప్రభుత్వ అధికారులకు ఉందని, హైకోర్టు తీర్పు నిచ్చింది. ఆర్టీఐ సమాచారం కోరితే, మా దగ్గర ఇంతే సమాచారం ఉందంటూ కొంత సమాచారం ఇచ్చి మిగిలింది మా వద్ద లేదని తెలుపుతున్నారు. ఉద్యోగులు అలా లేదు అనే ముందు అట్టి ఫైళ్లు ఏమైయ్యాయి కనబడని ఫైళ్లు, పోయిన ఫైళ్లు గురించి పోలీస్ ఫిర్యాదు చేశారా? లేదా చేయకపోతే ఎందుకు చేయలేదు? అంత నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరించారా..?ఉద్యోగ బాధ్యతల్లో తమ వంతు కర్తవ్యం ఎంతవరకు నిర్వర్తిస్తున్నారా..? లేదా..? అలా పోలీసు కంప్లైంట్ ఇవ్వని అధికారి పై ఆర్టీఐ దరఖాస్తు దారుడు కేసులు పెట్టవచ్చునని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. అయినా ఎందుకు ఇంత నిర్లక్ష్యం..? ఫైళ్లు పోయినా చర్యలు లేవా..? ఉంటే ఎటువంటి చర్యలు తీసుకుంటారు...?లి ఇకపై ఆర్టీఐ దరఖాస్తు ద్వారా సమాచారం అడిగిన సోదరి.. సోదరులారా.. అడిగిన సమాచారం కొంత ఇచ్చి మిగిలిన సమాచారం ఇవ్వని పక్షంలో అట్టి సమాచారం వారి వద్ద లేదని భావించి వారిపై పోలీసు ఫిర్యాదు చేయవచ్చు. ఈ విషయం స్వయంగా సమాచార కమిషన్ వారు తెలిపారు. ఇకపై ఆర్టీఐ కార్యకర్తలు గుర్తు ఉంచుకొని అట్టి అధికారులపై చర్యలు కొరకు పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయవచ్చు. ఈ కార్యక్రమంలో రంగంపేట మండలం, జి. దొ%శీ%తమూరు గ్రామ %చీణూా% నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.లి

## ఇట్ల కిషోర్ సేవలు అభినందనీయం



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 1:కాకినాడ డివిజన్ ఆర్ డి ఓ గా ప్రజలకు నిత్యం అందుబాటుగా వుండి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా సేవలందించిన ఇట్ల కిషోర్ అత్యంత అభినంద నీయులని పౌరసంక్షేమ సంఘం పేర్కొంది. బదిలీ పై వెళుతున్న కిషోర్ ను కలెక్టరేట్ బంగ్లా ఆవరణ లోని నివాసంలో కలిసి పూల మాలతో సత్కరించి మహాత్మాగాంధీ చిత్ర పటాన్ని అందించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు మాట్లాడుతూ ప్రజాహిత సమస్యల విషయంలో రాజకీయ వైషమ్యాలకు తావు లేకుండా వాస్తవ ప్రజా నివేదిక లతో ఉన్నతాధికారుల ద్వారా పరిష్కార చర్య లు వహించడంలో ఇట్ల కిషోర్ ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. కలెక్టరేట్ వద్ద రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు శాంతియుతంగా ప్రజా ధర్నాలు కొనసాగించు కునేందుకు సిటీ వినాయక సాగర్ పునః ప్రారంభానికి అసైన్డ్ భూముల పరిరక్షణకు, విధుల నిర్వహణ లోను గ్రీవెన్స్ ద్వారా గత ప్రస్తుత ప్రభుత్వా ల్లో వహించిన పౌరసేవలు కాకినాడ జిల్లాకు ఖ్యాతి తెచ్చాయన్నారు. ముఖ్యం గా గత సార్వత్రిక ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంపుకు చేపట్టిన కృషి ప్రశంసనీ యమన్నారు. జాయిం ట్ కలెక్టర్ గా ప్రమోషన్ పొంది మరిన్ని ఉన్నత సేవలు అందించాలని కాకినాడ జిల్లాకు రానున్న కాలంలో జె సి గా రావాలని ఆయన ఆకాంక్షించారు.

## వినాయక చవితి సందర్భంగా రెండు ఏసి లను గిఫ్టుగా పట్టుకుని పోయిన అధికారి ఎవరు..?



....కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు ఇచ్చిన పట్టించుకోని జిల్లా కలెక్టర్.

....సమాచార హక్కు చట్టంతో వెలుగు చూస్తున్న నిజాలు.

నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)అక్టోబర్ 1: కాకినాడ రూరల్... కాకినాడ రూరల్ మండలం ఎమ్మార్వో ఆఫీసు పైన 2024 ఎలక్షన్ నిమిత్తం మొదటి అంతస్తును కాకినాడ రూరల్ నియోజకవర్గం ఎలక్షన్ కు సంబంధించి ఆఫీసుగా మార్పులు చేయడం జరిగినది. ఈ మార్పులకు సంబంధించి %=వట.జ/55/2024,ణ%.30.05.2024 రూరల్ ఎమ్మార్వో లేఖలో ఖర్చులకోసం 12,38,531 (12 లక్షల 38 వేల 531 రూపాయలు) శాంక్షన్ చేసినారు. ఇందులో ఖర్చు చేసింది 11,88,991, ఇందులో భాగంగా 1.5 %శీఅ% ఏసీలు ఒక్కొక్కటి 40,000 రూ. 1,20,000, పెట్టి 3 ఏసీలు కొనుగోలు చేసినారు కానీ నేడు ఆఫీసులో మీటింగ్ హాల్లో మాత్రమే ఒకటి ఉన్నది మిగిలిన హాల్లో ఉన్న ఏసీ అధికారి రూములో ఉన్న ఏసీలు కూడా కనిపించకుండా పోయినవి. వీటి గురించి సంబంధిత ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ని అడగగా నాకు ఏ సంబంధం లేదు ఆర్డిఓ ని అడగమని చెప్పడం జరిగింది. దీనిపై ఆర్డిఓ ను వివరణ కోరగా నాకు ఏమీ తెలియదు అని చెప్పటం జరిగింది. మరి ఈ రెండు ఏసీలు ఎక్కడికి పోయినట్లు, ఈ రెండు ఏసీల దొంగ ఎవరు, దీనిపై జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో ది. 23/9/2024 %ూ.అశీ%. 276 ఫిర్యాదు ఇచ్చిన నేటికీ దీనిపై స్పందన లేకుండా ఉంది, ఈ లేఖలో ఖర్చులను పరిశీలిస్తే జగనన్న కట్టిన ఋషికొండ ప్యాలెస్ లో ఖర్చులు లాగా బాత్రూంలో 81,600 ఫిట్టింగ్ ఖర్చులు, గాల్వనైజేడ్ రూఫ్ షెడ్ కి 2,16,000, అల్యూమినియం పార్టిషన్ ముందర భాగానికి 3,26,400, మీటింగ్ స్టేజ్ బల్లకి 1,72,800, పెయింటింగ్ లకు 46,080, ఫ్లోరింగ్ షీట్ కు 21,600 , ధర్మకోల్ సీలింగుకు 37,440, ఫ్లోర్ ఎలక్ట్రికల్ త్రీఫేస్ వైరింగ్ చేసినందుకు 1,67,071 రూపాయలకు ఖర్చు చేశారు. ఎలక్షన్ సొమ్మే కదా వచ్చింది మేము ఎలా ఖర్చుపెట్టిన అడిగే వాళ్ళు లేరు అన్నట్లుగా సంబంధిత రెవెన్యూ అధికారులు వాళ్ళ ఇష్టారాజ్యంగా ఖర్చులు చూపించి దొరికిన కాడకు నొక్కేసి తమ జేబులు నింపుకున్నారు. జిల్లా కలెక్టర్ మీరు వ్యక్తిగతంగా రూరల్ ఎమ్మార్వో ఆఫీస్ పైనున్న ఎలక్షన్ ఆఫీసుని సందర్శిస్తే నిజాలు మీకే తెలుస్తాయి. ఇప్పటికైనా ఎలక్షన్ ఖర్చులను పరిశీలించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని పక్షంలో లోకాయుక్తకు ఫిర్యాదు చేయుట జరుగునని తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని వెంకట రాము పత్రికా ముఖంగా తెలియజేసారు.

## అండర్ 19 రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు పందలపాక విద్యార్థినులు



నిజం న్యూస్ ( అనపర్తి నియోజకవర్గం ) సెప్టెంబర్ 1

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మహిళా జూనియర్ కళాశాలకు చెందిన క్రీడాకారులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్ 19 బాలికల హ్యాండ్ బాల్ పోటీలకు ముగ్గరు ఎంపికైనట్లు వ్యాయామదర్శకులు ద్వారంపూడి యువ రాజారెడ్డి తెలిపారు సోమవారం కాకినాడ పి ఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 19 హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన బి భవాని జూనియర్ ఎంపీసీ కే శశి ఎన్ లోహిత ప్రియ 10 వ ఎంపికయ్యారు వీరు త్వరలో అనంతపురం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 19 బాలికల హ్యాండ్ బాల్ పోటీలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జట్టులో ఆడనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ప్రిన్సిపాల్ చిర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు వీరికి శిక్షణను ఇచ్చిన వ్యాయమదర్శకుడు యువ రాజారెడ్డిని ఈ ఎంపికైన క్రీడాకారులను పందలపాక గ్రామ సర్పంచ్ సుబ్బరావు పద్మావతి సూరిబాబు ఉప సర్పంచ్ పడాల వెంకటరామారెడ్డి (చిన్న బుజ్జి) ఎస్ఎంసి చైర్మన్ పంపన వీర సత్యనారాయణ ఉపాధ్యాయ ప్రతినిధి కర్రీ వీర్రెడ్డి అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కొనాల సత్తిరాజు జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నాగబాబు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు అభినందించారు

## ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి



పార్వతీపురం , అక్టోబర్ 1(నిజం చెపుతాం ప్రతినిధి) : "పేదల సేవ" కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతీ నెలా ఒకటవ తేదీన పంపిణీ చేసే ఎన్ టీ ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి సాలూరు పట్టణం 26వ వార్డులో చెరువుగట్టు, వేంకటేశ్వర కాలనీలో మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉదయాన్నే కలుసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు తదితర అన్ని వర్గాల ప్రజలకు పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచడంతో లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు. జిల్లాలో 1.42 లక్షల మందికి రూ.59.37 కోట్లను పంపిణీ చేస్తున్నామని ఆమె చెప్పారు.

బెలగాం అగ్రహారంలో జిల్లా కలెక్టర్ పంపిణీ

పార్వతీపురం పట్టణం బెలగాం అగ్రహారంలో పేదలకు సేవలో భాగంగా పింఛన్ల పంపిణీ లో జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఒక్క రోజులోనే శత శాతం పంపిణీకి చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంతపురం జిల్లా రైతాంగాన్ని ఆదుకోండి : వైసీపీ జిల్లా అధ్యక్షుడు

నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర అక్టోబర్ 1 :

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలు చేతికందే పరిస్థితి లేదని వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రభుత్వం తక్షణం స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో గత ఏడాది, ఈ ఏడాది కరువు పరిస్థితుల్లో నెలకొన్నాయి అన్నారు.

## ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల అమలు చేయాలి : సాకే హరి



నిజం చెప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర అక్టోబర్ 1 :

దేశవ్యాప్తంగా ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటు రంగాలుగా మారిపోతున్నాయి తరుణంలో పేద వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి పేర్కొన్నారు. మంగళవారం అనంతపురంలోని జేఏసీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## నిర్వహణా గ్రాంట్స్ మంజూరుకు ఎస్పీడి సానుకూల స్పందన



ఎంఈఓ -1 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం హర్షం

పార్వతీపురం అక్టోబర్ 1,(నిజం చెపుతాం ప్రతినిధి) : ఎంఈఓ కార్యాలయాల నిర్వహణ గ్రాంట్స్ మంజూరు చేసేందుకు సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి శ్రీనివాస రావు సానుకూలంగా స్పందించడం పట్ల ఎంఈవో 1-అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడుసామల సింహాచలం సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.గత మూడేళ్లుగా ఎంఈఓ కార్యాలయాల నిర్వహణ నిధులు మంజూరు కాకపోవడంతో ఎంఈఓ లు ఇబ్బందులు పడుతున్నారని,

సోమవారం జరిగిన విద్యాశాఖ స్టేట్ వెబెక్స్ సమావేశంలో ఎంఈవో -1 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం ఎస్పిడి కి విజ్ఞప్తి చేయగా, నిధులు మంజూరు చేసేందుకు ఎస్పీడి హామీ ఇచ్చారన్నారు.గ్రాంట్స్ విషయంలో సానుకూలంగా స్పందించిన ఎస్పీడి కి ఎంఈవో -1 అసోసియేషన్ పక్షాన ధన్యవాదాలు తెలియచేస్తున్నామని రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం, ప్రధాన కార్యదర్శి బి రవి నాయక్ పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)%శీ%1- అక్టోబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు పాల్గొన్నారు. స్థానిక 16, 17 వార్డుల్లో సచివాలయ సిబ్బందితో కలిసి పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి నెల 1వ తేదీన లబ్ధిదారులు సచివాలయ సిబ్బందికి అందుబాటులో ఉండి పెన్షన్ తీసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 7 గంటలకే పట్టణంలో60 శాతం పెన్షన్ పంపిణీ జరిగినట్లు పేర్కొన్నారు.

## అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ ప్రత్యేక నేత్ర వైద్య శిబిరం




పార్వతీపురం అక్టోబరు 1(నిజం చెపుతాం ప్రతినిధి) : అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి డా నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధులకు ప్రత్యేక నేత్ర వైద్య శిబిరం నిర్వహించి 25 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి 10 మందికి దృష్టి దోషం వున్న వారికి కళ్ల జోళ్లు కొరకు సిఫారసు మరియు 9 మందికి అంతర కుసుమం(కాట్రాక్ట్ )వున్న వారికి శస్త్ర చికిత్సలు కోసం సిఫారసు చేశారు. వీరికి త్వరలో శస్త్ర చికిత్సలు చేయిస్తామని చెప్పారు. అలానే సాధారణ వ్యాధులకు చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. కంటి చూపు కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధులు రాకుండా జాగ్రత్తలు, నేత్ర దానం పై అవగాహన తదితర అంశాలపై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర సురేష్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాఫ్ట్ బాల్ స్టేట్ లెవెల్ పోటీలకు సెయింట్ థామస్ విద్యార్థి



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)%శీ%1- అక్టోబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణంలోని సెయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి చిరంజీవి.. గత నెల 25వ తేదీన పిట్టలవానిపాలెం జడ్పీ పాఠశాలలో జరిగిన అండర్ 19 సాఫ్ట్ బాల్ పోటీలలో ప్రథమ స్థానం నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ రోజ్ థామస్ మంగళవారం మీడియాకు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయుడు అర్జునరావు, విద్యార్థి చిరంజీవిని అధ్యాపక బృందంతో పాటు పాఠశాల విద్యార్థులు అభినందించారు.

## '4లోగా అందరి అకౌంట్లో డబ్బులు జమలి



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 01: అక్టోబర్ 4వ తేదీ లోపుగా అందరి అకౌంట్లో వరద సాయం డబ్బులు జమ అవుతాయని, డబ్బులు పడలేదని ఆందోళన చెందవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. పలువురు ఆందోళన చేస్తున్న విషయం తెలిసిందేనని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ నెల 4వ తేదీలోపు అందరి అకౌంట్లో డబ్బులు జమ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. నష్టపోయిన వారిలో అసంతృప్తి ఉండకూడదన్నారు. అకౌంట్ బ్లాక్ అవ్వడం, ఆధార్ లింక్ కాకపోవడం, అకౌంట్ నంబర్ తప్పుగా ఉండటం, తదితర కారణాలతో 22,185 మంది ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని అధికారులు ఆయనకు వివరించారు.

## పొన్నూరు లో పండుగల పెన్షన్ పంపిణీ



నిజం న్యూస్ (పొన్నూరు

ప్రతినిధి)%శీ%1- అక్టోబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ కార్యక్రమం పొన్నూరు పట్టణంలో మంగళవారం పండుగలా జరిగింది. ప్రభుత్వ సిబ్బందితోపాటు కూటమి శ్రేణులు ఉదయం 5 గంటలకే ఇంటింటికి వెళ్లి పెన్షన్ లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. పట్టణంలోని 9, 18 వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు లబ్ధిదారులకు పెన్షన్ అందించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలలో కూటమి శ్రేణులు పంపిణీ చేశారు.

## రోడ్డు మొత్తం ధ్వంసమైన అమ్మవారి దారకొండ రహదారి



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 1 ) గూడెం కొత్త వీధి న్యూస్ అమ్మవారి దారకొండ గ్రామానికి వెళ్లే రహదారి గత 20, రోజుల కిందట కురిసిన భారీ తుఫాను కారణంగా రహదారి మొత్తం కొండ చర్యలు విరిగిపడి ధ్వంసం అయినట్లు అటుగా నివసిస్తున్న ప్రజలు తెలిపారు ప్రస్తుతం ఆ గ్రామానికి చేరుకోవాలంటే కాళీ నడక తప్ప ఎటువంటి వాహనం వెళ్లలేని పరిస్థితి అటుగా నివసిస్తున్న ప్రజలు నిత్యవసర సరుకుల కోసం అలాగే అత్యవసర సమయంలో ఆసుపత్రికి రావాలన్న కాలినడక మీద ప్రయాణం సాగించాల్సిన పరిస్థితి ఆ రోడ్డును మార్గాన్ని జిల్లా అధికారులను మరియు ప్రజా ప్రతినిధులను స్పందించి మరమ్మత్తులు చేయాలని ఏ దారకొండ ప్రజలు కోరడమైనది

## అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా స్వచ్ఛతహీ సేవ ముగింపు కార్యక్రమాలు



.....వేడుకగా, స్ఫూర్తి నిచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టాలి

.......తరగతుల నిర్వహణా చేపట్టకుండా స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను నిర్వహించాలి

– కలెక్టరు పి. ప్రశాంతి

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 1: అక్టోబరు 2 వ తేదీన గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు దినము నాడు, జిల్లాలోకి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నందు "స్వచ్యత: హి సేవ' ముగింపు నిర్వహణ కార్యక్రమము జరపవలేనని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మంగళ వారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ మేరకు జిల్లా విద్యాధికారి పాఠశాల విద్యా అధికారి ద్వారా క్షేత్ర స్థాయిలో ని అధికారులకి అనుబంధ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. ది.02.10.2024 రోజున విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరు కలసి ఉదయం స్వచ్ఛందంగా గాంధీ జయంతి కార్యక్రమం నిర్వహించవలెనని ఆమె తెలిపారు. పాఠశాలల లోని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ,'స్వచ్యతః హి సేవ' ముగింపు కార్యక్రమములలో పాల్గొని , అందరి విద్యార్థులకు అభినందనలు తెలియచేయవలెనన్నారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు హాజరు నమోదు మరియు మధ్యాహ్న భోజనం పథకం నిర్వహించవలసిన అవసరం లేదని, కావున జిల్లా లోని అందరు ఉప విద్యాశాఖాధికారులు మరియు మండల విద్యాశాఖాధికారులు మీ పరిదిలోని అన్ని పాఠశాలలకు చెందిన యాజమాన్యాల ఆధ్వర్యంలో సదరు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలను చేపట్టడం కోసం చర్యలు తీసుకోనవలసిందిగా కోరడమైనదిగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి తెలిపారు.

## జర్రెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బెడ్ పరుపులు పంపిణీ



అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోచల రామకృష్ణ

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 1 )జీకే వీధి మండలం జర్రెల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంనీ నిన్న సందర్శించిన అఖిల భారత గిరిజన సంఘం నాయకుడు రామకృష్ణ ఆసుపత్రిలో ఉన్న పాడైపోయిన బెడ్ పరుపులను చూసి అక్కడకు వచ్చే రోగులు చికిత్స నిమిత్తం బెడ్లలో పడుకుంటున్నప్పుడు ఇబ్బంది కలుగుతుందని అక్కడ రోగులు వివరించడంతో నాకు తోచిన సహాయం చేయాలని ఆలోచన మానవత్వంతో నా గిరిజన కుటుంబ సభ్యులు ఇబ్బంది పడకూడదని ఆ ప్రభుత్వ ఆస్పటల్ స్టాపు మరియు గ్రామ పెద్దల సమక్షంలో ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి 20000,రూపాయలతో ఆరు బెడ్లను కొనుగోలు చేసి ఆసుపత్రిలో పంపిణీ చేయడం జరిగినది లోచల రామకృష్ణ అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు

## జీకే వీధి మండలంలో ఆరు పంచాయతీలలో ఊహిందని నష్టం...



వందలాది ఎకరాలు వ్యవసాయ భూమి శూన్యం.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రివర్యులు కు సమస్యలపై సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె వి సత్యనారాయణ మూర్తి వినతి పత్రం ..లి

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా( అక్టోబర్ 1) జీకే వీధి మండలములో మారుమూలలో ఉన్న పంచాయితీ గ్రామాలకు రెండుసార్లు పర్యటన చేశారు వరద బాధితులకు భారత కమ్యూనిస్టు పార్టీ కొంతవరకు

నిత్యవసర సరుకులు. ధరించే దుస్తులు సహాయం చేశారు ఆ గ్రామాల్లో పర్యటించినప్పుడు వరద బాధితులు. ఆవేదన చెందుతూ వారు చెప్పుకున్న బాధలు కష్టాలు పైన... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దగ్గరకు. సిపిఐ ప్రతినిధి బృందం. వినతి పత్రం తో కలవడం జరిగింది.గూడెం కొత్త వీధి పంచాయితీల్లో తీవ్రంగా నష్టపోయిన రైతులందరికీ ఆదుకుంటామని.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు . హామీ ఇచ్చారు ని జె.వి సత్యనారాయణమూర్తి తెలిపారు. కొయ్యూరు మండలం మంప పంచాయితీలో. పోతపల్లి టీ గంగవరం ర్,దొడ్డవరం గొడుగులమ్మ బంధ ఈ నాలుగు గ్రామాలకు జిసిసి ద్వారా ప్రతి నెల ఇచ్చే బియ్యం నిత్యవసర సరుకులు.12 కిలోమీటర్లు దూరం వెళ్లి తెచ్చుకోవాల్సిన అవసరం ఉండేది. ఇప్పుడు సిపిఐ ప్రతినిధి బృందం అల్లూరి జిల్లా కార్యదర్శి పట్టిక సత్యనారాయణ గారు ముఖ్యమంత్రి గారికి నాలుగు గ్రామాల ప్రజలకు జిసిసి మినీ డిపో కావాలని తెలిపిన వెంటనే పనులను ప్రారంభించాలని.

సంబంధిత అధికారులకు ఆర్డర్ ఇచ్చారు ని జే వి సత్యనారాయణ మూర్తి తెలిపారు.

## జీకే వీధిలో ఘనంగా పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 1 ) గూడెం కొత్త వీధి మండలం కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో నిర్వహించడం జరిగినది అలాగే ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణి కార్యక్రమం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, సైంటిస్ట్ డాక్టర్ బాల హుస్సేన్, మరియు ఉమ్మడి. కూటమి టిడిపి మండల అధ్యక్షులు ముక్కలి రమేష్, స్థానిక ఎంపిటిసి మాజీ ఎంపిటిసి సభ్యులు అంపురంగి ఈశ్వరరావు, జనసేన మండల ఉపాధ్యక్షులు బత్తుల సిద్దార్ద మార్క్, గ్రామకమిటి అధ్యక్షులు అంపురంగి, చంటిబాబు, టిడిపి మండల సీనియర్ నాయకులు అంపురంగి రాజరావు, జనసేన యూత్ నాయకులు మొట్టడం వెంకటేష్, రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, పింఛన్ పంపిణి అధికారులు హాజరు అయ్యారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## భవన నిర్మాణం కార్మిక వెల్ఫేర్ బోర్డు నిర్వహణ బాధ్యతలను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పి నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి



కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 1 ( నిజం చెపుతాం ):- భవన నిర్మాణ కార్మిక సంఘం కల్వకుర్తి జనరల్ బాడీ సమావేశం ఆ సంఘం కార్యాలయంలో జరిగినది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. శ్రీనివాసులు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు అయినా వెల్ఫేర్ బోర్డు నిధులను వివిధ శాఖలకు నిబంధనలకు విరుద్ధంగా మళ్లిస్తూ కార్మికులకు అన్యాయం చేస్తున్నారని ప్రస్తుతం ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి 6,30,000/- సహజమరనానికి 1,30,000/- పెండ్లికానుకలు 30 వేలు ప్రసూతి కానుకలు 30 వేలు ఇస్తున్న వాటిని రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు 25 లక్షల మంది ఉంటే ఇన్సూరెన్స్ కార్డులు రెన్యువల్ చేసుకున్నవారు కేవలం 15 లక్షల మంది మాత్రమే ఉన్నారని కార్మికులందరికీ ప్రభుత్వమే అవగాహన కల్పించి అందులో నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇప్పటికే భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు లో ఉన్న డబ్బులను సివిల్ సప్లైకి 1005 కోట్లు సిఎస్సి వైద్య పరీక్షల కోసం 300 కోట్లు బీసీ సబ్ ప్లాన్ కోసం 500 కొట్లు ఐటిఐ పేరుతో 325 కోట్లు ఆయుష్మాన్ భారత్ పేరుతో 92 కోట్లు ఇలా 2222 కోట్లు నిబంధనలకు విరుద్ధంగా దారి మళ్లించారని ఇంకా ఈ నిర్వహనా బాధ్యతలను టెండర్ల ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పితే కార్మికులకు తీవ్రంగా నష్టం కలుగుతుందని అన్నారు. 1996 భావన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం నిబంధనల ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని కార్మిక సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు చేసి పటిష్టంగా అమలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు యాదయ్య, ప్రభాకర్, రాజు, దర్శన్ రెడ్డి ,వెంకటయ్య, జంగయ్య, కృష్ణ, బాలముల్లయ్య, రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో అత్యవసర శాస్త్ర చికిత్స తో పాటు ఆధునిక శాస్త్ర చికిత్స గదిని ఏర్పాటు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 1 (నిజం చెబుతాం)ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని సదుపాయాలతో పూర్తి అయిన పోషక పునరావాస కేంద్రం జిల్లాలోని స్యామ్ మ్యామ్ పిల్లల ఆరోగ్య పరిరక్షణకు సద్వినియోగం చేసుకోవాలి ఆసుపత్రిలో అత్యవసర శస్త్ర చికిత్సల తో పాటు వైద్య విద్యార్థుల శిక్షణకు ఉపయోగ పడేవిధంగా అత్యాధునిక పరికరాలతో ఆధునిక శస్త్ర చికిత్స గదిని ఏర్పాటు చేయాలి. నర్సింగాయ పల్లి వద్ద ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వసతులు, వైద్య సిబ్బందితో పోషక పునరావాస కేంద్రం (ఎన్ ఆర్ సి) ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో ఎత్తుకు తగ్గ బరువు, వయసుకి తగ్గ ఎదుగుదల లేని పిల్లలకు ఉచిత వైద్య సేవలు పొందాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. 5 పడకల వసతితో అన్ని మౌలిక వసతులతో ఏర్పాటుచేసిన ఎన్.ఆర్.సి కేంద్రంలో చిన్న పిల్లలు ఎత్తుకు తగ్గ బరువు లేకపోవడం, వయసుకు తగ్గ ఎదుగుదల లేకపోవడం, రక్త హీనత వంటి రుగ్మతలతో బాధపడుతున్న పిల్లలను ఎన్.ఆర్.సి సెంటరులో చేర్చి పిల్లలకు ఉచితంగా పౌష్టికాహారం, నిపుణులైన వైద్యులతో వైద్య సేవలు పొందాలని సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మంగళవారం ఉదయం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రితో పాటు నర్సింగాయ పల్లి వద్ద గల మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ముందుగా స్థానిక ప్రభుత్వ వైద్యశాలను



సందర్శించిన కలెక్టర్ ఆసుపత్రిలో అవుట్ పేషంట్ విభాగం, లేబర్ వార్డు, పురుషుల వైద్య వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. వైద్యుల ద్వారా అందిస్తున్న వైద్య సేవల పై ఆరా తీశారు. అన్ని వసతులతో శస్త్ర చికిత్స ఆపరేషన్ ధియేటర్ ను సిద్ధం చేయాలని అత్యవసర సేవల కొరకు ఆసుపత్రికి వచ్చే రోగులకు శస్త్ర చికిత్సలు చేయడంతో పాటు వైద్య కళాశాల విద్యార్థుల శిక్షణకు ఉపయోగపడే విధంగా రూపొందించాలని సూచించారు. అదేవిధంగా ట్రామ కేర్



యూనిట్ సైతం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మరమ్మతు, మార్పు చేర్పులు పనులు త్వరగా పూర్తి చేయాలని టి.ఎస్.యం. ఐ.డి సి. సహాయ ఇంజనీరు శివ ను ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ రంగారావు, చిన్న పిల్లల వైద్యులు డా. చంద్రమోహన్, ఎ. ఈ. శివ, వైద్య సిబ్బంది తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

## అనూస్ అకాడమీ హై స్కూల్లో బతుకమ్మ సంబరాలు



వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 01 (నిజం చెపుతాం) వనపర్తి పట్టణ కేంద్రంలో అనూస్ అకాడమీ హైస్కూల్లో కరస్పాండెంట్ అరుణ రెడ్డి, వైస్ చైర్మన్ స్వాతి రెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ రకాల పూలతో బతుకమ్మలు ఏర్పాటు చేసి సంప్రదాయ ప్రకారంగా పూజలు నిర్వహించి,ఆపై బతుకమ్మ చుట్టూ ఆడపిల్లలు, టీచర్స్ బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు.

# వయో వృద్ధులకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదు

### - జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.

వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 01 (నిజం చెపుతాం)మంగళవారం ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వయో వృద్ధుల దినోత్సవం కార్యక్రమానికి కలక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25 నుండి వయో వృద్ధుల వారోత్సవాలు ఘనంగా జరిగాయి. మొదటి రోజు కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించిన 26వ తేదీన ఆర్డీఓ కార్యాలయంలో వయో వృద్ధుల హక్కుల పై అవగాహన కార్యక్రమం చేపట్టారు.27న మారథాన్ వాక్, 28 న ఆర్డీఓ కార్యాలయంలో సర్పంచులు, వయో వృద్ధులకు వారికి ఉన్న హక్కులు చట్టాల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.30 వ తేదీన అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పెద్దలను గౌరవించే సంస్కార కార్యక్రమం తో పాటు ఈ వారం రోజుల్లో చేస్, వయో వృద్ధులకు చేస్, క్యారం బోర్డు వంటి ఆటల్లో పోటీలు నిర్వహించారు. ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం కార్యక్రమం సందర్భంగా కలక్టర్ అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా యంత్రాంగం వృద్ధులకు అండగా ఉంటుందని, పిల్లలకు సంరక్షణ బాధ్యతలు తీసుకోకుంటే ఆర్డీఓ ద్వారా వారి భూమిని తిరిగి తీసుకొని వృద్ధులకు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందన్నారు. వయో వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక చట్టాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వం ద్వారా వృద్ధాప్య పింఛను ఇవ్వడం జరుగుతుందని, పెన్షన్ దారుడు అయిన భర్త లేక భార్య మరణిస్తే వెంటనే తన పెన్షన్ ను భార్యకు గాని భర్తకు గాని వెంటనే బదిలీ చేసి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. బ్యాంకుల్లో వయో వృద్ధులకు ఫిక్స్ డ్ డిపాజిట్, ఇతర సేవింగ్ పాలసీలు ఉంటాయని వాటిని తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉదయాన్నే నడక వ్యాయామం చేయడం, సంతోషంగా ఉండి ఆరోగ్యం కాపాడుకోవాలని, ఆయుష్ మందులు వాడటం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం సమాజంలో సామాజిక సేవలు అందిస్తున్న వయో వృద్ధులకు శాలువాలతో సన్మానం చేశారు. చేస్, క్యారమ్ బోర్డులో గెలుపొందిన విజేతలకు ప్రశంసాపత్రం,జ్ఞాపికలు అందజేశారు. సామాజిక సేవలకు గుర్తింపుగా పి.నరసింహా గౌడ్, వి. సలేశ్వరం , కే.నాగన్న,జి.రాములు, బి. లచ్చన్న, సింగమలాలు, బి. రామిరెడ్డి, జి. చంద్రయ్య, రాంభూపాల్ శెట్టి, బాలయ్య, కమలమ్మ, యం. సుజాత,



ప్రభాకర్ శెట్టి, యం. రామిరెడ్డి, యం. సూర్యనారాయణ, వేణాచారి, హమీద్ సన్మాన గ్రహీతల్లో ఉన్నారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ, జడ్పి సి. ఈ. ఒ యాదయ్య, డిప్యూటీ సి. ఈ. ఒ రామ మహేశ్వర్ రెడ్డి, ఎస్సి అభివృద్ధి సంక్షేమ శాఖ అధికారి నుషిత, మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు, రిటైర్డు ఉద్యోగులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

### - జనహృదయనేత పల్లెమోని యాదయ్య జన్మదినం సందర్భంగా



వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 01 (నిజం చెపుతాం)పాలమూరు జిల్లా హన్వాడ మండల కేంద్రానికి చెందిన పల్లెమోని యాదయ్య ముదిరాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా రెడ్ క్రాస్ లో రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ గారు, మరియు యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు మాట్లాడుతూ పల్లెమోని యాదయ్య జన్మదిన సందర్భంగా యువకులు రక్తదానం చేయడం చాలా గొప్ప విషయమని అభినందించడంతో పాటు రక్తదానం మహాదానం ఆరోగ్యవంతమైన యువతీ యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని తెలియజేశారు. ఎందుకంటే ప్రతిరోజు ఎంతోమంది తలసీమియా, డయాలసిస్, డెంగ్యూ జ్వరం, గర్భిణీ స్త్రీలకు, మరియు ఆపరేషన్ కారణాల చేత ఒక నిండు ప్రాణాలు కాపాడడానికి రక్తం చాలా అవసరం కాబట్టి ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజ్ గారు, యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, బాబుల్ రెడ్డి గారు,శివ ముదిరాజ్,నరేష్, నరసింహులు,హన్మంత్, మన్నెం, శేఖర్, నరేష్ పాల్గొన్నారు

# మీరు చేసిన అభివృద్ధితో మీరు రండి...

### - అభివృద్ధి పేరు మీద మీరు చేసిన అక్రమాల చిట్టాతో మేమస్థం:
### - యూత్ కాంగ్రెస్ నాయకుడు మునిగేలా రాజు:
### - సమయం, స్థలం పిక్స్ చేయండి..బహిరంగ చర్చకు సిద్ధమంటూ బీఆర్ఎస్ నేతలకు సవాల్:
### - కేకే మహేందర్ రెడ్డి నీ విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నేతలకు లేదంటూ పైర్:

తంగళ్లపల్లి అక్టోబర్ 1 (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు మునిగేలా రాజు మాట్లాడుతూ, అధికారం కోల్పోయి మాతి భ్రమించి మాట్లాడుతున్నారు, నాలుగు సార్లు గెలిచినా కేటీఆర్ తన బాధ్యతను మరిచి ప్రవర్తిస్తే, ఎన్నికల్లో ఓడిన ప్రజల మధ్యలో ఉంటూ కేటీఆర్ కు బాధ్యతలు గుర్తు చేసిన వ్యక్తి కేకే మహేందర్ రెడ్డి అని, కేకే కు ఓట్లేసి కడుపులో పెట్టుకున్న ప్రజలకు అండగా ఉండాలని ప్రభుత్వ అధికారులను సమన్వయం చేస్తూ పని చేస్తున్న నేత కేకే మహేందర్ రెడ్డి, ప్రజల్లో కష్ట సుఖాల్లో పాలు పంచుకునీ సిరిసిల్ల అభివృద్ధికి పాటు పడుతున్న కేకే మహేందర్ రెడ్డి పై అవాకులు చెవాకులు పేలితే సహించేది లేదని, అధికారం కోల్పోయి దోచుకోడానికి వీలు లేకుండా పోయిందని బీఆర్ఎస్ నేతలకు నిద్ర పడుతలేద ని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే ఎలక్షలో గెలిచినం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా సత్తా చాటుతామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కేటీఆర్ మోచేతి నీళ్లు తాగి నిన్నటి రోజు మాట్లాడిన బీఆర్ఎస్ నాయకులకు ప్రజలు సరైన బుద్ధి చెప్పడం ఖాయం గతంలో మీ ఆస్తులన్నీ ఇప్పుడు మీ



ఆస్తులన్నీ ప్రజలందరికి తెలుసు మట్టి, ఇసుక దందాలు చేస్తూ సహజ సంపదను దోచుకొని ఎలా ఎదిగారో సిరిసిల్ల ప్రజలకు తెలుసని, కేకే మహేందర్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు మీకు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలు



(నిజం చెబుతాం) గోపాల్పేట్ మండల రిపోర్టర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు నిర్వహించారు బతుకమ్మ సంబరాల్లో విద్యార్థినీలు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మ ఆడి అందరిని ఆకట్టుకోవడం జరిగింది కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మ గారు ఉపాధ్యాయులు కె భాస్కర్ గారు మరియు అశ్విని లక్ష్మి కళ్యాణి ఉపాధ్యాయురాలు అంగన్వాడీ టీచర్ చంద్రకళ గారు తదితరులు పాల్గొన్నారు.

## సెలెస్టియల్ హైస్కూల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు



సిరిసిల్ల, అక్టోబర్ 1(నిజం చెపుతాం ) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని స్థానిక అశోక్ నగర్ లోనీ సెలెస్టియల్ హై స్కూల్లో మంగళవారం రోజున కరస్పాండెంట్ బుర్ర రాధకృష్ణ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎంతో భక్తి శ్రద్ధలతో తంగేడు పువ్వు, గునుక పువ్వు, గన్నేరు పువ్వు, పట్టుకుచ్చుల పువ్వు, మొదలైన రకరకాల రంగురంగుల పూలు తెచ్చి భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను పేర్చి పాఠశాలన ఆవరణలో రకరకాల పాటలపై నృత్యాలుచేశారు, కోలాటాలు ఆడారు. నిలువెత్తు సుమారు ఏడు పీట్ల బతుకమ్మ ను పేర్చి వాహనంపై పెట్టి,సెలెస్టియల్ పాఠశాల నుండి ఊరేగింపు శోభాయమానంగా బయలుదేరి నేతన్న విగ్రహం మీదుగా ప్రారంభమై అంబేద్కర్ చౌక్, గాంధీచౌక్ నుండి మానేరు తీరానికి చేరి బతుకమ్మలన్నింటిని నిమజ్జనం చేశారు. సుమారు 200 మంది విద్యార్థిని, విద్యార్థులు దారి పొడవునా బతుకమ్మ పాటలపై నృత్యాలు చేస్తూ, కోలాటం ఆడుతూ మానేరు తీరానికి చేరి సుమారు 100 బతుకమ్మ మానేరులో నిమజ్జనం చేశారు. అనంతరము మానేరు తీరంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రాధాకృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ బుర్ర భువన, వైస్ ప్రిన్సిపాల్ మచ్చ ఇందిర, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాలల ఐక్యవేదిక తాడూరు గ్రామ శాఖ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 1 (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా మాలల ఐక్యవేదిక కన్వీనర్ తుంగ శివరాజ్, కో కన్వీనర్లు నాలుక సత్యం, బూర యాదగిరి, బొల్లం గణేష్, రోడ్డ రామచంద్రం జిల్లా సభ్యులు బిజిగా కిష్టయ్య, మండల అధ్యక్షులు మీసా ప్రేమ్ సాగర్, మీసా సుధీర్, లింగం, ప్రవీణ్ ల ఆధ్వర్యంలో తాడూరు గ్రామ శాఖ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా అచ్చ దేవరాజ్, సారుగు లక్ష్మణ్, రెడ్డి మల్ల సత్యం, మీసా అంజయ్య, బత్తుల సుధాకర్, రెడ్డి మల్ల కిరణ్ తేజ, రెడ్డి మల్ల కొండయ్య, బత్తుల రాజయ్య, మీసా చైతన్య, ఎర్రోళ్ల సతీష్ లను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. దీనికి సహకరించిన తాడూరు మాల సంఘ సభ్యులందరికీ నూతనంగా ఎన్నికైన సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు...

రామగుండం అక్టోబర్ 1, (నిజం చెపుతాం).నుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలుసాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్,ఐపీఎస్,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం,అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని,మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు,ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ నిషేధాజ్ఞలు 01-10-2024 నుండి 01-11-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు.పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.(భారతీయ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు. డీజే,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల,పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు.చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా,శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు.వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ,ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు.ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు.ఈ నిషేధాజ్ఞలు 01-10-2024 నుండి 01-11-2024 వరకు కొనసాగుతాయని తెలిపారు.పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు.(భారతీయ న్యాయ సంహిత) బి.ఎన్.ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం,1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.

## లోక్ అదాలత్ లో 6,903 వేల కేసుల పరిష్కారం



రామగుండం అక్టోబర్ 1, (నిజం చెపుతాంరామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ నమోదైన 66 కేసులలో 17,01,816 నగదు రిఫండ్రజీ మార్గాన కేసులను పరిష్కరించడానికి సెప్టెంబరు 28వ తేదీన నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్,(ఐజి) ఆదేశాలు, సూచనల ప్రకారం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు రాజీ మార్గమే రాజమార్గంగా కేసుల పరిష్కారానికి పోలీస్ అధికారులు,సిబ్బంది పకడ్బందీగా వ్యవహరించి 15 రోజుల నుండి కేసులలో ఉన్న నిందితులు, కక్షిదారులకు సమాచారం అందించి వారికి అవగాహనా కల్పించి లోక్ అదాలత్ లో రామగుండం కమిషనరేట్ పరిధిలో 6903 కేసులు పరిష్కరించడంలో చక్కగా వ్యవహరించిన పోలీస్ అధికారులను,సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్, ప్రత్యేక అభినందనలు తెలిపారు. జాతీయ మెగా లోక్-అదాలత్ లో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 61 సైబర్ క్రైమ్ కేసులలో మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో నమోదైన 5 కేసులలో కలిపి మొత్తం 66 కేసులలో 17,01,816 నగదు బాధితులకు ఇప్పించేందుకు గౌరవ కోర్ట్ ఆర్డర్ కాపీలను సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు పంపించడం జరిగింది అని సీపి తెలిపారులోక్ అదాలత్ పరిష్కరించబడిన కేసుల వారీగా వివరాలు ఎఫ్ ఐ ఆర్ కేసుల సంఖ్య (కాంపౌండబుల్) పరిష్కరించబ%ఎ%డింది - 952 నెంబర్ ఆఫ్ ఫైర్ కేసెస్ (కంపోనే టేబుల్ డిస్పొసిడ్) -952 విపత్తు నిర్వహణ చట్టం కేసుల సంఖ్య (ఈ-పెట్టీ కేసులు మాత్రమే) - 230 నెంబర్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ కేసెస్ (ఓన్లీ ఈ పెట్టి కేసెస్) - 230 ఇ-పెట్టీ కేసుల సంఖ్య (విపత్తు నిర్వహణ చట్టం కేసులు మినహా)- 2609 నెంబర్ ఆఫ్ ఈ పెట్టి కేసెస్ (ఎక్స్లూడింగ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ కేసెస్) - 2609 ఎం.వి చట్టం కేసుల సంఖ్య (డ్రంకెన్ డ్రైవింగ్ కేసులతో సహా)- 3112 నెంబర్ ఆఫ్ ఎం బవీ యాక్ట్ కేసెస్ (ఇంక్లూడింగ్ డ్రంక్ అండ్ డ్రైవింగ్ కేసెస్ ) -3112 28 సెప్టెంబర్ 2024 రోజున మొత్తం డిస్పోజల్ అయినా కేసులు-6903 కేసులు.

## బతుకమ్మ సంబరాలు



**- ప్రిన్సిపాల్ పి.అపర్ణ**

వరంగల్ ప్రతినిధి అక్టోబర్ 1 నిజం చెప్పుతాము వరంగల్ పర్వతగిరి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల యందు బతుకమ్మ సంబరాలు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పేరెంట్స్ మంగళవారం రోజు బతుకమ్మ ముందస్తు సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణ మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ ప్రజల సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని ప్రకృతిని ఆదరించే పండుగ అని అన్నారు. మహిళలు మాత్రమే జరుపుకునే ఈ మహోత్సవాన్ని వెయ్యి సంవత్సరాల పూర్వం నుంచి తెలంగాణ ప్రజలు జరుపుకుంటున్నారని తీరక పూలతో బతుకమ్మను పేర్చి ఆ బతుకమ్మను సాక్షాత్తు గౌరీ దేవిగా భావించి భక్తి శ్రద్ధలతో మహిళలు పిల్లలు తొమ్మిది రోజులు ఎంతో ఆనందంతో పాటలు పాడుతూ దృశ్యాలు చేస్తూ బతుకమ్మను పూరిస్తారని అన్నారు ఈ ప్రాచీన పండగను సాంప్రదాయాలలో భావితరాలకు తెలియజేయాలని ఉద్దేశంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నాను అన్నారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్కొని వచ్చి వాటిని ఒక్కోచోట పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ చప్పట్లు కులాలతో పాటలు పాడుతూ ఆడుతూ చేస్తున్న నృత్యాలు చూపరులను ఎంతోగానో ఆకర్షిస్తాయి అన్నారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ జ్యోత్స్నా అండ్ స్వాతి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు

## కల్లుగీత కార్మిక సోదరులకు అండగా నిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం..



రామగుండం అక్టోబర్ 1, (నిజం చెపుతాం). గౌడ సోదరుల సంక్షేమం కోసమే కాటమయ్య రక్షణ కవచం.కల్లుగీత కార్మిక సోదరులకు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అండంగా ఉంటారు. ఎమ్మెల్యే,సతీమణి మనాలి ఠాగూర్ అన్నారు.గౌడ కులస్తుల శిక్షణ తరగతులను ప్రారంభించిన మనాలి ఠాగూర్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడన్నల కోసం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న కాటమయ్య సేఫ్టీ కిట్లతో,పాలకుర్తి మండల కేంద్రంలో మంగళవారం రోజున గౌడన్నలకు తాటి చెట్టు ఎక్కే శిక్షణ తరగతులను ఎక్సైజ్ శాఖ అధికారులతో,స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన మనాలి ఠాగూర్. అనంతరం తాటి చెట్టును సేఫ్టీ కిట్టు ద్వారా..ఎలా పైకి ఎక్కవచ్చునో ప్రభుత్వం నుండి వచ్చిన ట్రైనర్ ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్ తో కలిసి గౌడన్న లకు వివరించారు. ఈ సందర్భంగా మనాలి ఠాగూర్ మాట్లాడుతూ...గౌడన్నలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తోపాటు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అండగా ఉంటారని అన్నారు. కాటమయ్య రక్షణ కవచం తాటి చెట్లు,ఎక్కడం కోసం సేఫ్టీగా ఉన్నాయని గౌడ సోదరులు శిక్షణ తీసుకొని చెట్లు ఎక్కాలని సూచించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి,తెలంగాణ రాష్ట్రంలోని గౌడన్నల కోసం చక్కటి ఆలోచనతో కాటమయ్య కిట్లను అందిస్తున్నందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.గౌడన్నల కోసం తాటి చెట్లు ఎక్కే పరికరాలను పలు రాష్ట్రాల్లో అధ్యయనం చేసి,ఉన్న పరికరాలను వాటి విధివిధానాలను గౌడన్నల కోసం కాటమయ్య రక్షణ కవచం ఏర్పాటుకు సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.గీత వృత్తిని నమ్ముకొని తాటి చెట్లు ఎక్కుతూ..చెట్టు పైననే ప్రాణాలు కోల్పోతున్న గౌడన్నల కోసం,ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాలను అందించి టెక్నికల్ కిట్టు ద్వారా ప్రాణాలు కోల్పోకుండా ఉండటం జరుగుతుందని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం గౌడన్నల అభివృద్ధి కోసం ముందు చూపుతో ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సోదరులు,ఎక్సేస్ శాఖ వారు,సంబంధిత అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,గ్రామ అధ్యక్షులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలి

**- ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి.**
**- రెండు పడక గదులు పంపిణీ చేయాలి.**
**- కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.**
**- వీడియో కాన్ఫరెన్స్లో రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**
**- హాజరైన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్01,( నిజం న్యూస్)ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం వివరాలు పక్కాగా సేకరించాలని ఆయా జిల్లా కలెక్టర్లను రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఆదేశించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు, ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, రెండు పడక గదులు, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లతో మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం నిర్వహించగా, జిల్లా నుంచి అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, లతో కలిసి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్హాజరయ్యారు.ఈ నెల 3వ తేదీ నుంచి ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం పైలట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలోని ఒక మున్సిపల్, గ్రామంలో కుటుంబాల వివరాలు ఇంటింటికీ తిరిగి సేకరించాలని, దీనికి నోడల్ ఆఫీసర్ ను నియమించాలని సూచించారు. సర్వే సందర్భంగా ఆయా కుటుంబాల్లో పుట్టిన, మరణించిన వారి వివరాలు తీసుకొని ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ నెల 8 వ తేదీ వరకు ఇది పూర్తి చేయాలని, 9 వ తేదీ స్క్రూటినీ ఉంటుందని, 10 వ తేదీన రిపోర్ట్ సబ్మిషన్ ఉంటుందని తెలిపారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా మిగితా సర్వే పనులపై ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.అనంతరం ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు ఏ ఏ జిల్లాలో ఎన్ని ఉన్నాయి? ఎన్ని పూర్తిచేశారోఅడిగితెలుసుకున్నారు. ఆయా దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిష్కరించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని రెండు పడక గదులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయో వివరాలు తెలుసుకున్నారు. ఇంకా ఏమైనా పనులు చేయాల్సి ఉంటే వెంటనే పూర్తి చేసి, త్వరలో పంపిణీ చేసేందుకు సిద్ధం చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 అదనంగా అందజేయనుందని తెలిపారు. సన్న, దొడ్డు వడ్ల సేకరణకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సన్న వడ్ల లో దొడ్డు వడ్లు కలవకుండా చూసుకోవాలని, వ్యవసాయ అధికారి పరిశీలించిన తర్వాత వాటిని పంపాలని పేర్కొన్నారు. రైతులకు ఏ ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి, సీఎస్ ఆదేశించారు. ఈ సమావేశం లో తొర్రూరు,మహబూబాబాద్ ఆర్డీవోలు నరసింహారావు, అలివేలు , ఏడిఎస్ఎల్ఆర్ నరసింహ మూర్తి , జెడ్పిసిఓ నర్మద, డిపిఓ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు శాంత కుమార్, వెంకటేశ్వర్లు, నరేష్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి కృష్ణవేణి, డీటీసీపీఓ తదితరులు పాల్గొన్నారు.

## డఫోడిల్స్ పాఠశాలలో సందడిగా బతుకమ్మ వేడుకలు

**- డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్**
**- డఫోడిల్స్ పాఠశాల లో సందడిగా బతుకమ్మ వేడుకలు**
**- ఆటపాటలతో ఆకట్టుకున్న చిన్నారులు**
**- విద్యార్థులకు సాంప్రదాయ పద్ధతులపై అవగాహన**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ అక్టోబర్ 1(నిజం న్యూస్ )దేవుళ్లను పూలతో పూజిస్తే.. ఆ పూలనూ పూజించే సంస్కృతి తెలంగాణ ప్రత్యేకం అని డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ అన్నారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా భావించే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మంగళవారం నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్.సి పాఠశాలలో ముందస్తుగా పూలపండుగను సంబురంగా ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో చివరి రోజు పాఠశాలల కరస్పాండెంట్ చింతల నరెందర్ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీరొక్క పూలతో రకరకాల ఆకృతులతో బతుకమ్మలను పేర్చి విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల వద్ద బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడి పాడారు. పాఠశాలలో ఆవరణాలన్నీ పూలపండుగతో సందడి నెలకొంది.ఈ సందర్భంగా కరస్పాండెంట్ చింతల నరెందర్ మాట్లాడుతూ..పండుగలు మత సామరస్యానికి ప్రతీకలని, ఐక్యతకు నిదర్శనమని అన్నారు. సహజ సిద్ధంగా దొరికే రంగురంగుల పూలతో బతుకమ్మను నిర్వహిస్తారని అన్నారు. అనంతరం బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు సాంప్రదాయ పద్ధతులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు సమర్ధ వంతంగా నిర్వహించాము

**- డాక్టర్, జి మురళీధర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్01,( నిజం న్యూస్).ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యాధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ మాట్లాడుతూ,వైద్యాధికారులువైద్య సిబ్బంది కలిసికట్టుగా పనిచేయడం వల్ల వరద ప్రభావిత ప్రాంతాలలో నిర్వహించిన మెడికల్ క్యాంపులు సమర్థవంతంగా నిర్వహించి సీజనల్ వ్యాధులను అదుపులో ఉంచగలిగామని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు ప్రతి నెల క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షా సమావేశాలు నిర్వహించి అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలును సమీక్షించాలని, ఏ ఉప కేంద్రంలో గాని ఆరోగ్య కార్యక్రమాల అమలులో వెనుకబడినట్లయితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు, మాతా శిశు సంరక్షణ కార్యక్రమ అమలులో గర్భిణీ స్త్రీల నమోదును 100% పూర్తి చేయాలని, ఎవరైనా గర్భిణీ స్త్రీ కి రక్తహీనతను గుర్తించిన ఎడల ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ మాత్రలను ప్రమి%శీ%గించాలని, మొదటిసారిగా గర్భం దాల్చిన గర్భిణీ స్త్రీలను సహజ ప్రసవం కోసం అవగాహన కల్పించాలని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో వారికి తగినసూచనలువ్యాయామాలను నేర్పించాలని, సిజేరియన్ ప్రసవాల వల్ల కలిగే నష్టాలను వివరించాలని ఆయన తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల అమలులో 100% పూర్తి చేయాలని, అసంక్రమిత వ్యాధుల నివారణలో భాగంగా క్షేత్రస్థాయిలోరక్తపోటు,డయాబెటిస్ ఉన్న రోగులను గుర్తించి వారికి పూర్తి చికిత్సను అందించాలని ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స తీసుకుంటున్న వారిని గుర్తించి వారిని ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన పేర్కొన్నారు, కీటక జనిత వ్యాధులైన డెంగ్యూ మలేరియా,చికెన్ గునియా,ఎక్కడైనా నమోదైనట్లయితే దానికి సంబంధించిన పూర్తి చికిత్సను అందించి నివారణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు క్షయ వ్యాధి నియంత్రణ లో భాగంగా రెండు వారాలకు పైన దగ్గుతో బాధపడుతున్న వ్యక్తులకు తెమడ పరీక్షలు చేయాలని , ఒకవేళ పాజిటివ్గా నిర్ధారణ అయితే వారికి పూర్తి చికిత్స అందించాలని పేర్కొన్నారు.ఇట్టి సమీక్షా సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ లక్ష్మీనారాయణ డాక్టర్ శ్రవణ్ కుమార్, జిల్లా ఉపమాస మీడియా అధికారి ప్రసాద్,వైద్యాధికారులు,ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు గీత, సబ్ యూనిట్ అధికారులురామకృష్ణ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ మున్సిపాలిటీ జనరల్ బాడీ సమావేశం

**- పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్01,( నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో లోకల్ బాడీ మీటింగ్ లో పాల్గొన్న మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్. మున్సిపల్ కార్యాలయం విధివిధానాలు, అస్తవ్యస్తమైన పరిణామాలు, అధికారులు మారాలి. లేదు అంటే మాత్రం చర్యలు వేరే విధంగా ఉంటాయన్నారు, వారివైఖరిమార్చుకోవాలన్నారు, పత్తిపాక కు వెళ్లే రోడ్డును త్వరత గదిలోనే పూర్తి చేయండి అధికారులు సమన్వయంతో పని చేయండి ఒకరి ఇద్దరి కోసం ప్రజలను వారి ప్రయాణాన్ని ఇబ్బందులకు గురిచెయ్యడం సరికాదు.ఇంట్లో కూర్చోని అధికారలు పని చేయవద్దు, అలానే చేస్తామంటే మాత్రం వారిని, పర్మినెంట్ గా ఇంట్లోనే కూర్చునే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.పట్టణంలో కరెంటు సమస్య పట్ల ట్రాన్స్ కో అధికారులు నిర్లక్ష్యం తీరు పై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం విడకపోతే ఊరుకోను.ప్రతి పేదవాడకి ఇందిరమ్మ ఇల్లు ఇస్తా.ఇది పేదల ప్రభుత్వంప్రతి పేదవాడకి ఇందిరమ్మ ఇల్లు ఇస్తానియోజకవర్గంలో 3500 ఇల్లు వస్తాయి అర్హులైన ప్రతి నిరుపేద వాడికి ఇందిరమ్మ ఇల్లులు ఇచ్చే బాధ్యత నాది,అర్ధరాత్రి కూడ కరెంటు విషయంలో నాకు ఫోన్ లు వస్తున్నాయి, కరెంటు అధికారులు ఆదమరిస్తే మాత్రం వారి పైన వేటు తప్పదు ఫోన్లకు స్పందించని కిందిస్థాయి అధికారులను తక్షణమే సస్పెండ్ చేయండి, కరెంట్ అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చిన బద్నాం చేసిన సహించనని హెచ్చరించారు.ఆధికారులు ఎవరు కూడ ప్రభుత్వాన్ని బద్నాం చేయవద్దు, అధికారులకు ప్రాధాన్యత గౌరవిస్తున్నామని దానిని చనువుగా తీసుకొని విధులకు రాకుండా ప్రజల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు ఉంటాయి, కచ్చితంగా వారి పైన సస్పెన్షన్ వేటువేసి తీరుతానన్నారు, అధికారులు ఏమైతుందో లే అని ఆలోచిస్తే మాత్రం వారిని విధుల నుండి బహిష్కరించడం తథ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో, కౌన్సిలర్లు చైర్మన్ ,వైస్ చైర్మన్ ,ఫ్లోర్ లీడర్లు, మున్సిపల్ అధికారులు ఇలాగే కరెంట్ అధికారులు మిషన్ భగీరథ అధికారులు రెవెన్యూ అధికారులు కో ఆప్షన్ మేంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మనాలి ఠాకూర్




రామగుండం అక్టోబర్ 1 ( నిజం చెపుతా%శీ%) రామగుండం నియోజకవర్గం 7వ డివిజన్ పవర్ హౌస్ కాలనీ లో, స్పెక్ట్రా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మరియు 6వ డివిజన్ బాల త్రిపుర కిడ్స్ స్కూల్లో బతుకమ్మ సంబరాల్లో ముఖ్యఅతిథిగా మనాలి ఠాకూర్ పాల్గొన్నారు. రాజ్ ఠాకూర్ సేవ సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ మాట్లాడుతూ... బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక స్ఫూర్తిని సూచిస్తుంది. బతుకమ్మ తెలంగాణ సాంస్కృతిక స్ఫూర్తిని నూచిస్తుంది. బతుకమ్మ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి,తొమ్మిది రోజుల పాటు ఆటపాటలాడి,పూలను నీటిలో వదులుతారు. బతుకమ్మ సంబరాలు మన తెలుగు రాష్ట్రంలో సంప్రదాయ పద్ధతిగా మహిళలు ఉత్సాహంగా సంబరాలు జరుపుకుంటారు.ఇక్కడి స్కూల్ పిల్లలు సంప్రదాయ పద్ధతిలో వారి మధ్యలో బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. రానున్న రోజుల్లో పిల్లలు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెక్ట్రా స్కూల్ ప్రిన్సిపాల్ న్యాతని సాయి లీల, శ్యామ్,స్కూల్ ఉపాధ్యాయులు, మరియు కాంగ్రెస్ నాయకులు,కార్పొరేటర్ వెగోళపు రమాదేవి, శ్రీనివాస్,డివిజన్ అధ్యక్షుడు యం డీ నాజీముద్దీన్,కంకణాల మౌనిక రాజు,బాదం వసంత, ఆరీఫ్,సతీష్,విశాల్,వినోద్,అక్బర్,ఓదెలు,రంజిత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ గార్ల మండల నూతన కమిటీ ఎన్నిక.



గార్ల, అక్టోబర్ 1, నిజం న్యూస్:- తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ గార్ల మండల కౌన్సిల్, జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ గార్ల యందు జరిగింది. ఈ సమావేశానికి మండల పూర్వ అధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి నివేదికను గుగులోతు బాలాజీ నాయక్ సమర్పించిన అనంతరం పాత మండల కమిటీని రద్దు పరిచారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ గార్ల మండల శాఖ నూతన అధ్యక్షునిగా పాపావత్ యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ బాలాజీ నాయక్ , జిల్లా కౌన్సిలర్ గా కొండ హనుమంతు, ఉపాధ్యక్షులుగా పి వెంకట్ రెడ్డి, కవిత, కార్యదర్శులుగా సంతు, రామనాథం, రమేష్ మహిళా కార్యదర్శిలుగా రోజారాణి, తిరుప, పార్వతి, కార్యవర్గ సభ్యులుగా సామ, ప్రవీణ్ ఆడిట్ కమిటీ సభ్యులుగా వెంకటస్వామి, గౌరవ సలహాదారులుగా శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, మీరా జిల్లా కౌన్సిలర్ గా లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా కొమిరే ఉప్పలయ్య, పరిశీలకులుగా బలాష్టి రమేష్ లు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాపావత్ యాదగిరి, గుగులోత్ బాలాజీ నాయక్ లు మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుపరిచి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్లో ఉన్న డి ఏ లను వెంటనే విడుదల చేసి నూతన పిఆర్సి ని అమలు చేయాలని, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ చేయడానికి విడుదల చేసిన జీవో నెంబర్ 25 ను సవరించాలని, ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చూసి, ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడిని నియమించాలనే డిమాండ్ చేశారు.

## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా సూర స్రవంతి

చెన్నారావు పేట్ రిపోర్టర్ అక్టోబర్ 1(నిజం చెపుతాము ) సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలుగా సూర స్రవంతి నినియమిస్తూ సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు సంతోషంగా ఉందని సమాజం మహిళ శక్తిని మేల్కొలుపుతూ జరుగుతున్న అవినీతిని అంతమొందించడానికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.సముచిత స్థానం రావడానికి సహకరించిన జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు,జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు ఎలిగేండ్ల వెంకటేష్ లకు కృతజ్ఞతలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, వరంగల్ జిల్లా కన్వీనర్ విజయలత, మహేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నమిండ్ల హరీష్, అక్కెల్లి పవన్ కళ్యాణ్, అక్కెల్లి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## మహిళా కాంగ్రెస్ సభ్యత్వం లో పాల్గొన్న మండల అధ్యక్షురాలు బండి పద్మ



చెన్నారావు పేట్ రిపోర్టర్ అక్టోబర్ 1(నిజం చెపుతాము) చెన్నారావుపేటమహిళ ల అభి వృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యం అవుతుందని చెన్నారావుపేట మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు బండి పద్మ అన్నారు.ఈ రోజు అనగా ఆదివారం నాడు మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.చెన్నారావుపేటమండల కేంద్రంలో మహిళ కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బండి పద్మ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మాజీ ఎంపీటీసీ ధోని కమలమ్మ సీనియర్ నాయకులు బాధవత్ వీరు అక్కల్ చెడ గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లావుడ్యా వెంకన్న చెక్క రమ హంస మల్లికంబ రేణుక సునీత రాధిక తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా కోరల్లో చెరువులు కుంటలు కనుమరుగు

- పొట్లపాటి చెరువు శిఖంలో ఫెన్సింగ్ ఏర్పాటు.
- పాత చెరువు, రంగరాజుల కుంటల శిఖం లేవలింగ్.
- తూ.., తూ.., మంత్రంగా సర్వే చేసిన రెవిన్యూ అధికారులు.
- పట్టించుకోని ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు.
- విస్తీర్ణం తగ్గిన చెరువులు, కుంటలు.
- ఇటీవల కురిసిన వర్షానికి ఇండ్లలోకి చేరిన వరద.
- ఒక్కరిద్దరూ చేసిన కబ్జాలకు నష్టపోతున్న గ్రామ ప్రజలు.
- జీవనం కోల్పోతున్న మత్స్యకారులు.






కురవి,నిజంచెపుతాం,అక్టోబర్, 01: మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో ఒకప్పుడు గొలుసు కట్టు చెరువులు, కంటలతో పంట పొలాలు పచ్చగా కన్పించేవి. నేడు చెరువు, కుంటల శిఖాలు కబ్జాలకు గురై విస్తీర్ణం తగ్గి చెరువులు, కుంటలు కనుమరుగై నీరు నిలిచే పరిస్థితి లేకుండా చేశారంటూ స్థానికులు మండి పడుతున్నారు. పూర్వం నుంచి ఎన్ని భారీ వర్షాలు వచ్చిన గ్రామ నివాసం ఉండే ఇండ్లలోకి నీళ్ల వరద వచ్చినట్లు లేదని, గ్రామ పక్కనే ఉన్న పొట్లపాటి చెరువు శిఖం కబ్జాకు గురికావడం కారణంగా ఇటీవల కురుసిన భారీ వర్షానికి చెరువు వరద నీరు ఇండ్లలోకి చేరిందని గ్రామస్తులు వాపోతున్నారు. చెరువులు, కుంటలు నమ్ముకొని ఉన్న మత్స్యకారులు జీవనం కోల్పోతున్నారు. “2024 జనవరి 4న మొద్దులగూడెంలోని కబ్జా కోరల్లో పొట్లపాటి చెరువును మండల రెవిన్యూ అధికారులు స్పందించి జనవరి 8న,చెరువు కబ్జాలపై కోరడా” చూపారు. కబ్జా చేసిన ఫెన్సింగ్ తొలగించి హద్దులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.అంతటితో బాగానే ఉందని అనుకోటం పొరపాటే.ఎందుకంటే రెవిన్యూ అధికారులు తూ..,తూ మంత్రంగా హద్దులు ఏర్పాటు చేసి వదిలేశారు.అంతే కాదు ఫెన్సింగ్ పూర్తిగా తొలగించి చర్యలు మరిచారు.దీంతో ఏదావిది గా చెరువు శిఖం కబ్జా చేశారని గ్రామస్తులు బహటంగానే ఆరోపిస్తున్నారు.



### చెరువు, కుంటల పరిస్థితి...,

మొద్దులగూడెంలోని సర్వే నెం : 290 గల పాత చెరువు, సర్వే నెం 200 గల రంగరాజుల కుంట, అలాగే పొట్లపాటి చెరువు సర్వే నెం 506 సుమారు 90 ఎకరాల్లో విస్తీర్ణంలో ఉంది. ఈ చెరువు, కుంటల ఆయకట్టుపై వందలాది ఎకరాల పంటపొలాలు అదారపడి రైతులతో పాటు మత్స్యకారులు జీవిస్తున్నారు. చెరువు, కుంటలు కబ్జాలతో కనుమరుగై నీరు నిలిచే పరిస్థితి లేకుండా చేశారంటూ స్థానికులు మండి పడుతున్నారు. కబ్జాలకు పాల్పడ్డ వారిపై ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు పట్టించుకొని చర్యలు తీసుకోవాలి. అలాంటి పనులపై దృష్టి పెట్టకుండా ఇంతకుముందు రెవిన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేశామని వ్యక్తిగత స్వార్థం కోసం అలవాటు పడి ప్రజలను, రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పాత చెరువు, రంగరాజుల కుంటా, పొట్లపాటి చెరువు చాలా వరకు కబ్జాకు గురయ్యాయి.వరదనీటి కాలువలు, శిఖం భూములు చాలా వరకు కబ్జాకు గురికావడంతో నీరు వెళ్లే మార్గం లేక దిగువనున్న పంట పోలాలు,నివాసాలు మునిగిపోతున్నాయి. పంటపొలాలు మునిగాయి.నివాసలు ముంపుకు గురైనాయి. సుమారు రూ.8 లక్షల విలువ చేసే చేపలు, వలలు కొట్టుకుపోయి మత్స్యకారులు నష్టపోవాల్సి వచ్చింది.90 ఎకరాల్లో ఉన్న గ్రామ పక్కనే ఉన్న పొట్లపాటి చెరువు 40 ఎకరాలు, రంగరాజుల కుంటా 10 ఎకరాలు, పాత చెరువు 15 ఎకరాల శిఖాలు కబ్జా చేసి మట్టితో లేవలింగ్ చేయడం వల్ల గ్రామం ముంపుకు గురవుతుందని, పంటపొలాల నష్టం జరుగుతుంది. ఇప్పటికైనా చెరువులు, కుంటలు రక్షణ బాధ్యత ఉన్న ప్రభుత్వ రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో సర్వేలు చేపట్టి కబ్జాలను అరికట్టేందుకు చర్యలు తీసుకొని గ్రామ ముంపుకు గురికాకుండా కాపాడాలని గ్రామస్థులు కోరారు.

## బలపాలలో ప్రారంబానికి నోచుకోని పల్లె దావఖానా..!

కురవి,నిజంచెపుతాం,అక్టోబర్, 01: అధికారుల నిర్లక్ష్యం..,కాంగ్రెస్ ఎమ్మెల్యే పట్టింపులేని పనితనంతో బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణం పూర్తి చేసి ఏడాది గడుస్తున్నా జిల్లా వైద్య అధికారుల నిర్లక్ష్యం కారణం వల్ల ప్రారంబానికి నోచుకోక నిరూపయోగంగా మారింది.,ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే రామచంద్రునాయక్ చోరువా తీసుకొని ప్రారంభించాలని గ్రామీణ ప్రజలు కోరుతున్నారు.గత ప్రభుత్వం పల్లె ప్రజలకు స్థానికంగా వైద్య సదుపాయాలు కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వినియోగానికి నోచుకోలేదు. అంటే మన పాలకులు, అధికారుల పనితనం కనిపిస్తుంది.నిర్మించి తయారుగా ఉన్న భవనం ప్రారంభించడం లేదంటే ఎంత నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థమౌతుంది.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,మాజీ జడ్పిటిసి అంబటి వీరభద్రంకు తెలియదా..? బలపాలలో నూతనంగా భవనం ప్రారంబానికి ఉందని, అక్కడ అస్పత్రి ఉన్న పూర్తి స్థాయిలో వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక అప్పటి ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆ ప్రభుత్వంలో దావఖానా మంజూరు చేసి భవన నిర్మాణం పూర్తి చేశారు.మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని బలపాల గ్రామంలో 24 గంటలు పని చేసే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంది. పూర్తి స్థాయిలో వైద్యం అందడంలేదని ప్రజల విజ్ఞప్తి మేరకు అదనంగా సుమారు రూ. 1. 45 కోట్ల వ్యయంతో వైద్యాన్ని పేద ప్రజలకు చెరువ చేయడం కోసం పల్లె దవఖానను ఏర్పాటు చేశారు.మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రజలకు అందుబాటులో ఉంటుంది.సీజనల్ వ్యాధులతో గ్రామాల్లో ప్రజలు బాధపడుతుంటే కనీసం అధికారులకు ఆసుపత్రి ప్రారంభించి ప్రజలు అందుబాటులోకి తేవాలనే సోయిలేదు. అధికారుల నిర్లక్ష్యం,ప్రజా ప్రతి నిధుల పట్టింపులేని తనంతో ఏడాది గడుస్తున్నా ఆ భవనం ప్రారంభానికి నోచుకోవడం లేదు. దీంతో ఈ ప్రాంత ప్రజలు పూర్తి స్థాయిలో వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు.



## విద్యార్థులు మొబైల్ ఫోన్స్‌కు దూరంగా ఉంచాలి

- విద్యార్థులకు చదువు రావాలంటే తమకు తల్లిదండ్రులు సహకరించాలి.
- విద్యార్థులను పాఠశాలకు గైర్హాజరు కాకుండా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలి.
- పదవ తరగతి విద్యార్థులు దసరా సెలవులలో సమయం వృధా చేయకుండా ఉపాధ్యాయులు ఇచ్చినటువంటి హోంవర్క్‌ను కంప్లీట్ చేయాలి.

కిషన్ నాయక్, ప్రధానోపాధ్యాయులు. ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్01,( నిజం న్యూస్)మహబూబాబాద్పట్టణంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల లో టీచర్స్ , పేరెంట్స్ డే మంగళవారం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ సమావేశంలోతల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థుల, విద్యార్థుల విద్య పాఠశాల అభివృద్ధిపై మూడు గంటలపాటు సుదీర్ఘమైన చర్చ చేసి పాఠశాల అభివృద్ధికై తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృషిచేయాలనినిర్ణయించారు.ఈసమావేశమును ఉద్దేశించి పాఠశాల హెచ్ఎం కిషన్ నాయక్ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువు రావాలంటే తమకు తల్లిదండ్రులు సహకరించాలని విద్యార్థులను పాఠశాలకు గైర్హాజరు కాకుండా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులు ఇంటికి వచ్చిన తర్వాత మొబైల్ ఫోన్స్ దూరంగా ఉంచాలని సూచించారు, పదవ తరగతి విద్యార్థులు దసరా సెలవులలో సమయం వృధా చేయకుండా ఉపాధ్యాయులు ఇచ్చినటువంటి హోమ్ వర్క్ ను చేసి ఎలాంటి పెండింగ్ వరకు ఉంచకుండా కంప్లీట్ చేయగలరని సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులతో తమ తమ ఇంటికి క్షేమంగా చేరుకోవాలని కోరారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా సెలవులను ఈనెల రెండో తారీకు నుండి 14 వ తారీకు వరకు సెలవులు ప్రకటించగా విద్యార్థులంతా దసరా పండుగను జరుపుకొని 15వ తారీఖున పాఠశాలకు విధిగా చేరుకోవాలని తల్లిదండ్రులకు విద్యార్థులకు సూచించడం జరిగింది, విద్యార్థులకు ఈనెల 21 నుండి ఎస్ఏ వన్ పరీక్షలు ఉన్నాయి కావున తల్లిదండ్రులు విద్యార్థులను తప్పకుండా రీఓపెన్ 15వ తారీకు రోజున తప్పకుండా పాఠశాలకు తీసుకొని రాగలరని తల్లిదండ్రులకు పాఠశాలహెచ్ఎంసూచించారుపాఠశాలలో విద్యా వైద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని విద్యార్థులను మాటిమాటికి ఇంటికి తీసుకెళ్లకూడదని తల్లిదండ్రులకు సూచించారు మీరు విద్యార్థులను పాఠశాలకు గైరాజరు కాకుండా చూసినట్లయితే విద్యార్థులకు చదువు పట్ల ఇంట్రెస్ట్ వస్తుందని తల్లిదండ్రులకు సూచించారు, విద్యార్థులకు గవర్నమెంట్ నుండి వచ్చే నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు రెండు జతల డ్రస్సులు ప్రతి ఆదివారం చికెన్ పౌష్టిక ఆహారాన్ని అందిస్తున్నాము. విద్యార్థులకు ప్రతి రోజు అందిస్తున్నాము, విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం నైట్ స్టడీ అవర్ డ్యూటీ ముగ్గురు టీచర్లతో నిర్వహించబడును. ఆదివారం సెలవు దినాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు మరి మిగతా విద్యార్థులకు స్టడ్ అవర్ చేయించబడును. ఇది ప్రతిరోజు చేస్తున్నటువంటి మా కార్యచరణ అని విద్యార్థుల తల్లిదండ్రులకు పేరెంట్స్ మీటింగ్ సమావేశంలో పాఠశాల హెచ్ఎం తెలియజేశారు. ఈ సమావేశంలో పాఠశాల హెచ్ఎం కిషన్ నాయక్, ఉపాధ్యాయులు రాందాస్, వీరు, దేవుల పిడి శంకర్, కిషన్, కీమా భీముడు, రాములు, భద్రాజి కృష్ణయ్య, రవీందర్, చంద్ర సింగ్, రమేష్, విజయ తదితరులు పాల్గొన్నారు.




## జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 70 మంది కంటి ఆపరేషన్లు

మంగపేట,అక్టోబర్,01(నిజం చెప్పుతాం) జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఇప్పుడు పేదలకు వరంగామారింది జంపన్న ట్రస్ట్ ప్రారంభించిన అతికొద్ది కాలంలోనే ప్రజల్లో మంచి ఆదరణ పొందుతుంది. నిరుపేదలకు తన వంతు సహకారం అందించాలన్నదే లక్ష్యంగా జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ భూక్య జంపన్న కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు ఒక పెద్ద కొడుకుల ఆలోచన చేసి హైదరాబాద్ శంకర కంటి హాస్పిటల్ సిబ్బందితోములుగు జిల్లాలోని తన ఆఫీసులో కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు కొరకు మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటుచేసి 300 మందికి ఆదివారం అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు. మొదటి విడతలో భాగంగా సోమవారం 70 మందికి హైదరాబాదులోని శంకరా కంటి హాస్పిటల్ లో ఆపరేషన్ నిర్వహించారు. భూక్య జంపన్న హైదరాబాద్ శంకర కంటి హాస్పిటల్ చేరుకొని దగ్గరుండి కంటి ఆపరేషన్ చేయించుకున్న వృద్ధుల యోగక్షేమాలు చూసుకుంటూ కంటి ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసుకుని దగ్గరుండి మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు హైదరాబాదు నుండి ములుగు చేరుకున్నారు.




కంటికి ఆపరేషన్ చేయించుకున్న వృద్ధులు,మహిళలుమాట్లాడుతూ జంపన్న అందించిన సహకారం మేము జీవితంలో ఎప్పుడు కూడా మర్చిపోలేము అని అన్నారు.ఆపరేషన్ కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా మంచి వసతి భోజనం కల్పించి ఒక కన్న కొడుకుల చూసుకున్న జంపన్న ఇంకా మాలాంటి పేదలకు సహాయం చేస్తూ ముందుకెళ్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నామని అన్నారు.

## డీఎస్సీలో ఫలితాల్లో మెరిసిన కుసుమం, లేళ్ల స్వప్నరాణి



మహాదేవపూర్ (భూపాలపల్లి) అక్టోబర్ 01 (నిజం చెపుతాం న్యూస్) తెలంగాణ డీఎస్సీ 2024 ఫలితాలు సోమవారం విడుదల అయ్యాయి. ఈ ఫలితాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంసూరారం గ్రామానికి చెందిన లేళ్ల సమ్మయ్య - బానక్కల పెద్ద కుమార్తె లేళ్ల స్వప్నరాణి, సోమవారం ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక అయ్యింది. ఏస్.ఏ హిందీ సబ్జెక్ లో 9వ ర్యాంక్ మరియు లాంగ్వేజ్ పండిట్ హిందీ సబ్జెక్ట్ లో 13 వ ర్యాంక్ సాధించి ఔరా అనిపించింది. ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఎందరో యువతకు ఆదర్శంగా నిలిచి, తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందాన్ని నింపింది.ప్రభుత్వ ఉద్యోగం సాధించిన స్వప్నరాణి నీ తల్లిదండ్రులు, మరియు గ్రామస్తులు అభినందించారు.

## బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శిగా ముంజాల రాజేందర్ గౌడ్

మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 01( నిజం న్యూస్) హైద్రాబాద్ భాగ్ లింగంపల్లి కేంద్ర కార్యాలయంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ మంగళవారం రోజున ముంజాల రాజేందర్ గౌడ్ కి బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగింది, అ బాధ్యత తో పాటుగా ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల ఇంచార్జ్ గా బాధ్యత ఇవ్వడం జరిగింది..ఈ సమావేశం లో బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి ఉద్యమ కారుడిగా తెలంగాణ జేఏసీ లో పనిచేసిన యువకుడు ఉ ఉత్సాహవంతుడు "ముంజల రాజేందర్ గౌడ్ కి రాష్ట్ర కార్యదర్శిగా అవకాశం కల్పించి బీసీల అభ్యున్నతి మరియు బీసీల రాజ్యాధికారానికై నిరంతరం కృషి చేయాలని ఆయన అన్నారు.. ఈ సమావేశంలో రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ దాసు సురేష్ అన్నగారి నాయకత్వం లో బీసీల రాజ్యం కోసంపనిచేయడం మాలాంటి యువకులకు ఉత్సహవంతమైన విషయం అని అన్నారు.. నా బహుజన జాతులు ఆర్థికంగా, సామజికంగా, రాజకీయంగా వెనుక కు నెట్టేయా బడ్డారని... నా బహుజన జాతుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని,.. చట్ట సభలాల్లో రాజకీయ రాజకీయ రిజర్వేషన్లు,.. మీ మెంతో...మాకు అంత వాటా.. అనే నేనందం తో ముందుకు పోతామణి,మా లాంటి బీసీ యువకులు రెడ్ల,వెలమల కింద పనిచేయడం మానేసి బీసీల రాజ్యం కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. దాసు సురేష్ అన్న నాయకత్వంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రామ,మండల,డివిజన్ మరియు జిల్లాల వారీగా కమిటీలు వేస్తూ రానున్న రోజులలో ప్రతి నియోజకవర్గంలో బీసీల రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేసి వరంగల్ లో భారీ బహిరగసభ ఏర్పాటు చేసి బీసీల రాజ్యాధికారం సాధించడమే మా లక్ష్యం అన్నారు.నన్ను ప్రోత్సహించిన బీసీ ఉద్యమ నాయకుడు ఊరుగొండ శివ, మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సా గౌడ్, మోకు దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంతుల రమేష్ గౌడ్, వరంగల్ మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోప గాని వెంకట్ గౌడ్, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు వల్లే శ్రీనివాస్ యాదవ్,తెలంగాణ ఉద్యమ కారుడు,తెలంగాణ కొమురన్న,జ్యోతి రావు పూలె రాష్ట్ర అధ్యక్షులు కేడలా ప్రసాద్, ఎల్ ఇండియా ఓబీసీ జాక్ జాతీయ అధ్యక్షులు సాయిని నరేందర్, రజక రాష్ట్ర అధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే,గౌడ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జెరిపోతుల వెంకన్న. గౌడ జేఏసీ మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ సమ్మెట వెంకన్న, బీసీ నాయకులు మారబోయినా వీరన్న, మోకు దెబ్బమహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిగే భద్ర సేన గౌడ్, లింగాల వీరబాద్రం గౌడ్,మద్యల శ్రీనివాస్ గౌడ్, గాడిపెల్లి శేఖర్ గౌడ్ నర్సంపేట జేఏసీ కన్వీనర్ కెల్లపు విష్ణు మూర్తి ఓయూ జేఏసీ కన్వీనర్ కోరే కుమారస్వామి, సామజిక మేధావి లొంకా అశోక్, కురుమ సంఘం జిల్లా నాయకులు కుండే ప్రభాకర్,ఖమ్మం బహుజన సభ రాష్ట్ర నాయకులు పడుకంటి రాంబాబు నన్ను ఎంతో ప్రోత్సహించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## మారుతున్న కాలానికి అనుగుణంగా సీనియర్ సిటిజన్స్ (వయో వృద్దులు) జీవన శైలీ మార్చుకోవాలి

### - వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక హెల్ప్ డెస్క్ నెంబర్ 14567.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 01, (నిజం న్యూస్)మారుతున్న కాలానికి అనుగుణంగా సీనియర్ సిటిజన్స్ (వయో వృద్ధులు) వీలుంటే తమ జీవనశైలిని మార్చుకోవాలనీ అదనపు కలెక్టర్ అన్నారు, మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా సీనియర్ సిటిజన్స్ (వయోవృద్ధులు) తమ జీవన శైలిని మార్చుకోవాలన్నారు, స్మార్ట్ ఫోన్, కంప్యూటర్, ల్యాప్టాప్, తదితర ఆన్లైన్ సేవలు వినియోగించుకుంటే తమ పని తాము చేసుకున్నట్లు ఉంటుందని వీలున్న వయోవృద్ధులు సేవలను వినియోగించుకోవాలన్నారు,ప్రతి ఒక్కరూ సీనియర్ సిటిజన్స్ లను గౌరవించాలని, వారి ద్వారానే మనందరం ప్రస్తుతం ఉన్నామని తెలిపారు, సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 1 వరకు ఈ వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని, వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన సీనియర్ సిటిజన్స్గుర్తించివారినిసన్మానించామ్మన్నారు , వారి గౌరవార్థం ప్రత్యేక ప్రతిజ్ఞచేశారు,వయోవృద్ధులకు ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే వారి సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ 14567 కు కాల్ చెయ్యాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు,తెలిపారు,ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, జడ్పీ సీఈవో నర్మద, అడిషనల్ డిఆర్డిఓ శాంతి కుమారి, సిడిపిఓలు శిరీష, కమల, విజయలక్ష్మి, ఎల్లమ్మ, లక్ష్మి, సంబధిత శాఖల సిబ్బంది చంద్ర శేఖర్, సాగంగం, తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ అక్టోబర్ 01 నిజం న్యూస్ మున్సిపాలిటీ పరిధిలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో నేడు బతుకమ్మ వేడుకలు ప్రధానోపాధ్యాయులు అనంతర రావు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు మరియు మహిళా ఉపాధ్యాయ బృందం ప్రకృతి సిద్ధమైన రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చారు. విద్యార్థులు, మహిళలు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేసి, ఆనందోత్సాహాలతో దగ్గర్లోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ కార్యదర్శి రామ్మోహన్ బయగాని , ఉపాధ్యాయులు జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, సురేష్, బాబురావు, రాజకుమారి, అనిత, సుధా, మంజు శ్రీ, పద్మ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణది



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ అక్టోబర్ 01 నిజం న్యూస్ భారత దేశంలోని అన్ని రాష్ట్రాల్లోకెల్లా తెలంగాణ రాష్ట్రం పూలను పూజించే గొప్ప సంస్కృతిని కలిగి ఉన్నదని సీతారాంపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ అన్నారు.పాఠశాలలోఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలను ఉద్దేశించిన ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దమని అన్నారు.ప్రకృతిని ,సంస్కృతి సంప్రదాయాలను పూజించే రాష్ట్రం తెలంగాణది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.మంగిలాల్,లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వరరావు,సందీప్,కవిత, ఆదిలక్ష్మి విద్యార్థి,విద్యార్థినులు పాల్గొన్నారు.

## సద్దులు బతుకమ్మ దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేయండి మంత్రి కొండ సురేఖ



వరంగల్ అక్టోబర్ 1 నిజం చెప్పుతాము వరంగల్ సద్దుల బతుకమ్మకు దసరా ఉత్సవాలకు విస్తృత ఏర్పాటు చేయండి రాష్ట్ర అభివృద్ధి పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మంగళవారము దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన జిల్లా యంత్రాంగం జి డబుల్ ఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో రంగలీల మైదానం ఉర్సు గుట్ట కరిని బాగ్ ప్రాంతంలో సద్దుల బతుకమ్మ దసరా పర్వదినం సందర్భంగా నిర్వహించిన సమావేశానికి మంత్రి శ్రీమతి కొండ సురేఖ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులు ఎంత భక్తి వ్యక్తులతో తెలంగాణ సాంస్కృత సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా బతకమ్మ జరుపుకునే అన్ని ప్రాంతాల వద్ద మైదానం చదును రహదారిపై గుంతలు పూడ్చాలని డ్రస్టింగ్ లైటింగ్ మంచినీటి సౌకర్యం తదితర మౌలిక సదుపాయాలతో పాటు చెరువులలో గుర్రపు డెక్క తొలగించాలని ఆయా పనులు వేగవంతంగా చేపట్టి బుధవారం నాటికి పూర్తి చేయాలన్నారు.తగినంత లైటింగ్ పారిశుధ్యం మంచినీటి సౌకర్యం సిట్టింగ్ ట్రాఫిక్ నియంత్రణ మహిళ పురుషులు పోలీసులు పటిష్ట పోలీసు బందోబస్తు నిరంతర రాయి విద్యుత్ సరఫరా ఆరోగ్యశాఖ ద్వారా వైద్య అంబులెన్స్ ఆయా చెరువుల వద్ద గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని తెలంగాణ సాంప్రదాయం సాంస్కృతిక పరిపాలించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని మంత్రి కొండ జిల్లా అధికారులకు ప్రజాప్రతినిధులకు సూచన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జి డబుల్ ఎంసీ మేయర్ గుండు సుధారాణి నగర పోలీస్ కమిషనర్ అంబర్ కార్పొరేటర్లు మరు పట్ల రవి పల్లం పద్మ రవి డీసీబీ సలీం అదనపు కలెక్టర్ సంధ్య రాణి అదనపు కమిషనర్ రాజేందర్ పోలీస్ ఇరిగేషన్ ఎస్పిడిఎస్పిఎల్ ఫైర్ మెడికల్ అండ్ హెల్త్ తదితర శాఖల అధికారులు దసరా ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్ గుండు పూర్ణచందర్ మధుసూదన్ రామ్మూర్తి సందీప్ తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ, మరియు ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



మహాదేవపూర్ (భూపాలపల్లి) అక్టోబర్ 01 (నిజం చెపుతాం న్యూస్) మహాదేవపూర్, అంబటిపల్లి, సూరారం లోని, పలు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సంబరాల్లో భాగంగా విద్యార్థిను విద్యార్థులు పలురకాల పూలను సేకరించి బతుకమ్మను పేర్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలు అంబటిపల్లి లో జెడ్పీ హైస్కూల్ ఇన్చార్జి హెచ్ఎం. భజన నాయక్, పిఎస్ హెచ్ఎం. చల్ల ముండయ్య ఆధ్వర్యంలో, సూరారం లోని హైస్కూల్ లో, జెడ్ పి హెచ్ ఎస్. హెచ్ఎం. పురుషోత్తం రెడ్డి, పిఎస్. హెచ్ఎం. ఎర్రయ్య ఆధ్వర్యంలో, మరియు మహాదేవపూర్ లోని రైజింగ్ స్టార్ పాఠశాలలో కరస్పాండెంట్ మంజుల ఆధ్వర్యంలో ఈ బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని, బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయడం జరిగింది.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు



కురవి,నిజంచెపుతాం,అక్టోబర్,01: కురవి మండలం బలపల,రాజోలు గ్రామ ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.బలపాలలో విద్యార్థులచే ప్రధానోపాధ్యాయురాలు తేలుకుంట్ల సునీత మరియు ఉపాధ్యాయ బృందం మమత, జ్యోతి,వినోద్ కుమార్ లు కలరు కాగితాలతో వినూతనంగా బతుకమ్మలు తయారుచేసి బతుకమ్మ సంబరాలను పాఠశాల ప్రాంగణంలో ఆనందోత్సాహాలతో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలల్లోని విద్యార్థునులు వివిధ రకాల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను పాఠశాల ఆవరణలో ఊరేగింపుగా తీసుకెళ్లి పాఠశాల ఆవరణ మధ్యలో వాటిని పేర్చి బతుకమ్మ పాటలతో నృత్యాలు చేసి ఆనందంగా విద్యార్థులంతా ఆటపాటలతో గడిపారు.ప్రాథమిక పాఠశాల బలపాలలో విద్యార్థులచే ప్రధానోపాధ్యాయురాలు తేలుకుంట్ల సునీత మరియు ఉపాధ్యాయ బృందం మమత, జ్యోతి, వినోద్ కుమార్ లు కలరు కాగితాలతో వినూతనంగా బతుకమ్మలు తయారుచేసి బతుకమ్మ సంబరాలను పాఠశాల ప్రాంగణంలో ఆనందోత్సాహాలతో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగ యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, దామోదర్, మోహన్, బీకు, వంగా సురేష్, రవికుమార్, రాజేశ్వరి, కాశీనాథ్, కిషన్, వసంత, భవాని, కిరణ్ కుమార్, సతీష్ కుమార్, ప్రకాష్, ప్రభాకర్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ కు ఎంపికైన శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థి



కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 1 ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి పట్టణంలోని జరిగిన జిల్లా స్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్ లో అత్యుత్తమ ఆటతీరుతో ప్రదర్శన కనబరిచిన శ్రీ చైతన్య స్కూల్ కల్వకుర్తి విద్యార్థి పర్వతం అభిలాష్ తండ్రి పేరు పర్వతం శంకర్ 9వ తరగతి రాష్ట్రస్థాయి ఫుట్బాల్ జట్టుకు ఎంపిక కావడం జరిగింది. శ్రీ చైతన్య పాఠశాల యజమాన్యం విద్యార్థిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏ.జి.ఎం భాస్కర్ రెడ్డి అతిథిగా విచ్చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల చదువు తో పాటు ఆట పోటీలలో కూడా ఉత్తమ ప్రదర్శన కనబరిచి విధంగా శ్రీ చైతన్య కార్యాలయమే తయారు చేయబడినది అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అకాడమిక్ కో- ఆర్డినేటర్ గోపి, ప్రిన్సిపల్ షహజాద్ అహ్మద్, డీన్ భాస్కర్ చారి, సి - ఇంచార్జ్ రాఘవేందర్, ఉపాధ్యాయ బృందం హాజరై విద్యార్థికి

## జిల్లాలో అంబేద్కర్ యువజన సంఘం అన్ని కమిటీలు రద్దు



మంగపేట,అక్టోబర్ 01(నిజం చెప్పుతాం) ములుగు జిల్లాలోని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ మండల గ్రామ కమిటీలు అన్నిటిని రద్దు చేస్తున్నట్లు ఆ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు నక్క బిక్షపతి మంగళవారం ఓ పేపర్ విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆదేశాల మేరకు ములుగు జిల్లాలోని డివిజన్ అన్ని మండలాల గ్రామ కమిటీలను రద్దు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు నక్క బిక్షపతి తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాలను ముందుకు తీసుకు పోయేలా నూతన కమిటీలను రానున్న రోజు లలో వేస్తామని అప్పటి వరకు ఎలాంటి కమిటీలు లేవని అన్నారు. త్వరలో డివిజన్ మండల గ్రామ స్థాయిలలో కమిటీలను బలోపేతం చేయడం కోసం సంఘం నాయకులు ముందుకు రావాలని జిల్లా అధ్యక్షుడు నక్క బిక్షపతి అన్నారు.

## దసరాలోపు రైతు బంధు, రైతుబీమా, పాల బిల్లులు చెల్లించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహాధర్నా

### - మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్.



కల్వకుర్తి కడ్తాల్ ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 1 ( నిజం చెపుతాం ):-దసరా లోపు తెలంగాణ రైతాంగానికి రైతు బంధు, రైతు భీమా, పాల బిల్లులు చెల్లించకపోతే రేవంత్ రెడ్డి సర్కార్ పై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఎత్తున మహాధర్నా చేపడతామని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి సర్కార్ అధికారం కోసం అడ్డమైన హామీలను ఇచ్చి, తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల నడ్డి విరిసే కార్యక్రమాన్ని చేపడుతుందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో ఖరీఫ్ సీజన్ పూర్తయి రబీ సీజన్ ప్రారంభం అవుతున్నా కూడా ఇంతవరకు రైతుల ఖాతాలో రైతుబంధు పడలేదని అన్నారు. అలాగే తెలంగాణలో మరణించిన రైతులకు రైతు బీమా కూడా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే తెలంగాణ రైతులనడ్డి విరిచేసిందని అన్నారు. అలాగే పాడి రైతులకు పాల బిల్లులు కూడా చెల్లించలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి పాలన నడుస్తుందని అన్నారు. దసరా లోపల రైతులకు రైతు బంధు రైతు భీమా పాల బిల్లులు చెల్లించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మహాధర్నా చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ , మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్,మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహ రెడ్డి, రైతు కో- ఆర్డినేటర్ వీరయ్య డైరెక్టర్ సేవ్య గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు మంగళపల్లి నరసింహ, వెంకటేష్,పాండు నాయక్, ముత్యాలు,అంజి,బిక్షపతి, భీమన్,మహేష్, లక్ష్మణ్, శ్రీను,రాజు, శ్రీకాంత్,మల్లేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భజన బృందానికి 35వేల రూపాయలు వితరణ



### - చేసిన ఆగారం ప్రకాష్, లక్ష్మరెడ్డి

వనపర్తి జిల్లా బ్యూరో అక్టోబర్ 01 (నిజం చెపుతాం)ఖిల్లా గణపురం మండల కేంద్రం కుర్వగేరి ఆలయ భజన బృందం వారికి భజనకోసం మరియు శివపర్వాతుల మహొత్సవలకు అవసరమయ్యే మైక్ సెట్ అవసరం అని ఆలయ భజన బృందం కోరగా ఖిల్లా గణపురం గ్రామానికి చెందిన ఆగారం ప్రకాష్ గారు మరియు లక్ష్మారెడ్డి గారు వెంటనే స్పందించి 25వేల రూపాయలు ఆగారం ప్రకాష్,10వేలు లక్ష్మారెడ్డి గారు మైక్ సెట్ ఇప్పించడం జరిగింది. ఆలయ భజన బృందం వాళ్లు మాట్లాడుతూ భజన చేయడం వల్ల మనుషులు భక్తి మార్గంలో నడుస్తారనితెలియజేశారు. భజన బృందం, ఆలయ కమిటీ మరియు గ్రామ ప్రజల తరుపున ఆగారం ప్రకాష్ గారికి మరియు లక్ష్మారెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆగారం ప్రకాష్, లక్ష్మారెడ్డి,బాలింగం,రాంగోపాలరెడ్డి,పోల్చటి శ్రీను,కాగితాల మధు బండారి యాదగిరి, చిట్యాల లింగస్వామి పటేల్, రాజేందర్ గౌడ్,పోయికటి చెన్నయ్య, గిరి, వెంకటేష్, శ్రీశైలం, మంజుల, గీత పాల్గొన్నారు

# టిపిసిసి రాష్ట అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు:



తంగళ్లపల్లి, అక్టోబర్ 1 (నిజం చెపుతాం) టిపిసిసి రాష్ట అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని తంగళ్ళపల్లి మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ జె (టోనీ ), మండల కాంగ్రెస్ నాయకులతో మర్యాద పూర్వకంగా గాంధీ భవన్ లో కలిసారు. ఈ సందర్భంగా ప్రవీణ్ (టోని)తనను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమించాలని కోరుతూ తన బయోడెటా, పార్టీకి అందించిన సేవలు, కార్యక్రమ వివరాలు వివరిస్తూ, తన పేరును పరిశీలించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎఎంసి వైస్ ఛైర్మన్ నేరెళ్ళ నర్సింగం గౌడ్, డైరెక్టర్ లు పొన్నాల పరశురాములు, ఆరేపల్లి బాలు, గుగ్గిళ్ళ రాములు, కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు బతుకమ్మ సంబరాలు



చందుర్తి అక్టోబర్ 1(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రం జోగాపూర్ గ్రామంలోని వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. బతుకమ్మకు సంబరాలలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలరించారు. పిల్లల సాంస్కృతిక నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం 'పోయిరా గౌరమ్మ పోయిరావమ్మా అంటూ' గౌరమ్మ పాటలతో బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాజూరి సద్గుణా చారి మాట్లాడుతూ.... తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో గొప్పదైన బతుకమ్మ వేడుకలు పాఠశాలలో నిర్వహించడం సంతోషకరమని అన్నారు. సాధారణంగా పూలతో దేవుళ్ళని పూజిస్తూ ఉంటారు కానీ పూలనే దేవుళ్ళుగా పూజించే గొప్ప సాంస్కృతి తెలంగాణ ప్రజలదని, పాఠశాలలో ఉపాధ్యాయునీలు, విద్యార్థులు బతుకమ్మలను తయారుచేసి వేడుకలు నిర్వహించడం వల్ల చిన్ననాటి నుండే పిల్లలకి మన పండగల పట్ల అవగాహన ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**చందుర్తి అక్టోబర్ 1 (నిజం న్యూస్):**



చందుర్తి మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ముందస్తు బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. బతుకమ్మకు సంబరాలలో భాగంగా విద్యార్థులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో అలరించారు. అనంతరం 'పోయిరా గౌరమ్మ పోయిరావమ్మా అంటూ' గౌరమ్మ పాటలతో బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పత్తిపాక నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలలో గొప్పదైన బతుకమ్మ వేడుకలు పాఠశాలలో నిర్వహించడం సంతోషకరమని అన్నారు. సాధారణంగా పూలతో దేవుళ్ళని పూజిస్తూ ఉంటారు కానీ పూలనే దేవుళ్ళుగా పూజించే గొప్ప సాంస్కృతి తెలంగాణ ప్రజలదని, పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మలను తయారుచేసి వేడుకలు నిర్వహించడం వల్ల చిన్ననాటి నుండే పిల్లలకి మన పండగల పట్ల అవగాహన ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

**తంగళ్లపల్లి అక్టోబర్ 1 (నిజం చెపుతాం)**



తంగళ్లపల్లి మండల కేంద్రంలో గల శ్రీ సరస్వతీ శుభోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ, దసరా పండుగ జరుపుకోవడం జరిగింది, ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఏం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, శివుడు లేని పార్వతీదేవి గురించి జరుపుకునే పండుగ ఇది పూర్తిగా ప్రకృతిని పూజించి పండుగ భూమి నీరు మానవునికి సంబంధించిన మూడింటిని సమన్వయం చేసేటటువంటి పండుగ పూర్తిగా హిందువుల పండుగ చాలా సంతోష కరముగా జరుపుకునేటువంటి పండుగ ఇది మన రాష్ట్ర పండుగని కూడా చెప్పుకోవడం జరుగుతుంది. అమ్మవారి రూపాలు తొమ్మిది రోజులలో తొమ్మిది రకాలైనటువంటి బతుకమ్మలను జరుపుకుంటూ ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగుస్తుందని తొమ్మిది రకాలైనటువంటి నైవేద్యాలను సమర్పించుకుంటూ బతుకమ్మ ఆడడం జరుగుతుందని, నైవేద్యాలను సమర్పించి నప్పుడు ప్రతి ఒక్కటి కూడా అందులో విటమిన్స్ సంబంధించి నటువంటి ఆహారం తీసుకోవడం జరుగుతుంధని, అమ్మవారు నవరాత్రులు ముగించుకొని దశమి రోజున విజయదశమి పండుగ జరుపుకోవడం జరుగుతుంది విజయదశమి పండుగ రోజున విజయానికి సంకేతంగా సాయంత్రం మన రాష్ట్ర పక్షి అయినటువంటి పాలపిట్టను విజయానికి సాంకేతంగా చూడడం జరుగుతుంది ఆరోజు సెమీ పూజ నిర్వహించి చెడును పారద్రోలి మంచిని స్వీకరించాలని సాంకేతము తెలుపుతుందని తేలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏం శ్రీనివాస్ యాదవ్ ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మాధవి లతా రెడ్డి ఉపాధ్యాయులు సరిత, స్వరూప, కవిత, సందీప్, శ్రీనివాస్, పీఈటి ప్రణయ్, వాణి, కీర్తన, స్వర్ణమా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధికి చర్యలు

**- దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్:**
**- వేములవాడ అభివృద్ధికి పకడ్బందీ మాస్టర్ ప్లాన్ రూపకల్పన:**
**- మొదటి దశలో 70 కోట్ల నిధులతో ప్రధాన ఆలయ విస్తరణకు శ్రీకారం:**
**- భక్తులకు వేగంగా దర్శనం, మంచి వసతి, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పనకు కృషి:**
**- వేములవాడ ఆలయ అభివృద్ధి మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై రివ్యూ నిర్వహించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ:**

వేములవాడ, అక్టోబర్ 1, (నిజం చెపుతాం) ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధి అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అన్నారు. మంగళవారం వేములవాడ లో పర్యటించిన దేవాదయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి చైర్మన్ గెస్ట్ హౌస్ సమావేశ మందిరంలో వేములవాడ ఆలయ విస్తరణ, అభివృద్ధి, సుందరీకరణ, మాస్టర్ ప్లాన్ రూపకల్పన పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. వేములవాడ ఆలయాన్ని చారిత్రాత్మక, సాంస్కృతిక, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు రూపొందించిన ప్రణాళికలు, చేపట్టే పనులు, వాటి స్థితిగతులు తదితరులు అంశాల పై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీ కు వివరించారు. వేములవాడ కు 35 కిమి పరిసరాలలో ఉన్న కొండగట్టు, నాంపల్లి గుట్ట, సిరిసిల్ల వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఇతర ఆలయాలు, కరీంనగర్ లోయర్ మ్యానేర్ డాం, ఎలగందుల ఫోర్ట్, అనంత సాగర్ వాటర్ ఫాల్స్, రామడుగు కోట మొదలగు పర్యాటక ఆధ్యాత్మిక ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ, వేములవాడ పట్టణానికి ఆధ్యాత్మిక శోభ తీసుకుని వచ్చే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ అన్నారు. దేవాలయం చుట్టుపక్కల అందుబాటులో ఉన్న 36 ఎకరాల భూమి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వేములవాడ రాజరాజేశ్వర ఆలయం సమీపంలో అందుబాటులో ఉన్న 36 ఎకరాల స్థలంలో వసతి గృహాలు, దేవస్థానం కార్యాలయం, పార్కింగ్ , క్యూ కాంప్లెక్స్, సాంస్కృతిక జోన్, బతుకమ్మ పండుగ నిర్వహణకు సాంస్కృతిక వేదిక, ఇతర అభివృద్ధి పనుల కోసం 275 కోట్లతో సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ప్రస్తుతం అందించే ప్రతిపాదనలు ప్రస్తుత, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ పథకంలో వేములవాడ దేవాలయం ఎంపిక కావడం జరిగిందని, ఆ నిధులను సైతం సమర్థవంతంగా వినియోగించుకుంటూ వేములవాడ పట్టణ ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేములవాడ దేవస్థానానికి వచ్చే అత్యధిక రద్దీని అంచనా వేస్తూ అంతకుమించి రద్దీ వచ్చినప్పటికీ ఏర్పాట్లు సరిపోయే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించాలని అన్నారు. వేములవాడ పట్టణంలోని బస్టాండ్, రాబోయే రైల్వే స్టేషన్ నుంచి దేవాలయానికి వచ్చే కనెక్టివిటీ రోడ్లు ఆధ్యాత్మిక శోభ ఉండేలా మాస్టర్ ప్లాన్ రూపకల్పన జరగాలని అన్నారు. మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో ఎక్కడ కూడా ఏ వర్గం ప్రజల మనోభావాలు దెబ్బతినేలా ఎటువంటి కార్యాచరణ చేపట్టవద్దని, మన ప్రాంతంలో కొనసాగుతున్న గంగా జమునా తహసిబ్ అదేవిధంగా కొనసాగేలా చూడాలని అన్నారు. వేములవాడ పట్టణంలో దేవాలయాలకు వచ్చే విధంగా అవసరమైన రోడ్లు, ప్లాట్ ఫార్మ్ , జంక్షన్ సుందరీ కరణ, లైట్ల ఏర్పాటు మొదలగు అభివృద్ధి పనులు 80 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. వేములవాడ ప్రధాన దేవాలయ అభివృద్ధి 70 కోట్లతో చేపట్టాలని, దీనికి సంబంధించి ఆధ్యాత్మికతతో కూడిన ప్రణాళికలు ముందుగా తయారు చేయాలని అన్నారు. అనంతరం పాత్రికేయులతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ,వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తామని అన్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద సేవ ఆలయం, దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి భక్తులకు స్వామి దర్శనం వేగంగా కల్పించేందుకు మెరుగైన వసతులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటికే 50 కోట్ల నిధులను మంజూరు చేసిందని, ఆలయ విస్తరణ పట్ల ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని, శృంగేరి పీఠ పెద్దల ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని, మొదటి దశలో ఆలయ విస్తరణ శ్రీకారం చుట్టామని, ఆధ్యాత్మిక శోభతో ఉండే విధంగా ఆలయ విస్తరణ పనులు చేస్తామని అన్నారు. ఆలయ అభివృద్ధి పనులను శృంగేరి పీఠం పండితులు భక్తుల సూచనల మేరకు చేపట్టి ముందుకు వెళ్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజన్న ఆలయ పరిసరాలలో కిలోమీటర్ పరిధిలో చేపట్టబోయే నిర్మాణాలపై ఇచ్చిన జీఓ 149 రద్దు అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ సమావేశంలో , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ సమావేశంలో ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఆలయ అధికారులు, అర్కిటెక్ బృందం ప్రతినిధులు సూర్య నారయణ మూర్తి, ఆలయ పూజారులు. తదితరులు పాల్గొన్నారు.





# స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న : కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోష



కామారెడ్డి జిల్లా కామారెడ్డి నియోజకవర్గం అక్టోబర్ 1 (నిజం చెపుతాం న్యూస్)కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కేంద్ర మంత్రివర్యులు ప్రహ్లాద జోషి కామారెడ్డి పట్టణంలోని స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ ప్రాగణాన్ని శుద్ధి చేశారు కామారెడ్డి పట్టణంలోని ఆన్లైన్ సభ్యత్వ నమోదు లో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని కార్యకర్తలకు నాయకులకు పేర్కొన్నారు సభ్యత్వ నమోదును ఆన్లైన్ ద్వారా చేసే విధానాన్ని వివరించారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి మాజీ ఎంపీ బీబీ పాటిల్ జిల్లా మాజీ మంత్రి నేరెళ్ల ఆంజనేయులు జిల్లా అధ్యక్షురాలు అరుణతార కామారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి పట్టణ అధ్యక్షులు ఆకుల భరత్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటూరి శ్రీకాంత్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నిజామాబాద్ నర్సి రోడ్డుకు శంకుస్థాపన చేసిన: జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం అక్టోబర్ 1 (నిజం చెపుతాం న్యూస్)నిజామాబాదు పట్టణంలోని %ాజూణఖీ% నిధులు 4 కోట్ల 50 లక్షల రూపాయలతో నిజామాబాదు – వర్నీ రోడ్డు మరియు 6కోట్ల రూపాయలతో నిజామాబాదు – నర్సి రోడ్డు కు శంకుస్థాపన చేసి ప్రారంభించిన జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణ రావు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ వారితో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏనుగు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యేఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు , నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి , రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్ నగర మేయర్ నీతూ కిరణ్ , అధికారులు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# హైదరాబాధితుల వద్దకు కేటీఆర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 1( నిజం న్యూస్ )అంబర్ పేట్ నియోజకవర్గం, గోల్నాక డివిజన్ లోని మూసి పరివాహక ప్రాంత హైడ్రా బాధితుల వద్దకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్.సహచర ఎమ్మెల్యే లతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

# అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 1 ( నిజం న్యూస్ )చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగను కేసీఆర్ రాష్ట్ర పండుగగా చేయడం మరి తెలంగాణ ప్రజలు బతుకమ్మ పండుగను ఎంతో ఉత్సాహాలతో చేసుకుంటున్నారని తెలిపారు ఈ ప్రభుత్వం కూడా బతుకమ్మకు పండుగకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కొనియాడారు కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు అంజిరెడ్డి టిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు షైనజ్, అనసూయ, సత్యవతి ,ఉమా, శారద మొదలగువారు పాల్గొన్నారు

# మహనీయుల చరిత్రను నేటి తరానికి పరిచయం చేయాలి

## -బీజేపీ మండల అధ్యక్షులు రాకేష్



చందుర్తి అక్టోబర్ 1(నిజం న్యూస్):దేశ స్వాతంత్ర్యం కొరకు మరియు దేశ రక్షణ కొరకు తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా వదిలిన భారతదేశ వీరుల చరిత్రను నేటి తరానికి పరిచయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని బిజెపి మండల అధ్యక్షులు పోంచెట్టి రాకేష్ అన్నారు. మంగళవారంరోజున మండలకేంద్రానికి చెందిన బత్తుల ఉదయ్ మరియు ముడపల్లి గ్రామానికి చెందిన పుల్కాం మనోజ్ కు భగత్ సింగ్ జీవిత చరిత్ర అందజేశారు. చందుర్తి మండలంలో స్వాతంత్ర సమరయోధుల జీవితచరిత్ర లు సుమారు 300 పుస్తకాలు పంపిణీ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. భగత్ సింగ్, ఛత్రపతి శివాజీ,మహారానా ప్రతాప్, సుభాష్ చంద్రబోస్, అంబేత్కర్, అల్లూరి సీతారామరాజు, జాన్సీ లక్ష్మి భాయ్ తదితరులు చరిత్రలు నేటి తరానికి తెలియజేప్పాల్సిన అవసరం ఉందని అన్నారు.

# ఆల్ ఫోర్స్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



మంచిర్యాల జిల్లా అక్టోబర్1( నిజం చెబుతాం ) మంచిర్యాలలోని స్థానిక కాలేజ్ రోడ్లో గల ఆల్ ఫోర్స్ స్మార్ట్ స్కూల్ యందు అంగరంగ వైభవంగా బతకమ్మ దసరా ఉత్సవాలు జరిగాయి ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పండగల విశిష్టతలు ఉపాధ్యాయులు వివరించారు తెలుగు నాట దసరా విజయానికి ధర్మానికి సత్యానికి నిలువెత్తు సాక్షమని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ బి నరేందర్ రెడ్డి గారు అందరి జీవితంలో విజయం ఆనందం ఆరోగ్యం ఎల్లప్పుడూ ఉండాలని ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఘనముగా కంతి ఆద్య అన్న ప్రాసన



జనగామ జిల్లా లింగాల ఘనపూర్ అక్టోబరు 1 ( నిజం చెప్తాం): సిరిపురం గ్రామంలో అంగన్వాడి స్కూల్ లో టిఆర్ఎస్వి స్టేషన్ఘన్పూర్ కోఆర్డినేటర్ కంతి భాస్కర్ సంధ్య ల కూతురు కంతి ఆద్య అన్న ప్రాసన కార్యక్రమం లో భాగంగా అంగన్వాడి పిల్లలకు పలకలు మరియు బలపం 40 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా అంగన్వాడి స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్వైజర్ మరియు మండల సూపర్వైజర్ స్కూల్ టీచర్లు పాల్గొనడం జరిగింది

# టీపీసీసీ అధ్యక్షుని కలిసిన ఆంగోత్ భాస్కర్ నాయక్



మహేశ్వరం, అక్టోబర్ 1 నిజం, న్యూస్ ప్రతినిధి: టిపిసిసి అధ్యక్షునిగా నూతనంగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ ఎస్టీ సెల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన దిగ్విజయంగా కొనసాగిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ గౌడ్, రమేష్ నాయక్, రాజు నాయక్, రఘునాయక్, శీను నాయక్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చదువుకున్న స్కూల్ పై ప్రేమాతో ఉదరతను చాటుకున్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు



శేరిలింగంపల్లి, అక్టోబర్ 01 ( నిజం చెపుతాం ) : – వారంతా అదే పాఠశాలలో ఒకప్పుడు పదవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు దాదాపుగా రెండు దశాబ్దాల తరువాత వారంతా కలసి సదరు పాఠశాలలో పూర్వవిద్యార్థుల ( 2001 - 2002 ) బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించటం జరిగింది అయితే విద్యార్థులందరూ కలసి తమ కార్యక్రమం నిర్వహించుటకు అనుమతి కోసం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయులతో మాట్లాడిన సమయం లో ఉపాధ్యాయులందరూ స్కూల్ లో ఉన్న సమస్యల గురించి పూర్వ విద్యార్థులకు తెలియచేసి మీకు తోచింది స్కూల్ కి ఇవ్వండి అని తెలపడం తో .శేరిలింగంపల్లి జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల పై ప్రేమతో తమ ఉదారతను చాటుకున్న పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఈ రోజు లింగంపల్లి జిల్లాపరిషద్ పాఠశాలలో ఉపాధ్యాయుల కోరిక మేరకు స్కూల్ కి ( 26000 )ఇరవై ఆరు వేల విలువ గల మైక్ సెట్ నీ విద్యార్థులందరూ కలసి ఇవ్వడం జరిగింది.

# ఒకరి రక్త దానం.. మరొకరికి ప్రాణం దానం.. రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి




షేర్ లింగంపల్లి కొండాపూర్ డివిజన్ న్యూ హాఫిజ్ పేట్ అక్టోబర్ 1 మంగళవారం( నిజం చెపుతాం న్యూస్ )కొండాపూర్ డివిజన్ న్యూ హాఫిజ్ పేట్ ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి కార్యాలయంలో హైదరాబాద్ చైర్మన్ మహమ్మద్ బషీరుద్దీన్ మాట్లాడుతూ ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణదానం, రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండి అని పిలుపునిచ్చారు రక్తదానం చేసిన మానవ జీవితాన్ని కాపాడాననే తృప్తి కలుగుతుంది మన దేశంలో ఉన్నా ప్రతి హాస్పటల్లో రక్తం అవసరం అవుతుంది అలాంటప్పుడు మనమందరం సమాజ శ్రేయస్సు కోసం ముందుండి రక్తదానం చేయాలి అని ఎంతోమంది ప్రాణాలు నిలిపిన వాళ్లమవుతామన్నారు అన్ని దానాల్లో అన్నదానం గొప్పది అంటారు దాని తర్వాత నాకు తెలిసి రక్త దానం గొప్పది, రక్తదానం చేయడం వల్ల మనకు కూడా చాలా లాభాలు ఉన్నాయి గుండె మరియు కాలేయ వ్యాధుల ప్రభావాన్ని తగ్గిస్తుంది కొత్త రక్తకణాలు రెడ్ బ్లడ్ సెల్స్ అభివృద్ధి అవుతాయి మంచి కొలెస్ట్రాల్ హెచ్ డి ఎల్ స్థాయి పెరుగుతుంది శరీర బరువు నియంత్రణలో ఉంటుంది క్యాన్సర్ సమాధాన్ని తగ్గిస్తుంది మానసిక ఉల్లాసాన్ని మెరుగుపరుస్తుంది రక్తదానం చేయడం వల్ల ఆ రక్తంలో ఐరన్ స్థాయి అదుపులో ఉంటుంది సంవత్సరానికి ఒక వ్యక్తి నాలుగుసార్లు బ్లడ్ డొనేట్ చేయవచ్చు రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఖర్చు లేదు కానీ ఒకరి జీవితన్ని రక్షిస్తుంది ఒకరి దానం ఎంతో మందికి ప్రాణదానం అన్నారు రక్తదానం చేయాలనుకునే వారి వయస్సు 18 నుంచి 60 సంవత్సరాల వయస్సు వారు ఉండాలి రక్త శాతం హిమోగ్లోబిన్ 12.5 కంటే ఎక్కువ ఉన్నవారుబరువు 50 కిలోలు ఉన్నవార పల్స్ రేటు50-100 మధ్య స్థిరంగా ఉండాలి,డమాస్టాలిక్ బిపి 50-100 ఎం ఎం,హెచ్ జి సిస్టోలిక్ బిపి 100-180ఎం ఎం హెచ్ జి మధ్య ఉండాలి అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి లింగంపల్లి ట్రెజరర్ మహమ్మద్ గౌస్ ఉద్దీన్, షేక్ చాంద్ పాషా, షేక్ కాజా పాషా, మహమ్మద్ ఆజార్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యార్థులు




(షాద్ నగర్ నిజం న్యూస్) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్జోన్ స్థాయి టోర్నమెంట్లో రంగారెడ్డి జిల్లా తరఫున పరుగు పందెం పోటీలలో అండర్ 17-100 మీటర్స్ లో తొమ్మిదవ తరగతికి చెందిన దేవి ప్రియ మొదటి స్థానంలో గెలుపొందింది. అలాగే అండర్ 17- ఖో, ఖో లో 8వ తరగతికి చెందిన శ్రావ్య మొదటి స్థానంలో గెలుపొందింది.అండర్ 14 ఖో,ఖో బాలుర విభాగంలో లక్ష్మీకాంత్ మొదటి స్థానంలో, మరియు అండర్ 14 ఖో,ఖో బాలికల విభాగంలో ఏడవ తరగతికి చెందిన తన్వి మొదటి స్థానంలో గెలుపొందారు.పైన తెలియజేసిన లక్ష్మీకాంత్, దేవి ప్రియ, తన్వి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు కూడా ఎంపిక కావడం జరిగింది.ఢిల్లీ వరల్డ్ స్కూల్ విద్యారంగంలో మాత్రమే కాకుండా వివిధ రకముల సంస్కృతిక కార్యకలాపాలలో కూడా విద్యార్థులను ప్రోత్సహిస్తుంది ఇలా విద్యార్థులను ప్రోత్సహించడంతో కేవలం పాఠశాలకు పేరు తేవడం కాకుండా జిల్లా స్థాయిలో కూడా విద్యార్థులు పేరు తెచ్చుకున్నందుకు పాఠశాల చైర్మన్ నల్లపాటి వెంకటేశ్వరరావు గారు మరియు పాఠశాల ప్రిన్సిపల్ సాగర్ సార్ గారు విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో అభినందనలు తెలియజేశారు.

# బంగారం డబ్బే లక్ష్యంగా మహిళా హత్య..

**- గద్వాల జిల్లాకు చెందిన నిందితుడు..**
**- నిందితుల నుండి 5000రూపాయల స్వాధీనం..**
**- కేసును చెందించిన పోలీసులు నిందితుడు అరెస్ట్.. రిమాండ్..**



(షాద్నగర్ నిజం న్యూస్ )రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లో ప్లాస్టిక్ కవర్ లో చుట్టిపడేసిన మహిళ హత్యకు సంబంధించి ఈ రోజు మంగళవారం షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం చౌదరి గూడా మండల ముష్టి పల్లి గ్రామానికి చెందిన కన్న భాగ్యలక్ష్మి (40 ) కూలి పని చేసుకుని జీవనం కొనసాగించేదని ఆమె మరణించిన తర్వాత పోలీసులు మృతిరాలి ఫోటోల ను అడ్డా కూలీలకు చూయించిన తరువాత ఆమె పూర్తి వివరాలు తెలిశాయి..ఆ తరువాత మృతురాలి కుటుంబ సభ్యలను వివరాలు సేకరించి పూర్తి సమాచారం సేకరించారు..తర్వాత ఆమె ఫోన్ నెంబర్ కాల్ డీటెయిల్స్ రికార్డ్ ఆధారంగా చని పోయే ముందు మృతురాలు హనుమంత్ అనే వ్యక్తి తో చివరి సారి మాట్లాడిందని తెలిపారు.. అతని పిలిపించి విచారించగా మృతి రాలి తో కలిసి రేగాడి చిల్కమర్రి గ్రామంలో ని ఒక ఇంటి వద్ద పనుల నిమిత్తం అక్కడ ఉండగా అక్కడికి చేరుకున్న వడ్డే పరమేష్ అనే వ్యక్తి ఆమెతో చనువుగా ఉండడం గమనించనాని పరమేష్ పై అనుమానం వ్యక్తం చేశాడు.. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు 30.09.2024నాడు సాయంత్రం 4: 00 గంటలకు నిందితుడు %ూ 06 ఖీదీ%6641 గల నెంబర్ బైక్ పై ఉండగా పోలీసులు పట్టుకుని విచారించగ నేరం ఒప్పుకున్నాడు.. అలాగే నిందితుడు చెడు వ్యాసనాలకు అలవాటుపడి తన స్వగ్రామం అయినా గద్వాల్ జిల్లా చాగపూర్ నుండి గత ఎనిమిది నెలల నుండి షాద్ నగర్ కు వచ్చి కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడని తెలిపారు.. ఈ క్రమంలోనే అతడికి భర్త పిల్లలను వదిలిపెట్టి ఒంటరిగా జీవిస్తున్న కన్నా భాగ్యలక్ష్మితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త వారిద్దరి మధ్య శారీరక సంబంధానికి దారి తీసి భాగ్యలక్ష్మి దగ్గర ఉన్న డబ్బులను అప్పుడప్పుడు అతను తీసుకునే పరిస్థితి ఏర్పడింది. చెడువ్యసనాలు అలవాటుగా ఉన్న పరమేష్ ఒంటరిగా ఉన్న ఆ మహిళను చంపి ఎలాగైనా ఆమె దగ్గర ఉన్న బంగారం తో ఉడాయించాలనే పథకం పన్ని ఆరోజు రాత్రి ఆమెను ఇంటికి పిలిపించుకుని భోజన కార్యక్రమం పూర్తయిన తర్వాత భాగ్యలక్ష్మి గొంతు పిసికి చంపి ఆమె వద్ద ఉన్న నగదును బంగారాన్ని కాజేసీ ఆమెను రంగులో చుట్టి ఒక ప్లాస్టిక్ కవర్లో పెట్టి సెల్ఫోన్ వైరతో చుట్టగా చుట్టి అక్కడే శ్రీనివాస కాలనీలో ఆమె కిరాయికి ఉంటున్న ఇంటి దగ్గర పడవేశాడు. అదే రోజు ఉదయం అదే కాలనీకి చెందిన మొహమ్మద్ సాదిక్ అనే వ్యక్తి అ మూటను గ్రహించి పోలీసులకు తెలుపగా పోలీసులు విచారణ ప్రారంభించి కేసును రెండు రోజుల్లోనే చేదించారు. పోలీసులు నిందితుడి నుండి ఐదు వేల రూపాయల నగదు తో పాటు రెండు జతల బంగారం చెవి పెద్ద కమ్మలు ఒక ముక్కెర ఒక చిన్న కమ్మ ఒక పుస్తె తో పాటు రెడీమి మొబైల్ శాంసంగ్ మొబైల్ తో పాటు %ూ% 06 ఈగ 6641 నెంబర్ గల ప్యాషన్ ప్రో బైక్ ను స్వాధీనం చేసుకున్నారు.. ఈ కేసును చేదించడంలో పోలీసులు పూర్తిగా సాంకేతిక సహాయాన్ని వినియోగించుకుని తమ అద్భుతమైన పనితీరుతో కేవలం రెండు రోజుల్లోనే నిందితున్ని పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్కు పంపించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో శంషాబాద్ డీసీపీ శంషాబాద్ ఏడీఎల్. డీసీపీ మరియు షాద్ నగర్ ఏసీపీ, తేదీ 30.09.2024 కేసు విచారణ అధికారి పీ. విజయ్ కుమార్, ఇన్స్పెక్టర్, ప్రశాంత్, డిఐ , షాద్నగర్ పీ ఎస్ మరియు షాద్ నగర్ సిబ్బంది కే. బల్ రామ్, ఎస్ఐ శరత్ కుమార్ ఎస్ఐ, మరియు సుశీల ఉమెన్స్ ఎస్ఐ మరియు కానిస్టేబుల్ సిబ్బంది పట్టుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో ధైర్యంగా వ్యవహరించిన పై సిబ్బందిని అభినందించి ఉన్నతాధికారులు తగిన రివార్డులు అందజేస్తార

# సందడిగా ముందస్తు బతుకమ్మ వేడుకలు.. ఆటపాటలతో ఆకట్టుకున్న చిన్నారులు

**- తీరొక్క పూలను పేర్చి.. పూజలు చేసిన విద్యార్థినులు..**
**- చదువుతోపాటు సాంప్రదాయాలు కూడా నేర్చుకోవాలి: ప్రిన్సిపల్ డి రేవతి**







పటాన్ చెరు అక్టోబర్ 1 (నిజం చెపుతాం)రంగురంగుల పూలు.. బతుకమ్మ పాటలు.. ఆడపిల్లల నృత్యాలు.. విద్యాసంస్థల్లో కనిపించిన దృశ్యాలివి. బతుకమ్మ పండుగ పురస్కరించుకుని.. కళాశాలలు, పాఠశాలల్లో ముందస్తు వేడుకలు నిర్వహించారు.సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామం మంజీరా పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాల ఘనంగా నిర్వహించారు. ముందుగా వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, పూజ లు చేశారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. ఆడపడుచులు అంతా ఒక్కచోట చేరి బతుకమ్మ సంబురాలు చేసుకున్నారు. చిన్నారు లు సైతం బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు చేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు రంగురంగుల వర్ణాలతో బతుకమ్మలను పేర్చి కోలాటలతో ఆడి పాడారు. అనంతరం మాట్లాడుతూ ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పిన పండుగ బతుకమ్మ పండగ అని అన్నారు. ప్రతి ఒక్కరూ సాంస్కృతి సంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటించాలన్నారు. బొడ్డెమ్మ ఆరంభం నుండి మహా అష్టమి వరకు బతుకమ్మ ఆటను ఆకాశమే ముందుగా ఆ డుకుంటామన్నారు. బతుకమ్మకు అత్యంత ప్రీతికరమైనటువంటి గౌరీ మాతను గుమ్మడి పూలతో తయారుచేసి అమ్మవారి పండుగను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ప్రత్యేక పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి రేవతి, జగన్ మోహన్,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వీడియోను వైరల్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**- రేవంత్ మిత్ర మండలి అధ్యక్షుడు జింకల భాస్కర్...**



మాడ్గుల అక్టోబర్ 01(నిజం చెపుతాం)బీరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వీడియోను మండల పరిధిలోని పెద్ద మాడ్గుల గ్రామానికి చెందిన ఓ బిజెపి నాయకుడు అదే గ్రామానికి చెందిన వాట్సప్ గ్రూపులో వైరల్ చేశారని అతనిపై చర్యలు తీసుకోవాలని మాడ్గుల రేవంత్ మిత్ర మండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మాడ్గుల సిఐ జగదీష్ కు ఈ విషయంపై ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం పదేపదే అనుచిత వీడియోలు, అసభ్యకరంగా ఉన్న వీడియోలు,ఆడియోలు తమ వాట్సాప్ గ్రూప్ లలో వైరల్ చేయొద్దని సూచిస్తున్న పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా రాజకీయ నాయకులు,యువత తమ ప్రయోజనాలు,రాజకీయ అవసరాల కోసం వీడియోలు వైరల్ చేస్తున్న వారిపై పార్టీలకతీతంగా చర్యలు తీసుకోవాలని సీఐకి అందజేసిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు జింకల భాస్కర్ తెలిపారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు కృషి..

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



శేరిలింగంపల్లి,అక్టోబర్ 01(నిజం చెపుతాం ):-శేరిలింగంపల్లి డివిజన్ లోగల రాజీవ్ గృహకల్ప లో సీసీ రోడ్డు,డ్రైనేజీ మరియు వివిధ సమస్యలపై పర్యటించి పరిశీలించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.రాజీవ్ గృహకల్ప బస్తీలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.పాదయాత్రల ద్వారా ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులను ఎప్పటికప్పుడు జవాబుదరీగా పనిచేస్తున్నట్లు తెలిపారు. నేరుగా బస్తీ వాసులను కలుసుకుని స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు స్థానికులు తమ బస్తీలో డ్రైనేజీ, త్రాగునీటి పైప్ లైన్ నిర్మాణాలు చేపట్టిన తరువాత రోడ్డు నిర్మాణం చెప్పట్టాలని కోరారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ,రాజీవ్ గృహకల్ప లో దాదాపుగా సీసీ రోడ్లు పూర్తవ్వగా మిగిలిన కొన్ని చోట్ల నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తి అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు డ్రైనేజీ,త్రాగునీటి పైప్ లైన్ ఏర్పాటు సాధ్యసాధ్యలను పరిశీలించి పైప్ లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు.బస్తిల్లో పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణను గాడిలో పెట్టాలని ఆ విభాగల అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బస్తీలలో, కాలనీలలో విస్తృతంగా పాదయాత్రలు చేపడుతున్నట్లు తెలిపారు.అనంతరం లింగంపల్లి రైల్వే స్టేషన్ అండర్ బ్రిడ్జి వద్ద నూతనంగా నిర్మిస్తున్న బాక్స్ నాలా కల్వర్ట్ పనులను సంబంధిత అధికారులతో కలిసి పర్యవేక్షించారు.పనుల విషయంలో రాజీ పడవద్దని,నాణ్యత ప్రమాణాలి పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ డీఈ ఆనంద్, జిహెచ్ఎంసీ శానిటేషన్ డాక్టర్ శ్రీకాంత్, జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్, వార్డ్ మెంబర్ శ్రీకళ, బసవయ్య, బస్వరాజ్, [illegible], వెంకటేశ్వర్లు,యోగి,మహేందర్,సారయ్య,ఠాగూర్ విశాల్, తిరుపతయ్య,కొండల్,మహిళా నాయకురాళ్లు చంద్ర కళ,కుమారి,కళ్యాణి, లక్ష్మి,గౌసియా,ఫాతిమా,ప్రవళిక, శశికళ, జమ్మయ్య మరియు జిహెచ్ఎంసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి ది మాస్టర్ మైండ్స్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు



శేరిలింగంపల్లి, అక్టోబర్ 01 ( నిజం చెపుతాం ) : – శేర్లింగంపల్లి డివిజన్ లింగంపల్లి రైల్వే స్టేషన్ రామయ్య కాలానీ లో ఉన్న ది మాస్టర్ మైండ్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు చేశారు ప్రిన్సిపల్ సుమలత మాట్లాడుతూ తెలంగాణలో మాకు 400 బ్రాంచీలు ఉన్నాయి, ఈ పండుగను ప్రతి సంవత్సరం అనగా 2018 నుండి జరుపుతున్నాము,ఈ పండుగా యొక్క విశిష్టత ను మన తెలుగు సంస్కృతి సాంప్రదాయాలను పిల్లలకు అర్థమయ్యే విధంగా చెబుతాము, ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజు సంగాని, డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, మరియు ఉపాధ్యాయులు , పిల్లలు వారి తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఈనెల 7న వీరాంజనేయ స్వామి దేవాలయంలో బహిరంగ వేలం పాట

**- వీరాంజనేయ స్వామి దేవాలయం ఈ.వో శ్రీనివాసరెడ్డి.**

మహేశ్వరం, అక్టోబరు 1 నిజం, చెబుతాం న్యూస్ ప్రతినిధి:ఈనెల 7న జరిగే వేలంలో ఆసక్తి గలవారు పాల్గొని వేలం పాటను విజయవంతం చేయాలని గట్టుపల్లి వీరాంజనేయ స్వామి దేవాలయం ఈ.వో శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నెల 7న సోమవారం ఉదయం11 గంటలకు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం పాటలను నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. వేలం పాడిన వారు వేల మైన వెంటనే 25 శాతం చొప్పున చెల్లించాలని అని అన్నారు. తాళాలు ఇచ్చిన తర్వాత మిగతా 25 శాతం చెల్లించాలని ఆయన సూచించారు. మిగిలిన 50 శాతాన్ని తర్వాత చెల్లించవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు . వేలంలో నష్టమును మొదట పాట పాడిన వారి వద్ద నుండి డబ్బు తీసుకోబడుతుందని ఆయన అన్నారు. ఈ వేలం పాటకు సరియైన వేలం రాణిచో అట్టి వేలాన్ని నిలిపివేసే అధికారము దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులకు ఉంటుందని ఆయన సూచించారు. దేవస్థానంలో పనిచేయువారు, దేవస్థానానికి బాకీ ఉన్నవారు, ఈ వేలం పాటలో పాల్గొనుటకు అనర్హులని ఆయన తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ కమిషనర్ ఆమోదమునకు లోబడి వేలం పాటను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఒక సంవత్సర కాలానికి వేలం వివరాలు: పూజా సామాగ్రికి 25వేల రూపాయలు, పూలు దైబజార్ కు 5వేల రూపాయలు, గాజులు, తై బజారుకు ఒక వెయ్యి రూపాయలు, బుక్క గులాలుకు ఒక వెయ్యి రూపాయలు, హెూటల్ బండికి ఒక వెయ్యి రూపాయల చొప్పున డిపాజిట్లను చేయాలని ఆయన తెలిపారు. ఆసక్తి గలవారు సకాలంలో పాల్గొనాలని ఆయన ఒక ప్రకటన లో కోరారు.

# ఏ రాష్ట్రంలో బిజెపి పార్టీ రైతు రుణాలు మాఫీ చేసింది

**- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.**



మహేశ్వరం అక్టోబర్ 1 నిజం, న్యూస్ ప్రతినిధి:కాంగ్రెస్ అమలు చేస్తున్న సబ్సిడీలను బిజెపి పార్టీ ఎక్కడ ఏ రాష్ట్రంలో ఇచ్చిందనీ దొంగ దీక్షలను అన్నదాతలు నమ్మరనీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఇచ్చే ఆరు గ్యారెంటీల్లో ఒక సంక్షేమ పథకమైనా... బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో అమలు చేసిందా అని ఆయన సవాల్ విసిరారు.ఏక కాలంలో రూ.2లక్షల రుణాలు మాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న అక్కసుతో దొంగ దీక్షలకు బీజేపీ నేతలు దిగితే.. హైడ్రా పేరుతో డ్రామారావు హైడ్రామా చేస్తున్నారని కేఎల్ఆర్ మండిపడ్డారు.ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానీ దేనిని ఆయన తేల్చి చెప్పారు. గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా రెండు పార్టీలకు సిగ్గు రాలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన చేస్తుంటే గజినీ అయితే... ప్రభుత్వ సంస్థలను తెగనమ్ముతూ కార్పొరేట్ పాలన చేస్తున్న మోడీ ఏమవుతారో చెప్పాలని కేంద్రమంత్రులు, రాష్ట్ర నాయకత్వాన్ని ఆయన ప్రశ్నించారు. టిఆర్ఎస్ బిజెపి నాయకులు తమ ఉనికి కాపాడుకోవడం కోసమే కొత్త రాజకీయాలకు తెర లేపుతున్నారని ఆయన ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల మెప్పుకోసమే బీజేపీ, బీఆర్ఎస్ కలిసి నాటకం ఆడుతున్నాయనీ ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు.

